Pubilshed from Kadapa
PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 175 Issue No : 175 | శనివారం Saturday | ఏప్రిల్ 25, 2026 25 APRIL 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## అహో వీరబ్రహ్మా... ఏమిటీ మాకీకర్మ..!

- వీరభోగవసంతునిని నీ వశం చేసుకున్నావ్..
- ఒకరికి కేమో సంతోషం నింపావ్..
- ఇంకొకరికేమో తీరని దుఃఖాన్ని నింపావ్..
- ఆయన మరణం ఒకరికి వరం లా చేశావ్..
- ఆయన్నే నమ్ముకున్న వారికి నరకం చేశావ్..
- ఏమిటయ్యా నీ వింత లీలలు..
- ఓ మహాత్మా మానవత్వం కూడా లేకుండా పోతోందే...
- క్రూరత్వం తాండవిస్తుంటే...
- నీ కలిమాయ తెలియక కళ్ళు నెత్తికెక్కి ప్రవర్తిస్తుంటే...
- కుటుంబాన్నే కాటేసి పనులు చేస్తుంటే...
- జేజినాయన... ఏమిటీ ఈ మాయ..
- నీ అంతర్లీనం అంతా మాయే గా..
- ఓ కాలజ్ఞాని ఈ కలికాలపు పనులను కట్టడి చేయవా..
- నీ మఠం లో ఈ ఆటలేల..
- స్వామి ఈ పాపులను క్షమించు..
- మఠంలో మటుమాయ మవతున్న దేమిటీ..

పూర్తి వివరాలు వచ్చే సంచికలో...




# మారు తల్లిపై మానవత్వం ఉండదా..

- స్వార్థం కళ్ళను సైతం కప్పివేస్తుందా...
- తాత్కాలికానికే ఇలా అయితే ఎలా...
- ఇక శాశ్వితం అయితే శ్వాస కూడా అడనివ్వరేమో...
- పీఠాధిపతులు అంటే అర్థం పరమార్థ తెలుసా..
- నాడు లేనిది నేడేందుకు చేస్తున్నారు..
- సనాతన ధర్మాన్ని పాటించే విదాన ఇదేనా...
- తాత్కాలికం శాశ్వితం కాక పోతే..
- జగద్గురు చెప్పిన సత్య మేమిటీ..
- వీరబ్రహ్మేంద్రుడు నిర్దేశించిన మార్గమేమిటీ..
- సజీవ సమాధి ప్రాంగణంలో ఈ చెండాలం పనులేమిటీ..
- కోర్టులను సైతం లెక్క చేయక..
- ఖాకీలు మీకు గులాంగిరి చేస్తున్నారని..
- కళ్ళు నెత్తికెక్కి ప్రవర్తిస్తారా..
- ఓ కాలమా ఏమిటే ఈ పోగాలం..
- బ్రహ్మంగారి మఠం మాయలే వేరయా - ఏమిటా మాయలు... ఎందుకా మాయలు


(రామమోహన్ రెడ్డి) : "సృష్టికర్త ఒక బ్రహ్మ అతడిని సృష్టించనొదక అమ్మ ఆ అమ్మకే తెలియని చిత్రాలు ఎన్నో ఈ సృష్టినే స్తంభింపచేసే తంత్రాలు ఎన్నో లోకమా ఇది న్యాయమా లోకమా ఇది న్యాయమా" బ్రహ్మదేవుడు సృష్టికర్త అయినప్పటికీ, ఆ బ్రహ్మను కూడా కన్నది అమ్మేనని, అంటే అమ్మ సృష్టికర్తకు కూడా సృష్టికర్త అని ఈ పాట చెబుతుంది.ఇది 1991లో విడుదలైన అమ్మ రాజీనామా చిత్రంలోని అత్యంత భావోద్వేగపూరితమైన, ప్రజాదరణ పొందిన పాట ద్వారా మాతృమూర్తి యొక్క గొప్పతనాన్ని ఈ సమాజానికి తెలియ పరిచారు.ఇక్కడ ప్రధానంగా ఎందుకిలా చెప్పాల్సి వస్తుందంటే సాధారణంగా ఈ భూమి మీద నూటికి ఎనబై శాతం తల్లిదండ్రులు నిరాదరణకు గురవుతున్నారనే వాదం లేక పోలేదు.అందుకు గల కారణాలు అనేకం కావచ్చు.అయితే ఇప్పుడు చెప్పుకొస్తున్న ప్రధాన అంశం,ప్రదానమైన చర్చ ఏమిటంటే ఈ మారు తల్లి అనగా తండ్రి రెండవ భార్యతో మొదటి భార్య సంతానం మధ్య జరుగుతున్న సనాతన ధర్మ పరిరక్షణ కోసం కుటుంబాన్ని కూడా పరిత్యగించి ప్రపంచ మానవాళికి మార్గదర్శనం చేసి ఈ కలియుగంలో జరగబోయే అనేక రకాల సామజిక,రాజకీయ, ఆర్థిక అసమానతలు, సమాజ పోకడలపై వినూత్న మైన మార్పుల గురించి ప్రపంచమంతా పరిచయమున్న నోస్ట్రడామస్ తరువాత నాలుగు వందల సంవత్సరాల క్రితమే తెలియపరిచి సజీవ సమాధి నిస్టా గరిస్టులై ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది భక్తులతో పూజలందుకుంటున్న కాలజ్ఞాని జగద్గురు శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పీఠంపై జరుగుతున్న పోరు కారణంగా చోటు చేసుకున్న,చోటు చేసుకోబోతున్న అంశాల పై బ్రహ్మంగారి భక్తలోకం తీవ్ర వేదనకు గురవుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు కారణాలను లోతుగా పరిశీలన చేస్తే విస్తుపోయే అంశాలు ఎన్నో మరెన్నో ఈ సమాజం సిగ్గు పడేలా చేస్తాయోమో అన్న ఆవేదన స్వామి భక్తుల ద్వారా బహిర్గతమవుతోంది.

వివరాలు 2లో..

## మఠంలో ఏం జరుగుతోంది..?

- పీఠాల పోరులో పవిత్ర దెబ్బతిం టోందా...
- దాడులు ప్రతిదాడులు సమంజసమేనా...
- వీరుగురుని మార్గమేమిటీ...
- గురువులు గురు స్థానం అంటే ఏమిటీ...
- బ్రహ్మంగారి చూపిన మార్గమేమిటీ..
- కుటుంబ కలహాలతో కాలజ్ఞాని కి కళంకితం రాదా..
- సనాతన ధర్మ పరిరక్షణ ఇదేనా..
- ఉపనిషత్తుల సారాంశం ఉగాది పచ్చడి ప్రసంగం కాదుగా...
- వేదాలు ఏమి చెబుతున్నాయి.. బ్రహ్మంగారు ఏమి చెప్పారు...
- గృహస్థాశ్రమ ధర్మమేమిటీ...
- మాఠము అనగా ఏమిటీ...
- భక్తుల సొమ్ము కోసమే నా ఈ బాధలు.
- భగవన్నారణ స్మరణతో ఉండటమంటే ఇదేనా..
- ఎవరిది భక్తి...ఎవరిది భుక్తి..
- స్వామి క్షమించవయ్యా..

పూర్తి వివరాలు వచ్చే సంచికలో



# పాలనా సంస్కర్తకు ప్రతిష్ఠాత్మక అవార్డు

- ఎకనమిక్ టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు స్వీకరించనున్న సీఎం
- రేపు ముంబైకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ప్రతిష్ఠాత్మక మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ ప్రకటించిన బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ 2025 అవార్డును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేపు అందుకోనున్నారు. ముంబైలో శనివారం సాయంత్రం జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు సీఎం అమరావతి నుంచి బయల్దేరి వెళ్లనున్నారు. శనివారం మధ్యాహ్నం 12.50 గంటలకు సీఎం క్యాంప్ ఆఫీసు నుంచి బయలుదేరి వెళ్తారు. 2.40 గంటలకు ముంబై విమానాశ్రయం చేరుకుంటారు. అనంతరం సాయంత్రం 5.25 గంటలకు వెన్యూ అయిన జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌కు వెళ్తారు. రాత్రి 9.30 వరకు ఎకనమిక్ టైమ్స్ నిర్వహించే అవార్డుల కార్యక్రమంలో పాల్గొంటారు. రాత్రి 9.50 గంటలకు ముంబై నుంచి తిరుగు ప్రయాణం అవుతారు.

2 పేజీలో..




# ఇష్రత్ జహాన్ బెయిల్ పై ఢిల్లీ పోలీసుల పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ : 2020 ఢిల్లీ అల్లర్ల వెనుక భారీ కుట్ర కేసులో మాజీ కాంగ్రెస్ కౌన్సిలర్ ఇష్రత్ జహాన్ కు బెయిల్ మంజూరు చేస్తూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకునేందుకు ఢిల్లీ హైకోర్టు శుక్రవారం నిరాకరించింది. 2022 మార్చి 14న ట్రయల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ పోలీసులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

2 పేజీలో..

# సాగుకు భద్రత-అధిక ఆదాయం సాధించడమే లక్ష్యం

## ఏడాదంతా పొలం పచ్చగా ఉండాలి

- రైతన్నపంట పండాలి
- ఎల్‌నినో ఎదుర్కొనేలా ముందస్తు చర్యలు
- పీఎండీఎస్ అమలు
- 50 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగుకు యాక్షన్ ప్లాన్
- హెక్టారుకు తగ్గిన సగటు యూరియా వినియోగం
- ఈ ఏడాది 11 లక్షల హెక్టార్లలో ప్రకృతి సాగు
- 250 ఎకరాల్లో కోకో సిటీ-ఎక్స్‌పీరియన్స్ సెంటర్
- వ్యవసాయం, అనుబంధ రంగాల సమీక్షలో సీఎం చంద్రబాబు



వివరాలు 2లో..

# "స్వర్ణమా..సున్నమా ?"


- ప్రాచీన గోపురాలపై పాచిపోయిన సున్నమే ఉంటుందా...!
- పురావస్తు శాఖ పరిశీలనలో ఏముంది...
- పురాతన దేవాలయాల ప్రాశస్త్యం ఏమిటీ...
- పరసురామేశ్వర ఆలయం పై ప్రజల్లో అనుమానాలలేల...
- దేవాదాయ ధర్మాదాయ శాఖ దారి తప్పలేదు గా...
- మహా కుంభాబిశేఖంలో మర్మమేమి లేదుగా...
- ముఖ్యమంత్రి జిల్లాలో మంచే జరుగుతుందిగా...
- గుడిమల్లం గోపుర కలశాలలో గాడి తప్పలేదుగా..
- ఏమిటీ సందిగ్ధం.. ఎందుకింత సంకుచిత్వం...





**ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు :**

అది ఒక పవిత్రమైన ఆలయం.ఆ ఆలయానికి అనేక వేల సంవత్సరాల చరిత్ర ఉంది.ఆ ఆలయం ప్రపంచ ప్రసిద్ధి గాంచినదని పురాణాల్లో చెప్పబడింది.ఆధ్యాత్మిక చింతన, హైన్దవ ధర్మ పరిరక్షణ కోసం ఆనాడే ఎంతో మంది మహనీయులు, పుణ్య పురుషులు సనాతన ధర్మ సంరక్షణ కోసం ఆలయాల నిర్మాణము లు చేపట్టి ప్రజల్లో భక్తి భావం పెంపొందే కార్యక్ర మాలు బోలెడు చేసేవారన్న నానుడి లేకపోలేదు.



దానికి తోడు నాడు సంపద అంతా కూడా వస్తు రూపేణా అనగా బంగారం, వెండి రాగి,పంచలోహాలు విరివిగా ఉండేవి.వాటి విలువ కూడా నేడు ఉన్నంత ఉండేది కాదు.అందుకు గుప్త నిధులని పురాతన దేవాలయాల్లో, ఆ పరిసర ప్రాంతాల్లో నిధుల కోసం ఇప్పటి వరకు కూడా దుండగులు తవ్వకాలు చేస్తూ ఉన్నారన్న వార్తలు కూడా వినిపిస్తు ఉంటాయి.మరి ఇంతటి ప్రాశస్త్యం ఉన్న పురాతన పరశురామేశ్వర ఆలయం తిరుపతి జిల్లా ఏర్పేడు ప్రాంతంలో ఉంది.అదే గుడిమల్లం పరసురామేశ్వర ఆలయం. ఇక్కడ నిన్న మొన్న గోపుర శిఖర కళాశాలకు మహా కుంభాభిషేఖం నిర్వహించారు ఆలయ ధర్మకర్తలు,ఆలయ అధికారులు. అయితే ఆ ఉత్సవాలపై అనేక రకాల అనుమానాలను ఈప్రాంత ప్రజలు వ్యక్తం చేస్తున్నారనేది బాగా వినిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే..ప్రాచీన శైవ క్షేత్రమైన గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయంలో జరిగిన మహా కుంభాభిషేకం అనంతరం గోపురంపై ఉన్న కలశాల విషయంలో తీవ్ర చర్చలు, అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయంలో ఉన్న కలశాల అసలు స్వరూపం ఏమిటన్నదానిపై భక్తులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

వివరాలు 2లో..

ప్రజాభూమి
శనివారం, ఏప్రిల్ 25, 2026


# మారు తల్లి పై మానవత్వం ఉండదా..

పదకొండవ పీఠాధిపతి వీరభోగ వసంత వెంకటేశ్వరస్వామి పరమపదించిన తర్వాత, వారసత్వ వివాదాల నేపథ్యంలో జరిగిన పరిణామాల అనంతరం వెంకటాద్రి స్వామికి 12వ తాత్కాలిక పీఠాధిపతిగా బాధ్యతలు అప్పగించారు.అసలు వివాదాస్ప అంశం గా మారడానికిగల కారణాలు తెలుసుకొంటే పదకొండ పీఠాధిపతి గా వీరభోగ వసంత వేంకటేశ్వర స్వామికి మొదటి భార్య మాత చంద్రావ తమ్మ అనారోగ్య కారణాలతో శివైక్యం చెందిన తరవాత ఆయన రెండవ వివాహం మారుతీ మహాలక్షుమ్మ ను చేసుకోవడం జరిగింది.ఈమెకు ఇద్దరు మగసంతానం కలిగారు.

సమస్య అక్కడి నుంచే మొదలు కావడం జరిగింది. కారణం ఆయన మొదటి భార్యకు ఎనిమిది మంది సంతానం అందులో నలుగురు మగసంతానం, నలుగురు ఆడసంతానం. నలుగురు మగ సంతానం లో ముగ్గురు మఠం లోనే తాత్కాలిక ఉద్యోగులు గా ఉండడం జరిగింది. అందులో పీఠాధిపతి రెండవ కుమారుడు వీరభద్ర స్వామి తండ్రి వారసత్వం కోసం ఉద్యోగం వదిలి బ్రహ్మంగారి కీర్తనలను పాడుతూ ఆధ్యాత్మిక చింతనతో పలు కార్యక్రమాలలో పాల్గొంటూ పీఠం కోసం పోరాటం చేస్తూ ఉన్నారు. ఇక మొదటి భార్య మొదటి కుమారుడు ప్రస్తుత తాత్కాలిక పీఠాధిపతి వెంకటాద్రి స్వామి న్యాయవాదిగా ఉండేవారు.వారసత్వ మఠాధిపతి కోసం తండ్రి మరణం తరువాత మారుతల్లి మహాలక్షుమ్మ వారసులతో కోర్టులో వివాదం ఉన్నా ధార్మిక పరిషత్ ద్వారా తాత్కాలిక మఠాధిపతులు గా నియమితులయ్యారు.

అయితే శ్రీ స్వామి మఠం పదకొండవ మఠాధిపతులు వీరభోగ వసంత వేంకటేశ్వర స్వామి వారు గొప్ప ఆధ్యాత్మిక వేత్త.బ్రహ్మంగారి అనువంశికులలో ఐదు దశాబ్దాలుగా పీఠాన్ని అధిరోహించిన మహనీయులు. పీఠం ద్వారా ఎంతోమందికి గురోపదేశం చేసి గురుపీఠం యొక్క గొప్పతనాన్ని ప్రపంచ వ్యాప్తికి కృషీ చేసారు. పీఠాలు, పీఠాధిపతి అంటే కూర్చొని తినడం కాదు పీఠం యొక్క విశిష్టత, పీఠం ముఖ్య ఉద్దేశ్యం ఏమిటో విశ్వవ్యాప్తం చేసినప్పుడే సార్థకత చేకూరుతుందని విశ్వసించిన వారు.అలాంటి మహనీయులు ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన శ్రీ బ్రహ్మంగారు తన కాలజ్ఞానం లో చెప్పిన కరోన జబ్బు కారణంగా ఆయన శివైక్యం చెందారు.అయితే ఆయన తన వారసత్వం తన రెండవభార్య పెద్ద కుమారుడు శ్రీ గోవిందస్వామికే చెందాలని శ్రీ గోవిందస్వామి కి ఉపదేశము ఇచ్చి ఆధ్యాత్మిక చింతన కలిగించి శ్రీ బ్రహ్మంగారి కాలజ్ఞాన విషయాలపై అవగాహన కలిగించి చిన్న ప్రాయం నుండే బ్రహ్మంగారి ఆశయ సాధనకు పాటుపడేలా సన్మార్గం వైపు మరల్చడం జరిగింది.

. అయితే పదవకొండవ పీఠాధిపతి వీరభోగవసంత వేంకటేశ్వరస్వామి కుటుంబం లో ఆయన రెండవ వివాహం చేసుకునే ముందు మొదటి భార్య కుమారులు ప్రయోజకులు ,మేజర్లు గా ఉన్నా ఆ వివాహం విషయంలో వివాదాలు రాలేదని కుటుంబ సభ్యులు ద్వారా తెలిసింది.మారు తల్లి వచ్చాక ఆ కుటుంబం లో కలహాలు మొదలై ఒకానొక దశలో తీవ్రస్థాయిలో కి వెళ్లడం కూడా జరిగింది. ఆ విషయాలు మరో సంచికలో తెలుసు కుందాం.ఇలా కలహాలు ముదిరి గొడవలు జరుగుతున్న నేపథ్యంలో మారు తల్లి పిల్లలు ఎదుగుతున్న కొద్ది పీఠంపై పోరాటాలు తీవ్రరూపం దాల్చడం పీఠాధిపతి శివైక్యం తరువాత మారుతల్లి తన వారసులకే వారసత్వ హక్కు ఉందని కోర్టు ను ఆశ్రయించడం ప్రస్తుతం ఆ అంశం తో బోలెడు అంశాలు కోర్టులో పెండింగ్ లో ఉన్నాయి.అయితే ఈ లోపు ఆధ్యాత్మిక చింతన, భక్తి శ్రద్ధలతో, నిరంతరం బ్రహ్మంగారి అనువంశికత ప్రామాణికంగా నడవాల్సిన వారు ఆ మార్గాన్ని పూర్తిగా తప్పుదోవ పట్టించే విధంగా తయారై చివరికి తల్లి స్థానం సిగ్గు పడేలా ఖాఖీల చేతులో బ్రహ్మంగారి పరువును పెట్టారా అన్న స్థాయికి అక్కడి పరిస్థితులు దిగజారి పోయాయని స్వామి భక్తులు కలత చెందుతూ ఉన్నారు.పత్రికలలో రాయలేని భాషల్లో మాతృస్థానాన్ని కించ పరచారని తాత్కాలిక పీఠాధిపతి వెంకటాద్రి స్వామి మారు తల్లి మారుతీ మహాలక్షుమ్మ జిల్లా ఎస్పీ,ఉన్నతాధికారులను ,అటు దేవాదాయ ధర్మాదాయ శాఖా, కోర్టు ఇలా అనేక విధాలుగా న్యాయం కోసం తొక్కని గడప,ఎక్కని మెట్లు లేవని స్వామి భక్తులలో చర్చ జరుగుతోంది.

పీఠాధిపతి అంటే హిందూ మత సాంప్రదాయాలలో మఠం లేదా పీఠం (ఆధ్యాత్మిక విద్యాలయం/ఆశ్రమం)కు అధిపతి, సంరక్షకుడు మరియు గురువు. ఈయన మతపరమైన ఆచారాలు, ధర్మ మీమాంశ మరియు మఠ నిర్వహణను పర్యవేక్షిస్తారు. సాధారణంగా, శంకరాచార్యుల వంటి అద్వైత వేదాంత సంప్రదాయంలో మఠాల అధిపతులను పీఠాధిపతులుగా పిలుస్తారు.మరి అలాంటి వాతావరణం ఇక్కడ ఎందుకు లోపించదనే వాదనలు వినిపిస్తున్నాయి. శాశ్వితమైన అధికారం ఉంటే అప్పుడు మఠం నిర్వహణలో మఠాధిపతులు నిర్ణయమే అక్కడ అమలు జరిగి తీరాలన్నది మఠం రికార్డుల లో ఉంది. మరి ఇప్పుడు ఉన్న ది తాత్కాలికం మాత్రమే అయితే మఠం లో జరుగుతున్న పరిణామాల పట్ల గౌరవ న్యాయస్థానాల తీర్పును గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందనేది జగమెరిగిన సత్యం.ఈ సహజ న్యాయ సూత్రాన్ని కూడా పాటించక పోగా స్థానిక పోలీసు స్టేషన్ లో నమోదు కాబడిన కేసుల పరంపర చూస్తే కాలజ్ఞానికే కలంకితం తెస్తున్నారా అన్న ఆవేదన స్వామి భక్తుల్లో ఏర్పడుతోంది.

**ఇంకా ఉంది...తరువాయి భాగం వచ్చే సంచికలో...**

## సంపాదకీయం

### ప్రజాప్రతినిధులకు
# జీతాలు ఎందుకు ?

ఉద్యోగుల బకాయిలు ఆరువేల కోట్లకు పైగా చెల్లించాల్సి ఉందని కేబినేట్ భేటీలో చర్చకు వచ్చింది. గత పదేళ్ల కెసిఆర్ పాలనలో, ఇప్పుడు రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇవి అలాగే ఉండిపోయాయి. ఇంకా పెరిగి పోతున్నాయి. అయినా చీమకుట్టినట్లుగా లేదు. ఉచిత పథకాలకు, దుబారా ఖర్చలుకు వెనకాడని ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యలే జీతాల్లో 50శాత ఇప్పడు వీరికి చెల్లిస్తామని, వందరోజుల్లోగా బకాయిలు పూర్తిగాచెల్లిస్తామని మంత్రులు చెప్ప కొచ్చారు. అసలు మంత్రులు, ఎమ్మెల్యేలకు జీతాలు ఎందుకు? లక్షల్లో వారికి ఎందుకు చెల్లించాలి. ఎందుకు వారికి పెన్షన్లు చెల్లించాలన్నది ఆలోచించాలి. మందు వారి జీతాలను మొత్తంగానే ఆపేయాలి. పెన్షన్లను రద్దు చేయాలి. ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు ఎందుకు? పేరున్న, డబ్బున్న వారు కూడా ఇప్పటికీ పెన్షన్లు పొందుతుననారు. ఎన్నికల సమయంలో ఉచితానుచితాలు మరచి ఎప్పటి కప్పడు ఆకర్షణీయ పథకాలను గుప్పిస్తున్నారు. అధికారంలో లేన్నప్పడు ఉచితాల గురించి విమర్శించినవారే, తీరా అధికారంలోకివస్తే అదే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ఏకరువు పెడుతున్నారు. ఎన్నికల్లో విపరీతంగా డబ్బులు పంచి పెడుతున్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ఎన్నికల్లో ప్రయోజనం పొందడాని కన్నట్లు ఉచితాల మీద ఉచితాలు ప్రకటిస్తున్నారు. వీటివలన పేదలకు చెప్పకోదగిన శాశ్వత ప్రయోజనం దక్కదు సరికదా, అత్యవసరంగా లాభపడేది పార్టీలు మాత్రమే. ప్రభుత్వాలు ఆర్థికంగా దివాలా కొడుతున్నాయి. జీతాలు ఇవ్వాలంటే మళ్ళీ అప్పలకు దేబిరించాల్సి వస్తోంది. ఉచిత పథకాలతో ప్రజలు సోమరులుగా మారి, పనిచేయడానికి ముందుకు రారని సుప్రీంకోర్టు చేసిన హెచ్చరికను ఎవరూ పట్టించు కున్నట్లు లేదు. అత్యున్నత ధర్మాసనం వ్యాఖ్యలను కూడా సీరియస్‌గా తీసుకోవడం లేదు. ప్రజల బతుకులు బాగుపడే శాశ్వత ఆలోచన చేయడమే ప్రభుత్వ కర్తవ్యం కావాలి. ప్రస్తుత పరిస్థితులలో ఓటు కొనుక్కోకూడదు. ఓటు అమ్ముకోకూడదు అని చెబితే వినే వారెవరూ లేరు. దీనికితోడు ఉచిత పథకాలు రాష్ట్రాల, దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తున్నా.. అధికారంలో ఉన్నవారు పట్టించుకోవడం లేదు. రాష్ట్రాలు ఆర్థికంగా దివాళా తీస్తున్నా, జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నా పట్టించుకోవడం లేదు. తెలంగాణలో ఇప్పడు జీతాలు కూడా అప్పలు చేసి ఇవ్వాల్సి వస్తోంది.అధికారంలో ఉండగా తెలంగాణను అప్పల్లో ముంచిన బిఆర్ఎస్ ఇప్పడు విపక్షంలో ఉంటూ..మరిన్ని ఉచితపథకాల గురించి డిమాండ్ చేస్తున్నారు. తులం బంగారం ఇచ్చారా.. రైతుబంధు వేశారా..పెన్షన్లు నాలుగు వేలు ఇచ్చారా అంటూ నిలదీస్తున్నారు. గురుకులాలు అధ్వానంగా మారడానికి కాంగ్రెస్ కారణమన్నారు. నిజానికి గురుకులాలను లేదా హాస్టళ్లను ఒక్క గొడుగు కిందకు తీసుకుని రావాల్సి ఉంది. విద్య, వైద్యాలకు ఖర్చు చేయకుండా ఉచిత పథకాలకు చేస్తున్న ఖర్చులను వెంటనే ఆపకపోతే జీతాలు ఇవ్వలేరని తేలుతుంది. పెన్షనర్ల బకాయిలు చెల్లించడం లేదు. ఆర్టీసీ సమ్మెకు డబ్బులే కారణం. డబ్బులు ఇవ్వలేక, వారికి చెల్లింపులు చేయలేక,మహాలక్ష్మి పథకంతో దివాళా తీయిస్తూ, ఇవాళ ఆర్టీసీ సమ్మెలో ఓ కార్మికుడిని బలి తీసుకు న్నారు. శంకర్ గౌడ్ మృతి నిజానికి తీవ్ర విషాదం. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాగే ఆత్మహత్య ల కు కాంగ్రెస్ కారణమయ్యింది. ముందుగా ఆర్టీసీ సమస్యను తేల్చాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఎపిలో జగన్ కూడా ఇదే తరహాలో బటన్ నొక్కుడు పథకాలతో దివాళా తీయించారు. చంద్రబాబు కూడా చేతిక ఎముక లేదన్నట్లుగా పథకాలను అందిస్తున్నారు. ఈ పథకాలు కొంపముంచుతున్నా ,రాష్ట్రాలను దివాళా తీయిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ఉచితాల పంపిణీలపై రాజకీయ నాయకులకు కనువిప్ప కావాలి. ప్రభుత్వం ద్వారా అన్నీ ఉచితంగా పొందాలనే మనస్తత్వం కారణంగా దేశంలో అభివృద్ధి కుంటుపడిపోతోంది. ఉచిత పథకాలకి ఖజానా ఖాళీ అయిపోతోంది. దానిని నింపడానికి మళ్ళీ అప్పలు. ఈ పద్ధతి ఏ ప్రభుత్వానికీ మంచింది కాదు. లక్షల కోట్లు అప్పలు తెచ్చి, వడ్డీలు కట్టలేక, ఉద్యోగుల జీతాలు కూడా భారమై ప్రభుత్వాలు నవ్వుల పాలవుతున్నాయి. జీతాలు కూడా చెల్లించ లేనప్పడు మళ్లీ జనం నుంచే వసూలు చేయాలి. ఉచితాల పంపిణీ వలన జనంలో పేదరికం తగ్గిపోయిందని చెప్పడం అలవాటు చేసుకున్నారు. ముఖ్యంగా అధికారంలోకి రావడానికి అనేక విధాలుగా ఉచిత పథకాలపై హామీలు గుప్పిస్తూ, తీరా అధికారంలోకి వచ్చాక చేతులెత్తేయడం పరిపాటిగా మారింది. దీనిపై సుప్రీం ధర్మాసనం గట్టిగానే హెచ్చరించినా పట్టింపు లేదు. ఉచిత రేషన్, ఉచిత గ్యాస్, ఉచిత ఇల్లు, ఉచిత బియ్యం, ఉచితంగా పెన్షన్ వంటివన్నీ ఖజానాను దివాళా తీయిస్తున్నాయి. ఎన్నికల సంఘం కూడా దీనిపై దృష్టి సారించాలి. సంక్షేమం అవసరమే కానీ మోతాదు మించకుండా చూసుకోవడం మంచి పద్ధతి. ఉచితాలను అమలు చేస్తే ఎక్స్ ప్రెస్ వేలు, విమానాశ్రయాలు, రక్షణ కారిడార్లను నిర్మించుకోలేం. విద్య, వైద్యం అందించలేం. ఉచితాల విషయమై రాజ్యాంగపరంగా నిషేధాలు విధించడం అవసరమేమో ఆలోచించాలి. భారతదేశ ఆర్థిక పరిస్థితిని ఆందోళనకర స్థాయికి తీసుకెళ్తాయని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. తెలంగాణ, ఎపిల అభివృద్ధికి ఉచిత పథకాలే అడ్డంకిగా మారాయి. తక్షణం వాటిని నివారించడంతో పాటు. ఈ బాధ్యతను కేంద్రప్రభుత్వమే తీసుకోవాలి. జీతాల చెల్లింపు లాంటి రోజువారీ కార్యక్రమాలను ఆపరాదు. అందుకోసం ముందుగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపిల జీతభత్యాలను నిలిపివేసే పథకంతో ప్రారంభిస్తే మంచిది.

# సాగుకు భద్రత-అధిక ఆదాయం సాధించడమే లక్ష్యం

**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:** రాష్ట్రంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేలా... రైతులకు భద్రత, అధిక ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. డిమాండ్ ఉన్న పంటల్ని సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని... ఏది లాభదాయకమో దాని గురించి వివరించి చెప్పాలని సీఎం అన్నారు. అలాగే 365 రోజులు పంటలు పండించేలా చూడాలని, భూమిని భాగాలుగా విభజించి ఒకే రైతు వివిధ రకాల పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నారు. క్యాంపు కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయం, అనుబంధ రంగాలపై ఆయా శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రైతులు ప్రకృతి సాగు కింద చేసే ఉత్పత్తులను సర్టిఫికేషన్‌తో విక్రయించేలా చర్యలు చేపట్టాలని, దీంతో ఆయా ఉత్పత్తులకు అధిక ధర లభిస్తుందని అధికారులతో సీఎం చెప్పారు. రాష్ట్రంలో గతేడాది రబీలో హెక్టారుకు యూరియా వినియోగం తగ్గడం శుభపరిణామమని అన్నారు. రైతు బజార్ల నుంచి డోర్ డెలివరీ చేసేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని, దీని కోసం ఏదైనా ఏజెన్సీ సేవలు వినియోగించుకునేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా చేసేందుకు క్లస్టర్ల వారీగా అభివృద్ధి కార్యాచరణ చేపట్టాలన్నారు. ప్రపంచంలోనే తొలిసారిగా కోకో పంటకు సంబంధించి 'కోకో సిటీ' ఏర్పాటు చేస్తున్నామని... కోకో సిటీ ఔత్సాహిక రైతులకు ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌గా ఉండాలని అధికారులకు సీఎం సూచించారు. 250 ఎకరాల్లో దీనిని ఏర్పాటు చేసేందుకు సరైన ప్రాంతాన్ని ఎంపిక చేయాలని ఆదేశించారు.

**ఏపీ మష్రూమ్ మిషన్ 2026-31 :** అరకు ఏజెన్సీలో కుంకుమ పువ్వు సాగును మరింత విస్తరించేలా, మంచి నాణ్యమైన దిగుబడులు వచ్చేలా అధ్యయనం జరపాలన్నారు. ఏపీ మష్రూమ్ మిషన్ 2026-2031 కింద ఏడాదికి లక్ష మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించాలని సీఎం లక్ష్యాన్ని నిర్దేశించారు. అనంతపురంలో ప్రయోగాత్మకంగా సాగు చేస్తున్న ఆపిల్, పండ్లు రుచికరంగా ఉన్నాయని, వాతావరణం కూడా అనుకూలించిందని అధికారులు చెప్పగా, మరింత విస్తీర్ణంలో సాగు జరిపేలా అక్కడ వాతావరణాన్ని అధ్యయనం చేయాలని చెప్పారు. అలాగే అవకాడో, అంజీర్, పనస, జామ, మిరియాల సాగును పెంచేలా దృష్టి పెట్టాలని నిర్దేశించారు. అంజీర్ వంటి పండ్లను డ్రైఫ్రూట్‌గా మార్చి వాటి విలువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో మొత్తం 50 లక్షల ఎకరాల్లో హార్టికల్చర్ సాగు జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. బీపీఎల్‌కు



దిగువున ఉన్న రైతు కుటుంబాలకు అనుబంధంగా డెయిరీ, లైవ్ స్టాక్ ద్వారా అదనపు ఆదాయం పొందేలా సహకారం అందిచాల్సి ఉందని సీఎం అన్నారు. దీనికి ప్రభుత్వం నుంచి సాయం అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు.

**8 లక్షలు దాటిన ఫార్మర్ యాప్ రిజిస్ట్రేషన్లు :** రాష్ట్రమంతా క్రాప్ సర్వే చేస్తున్నామని... సాగవుతున్న పంటలు, అక్కడ జలవనరుల వివరాలు నమోదు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఫార్మర్ యాప్‌తో రాష్ట్రంలో రైతులు, భూ విస్తీర్ణం, భూసార పరీక్షలు, యూరియా-పురుగుమందులు-విత్తనాల వినియోగం వివరాలు, ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలు వంటి సమాచారం అంతా యాప్‌లో పొందుపరిచామని అధికారులు వివరించారు.

ఆ ఏరియాలో భూగర్భ జలాలు, సమీప జలవనరుల వివరాలు ఉంటాయని, ఏ పంటలు రైతులు వేసుకుంటారనే దానిబట్టి అక్కడ వాతావరణ సమాచారం, యూరియా, విత్తనాలు అవసరాలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఫార్మర్ యాప్ రిజిస్ట్రేషన్లు ఇప్పటివరకు 8 లక్షల మంది రైతులు చేసుకున్నారని అధికారులు వివరించగా, రిజిస్ట్రేషన్‌తో పాటు దానిని ఎంతమంది రైతులు వినియోగించి లబ్ధి పొందుతున్నారనేది ముఖ్యమని సీఎం అన్నారు. రైతన్నా మీకోసం ఫేజ్ 1లో 48.73 లక్షల కుటుంబాలు, ఫేజ్ 2లో 46.21 లక్షల రైతు కుటుంబాలకు పంచ సూత్రాలపై అవగాహన కల్పించామని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు.

**ఏపీపై ఎల్‌నినో ఎఫెక్ట్-ముందస్తు చర్యలు :** ఈ ఏడాది నైరుతి రుతుపవనాలతో సగటు వర్షపాతం తక్కువగా, 92 శాతమే నమోదు కావొచ్చని అధికారులు అంచనాలు వివరించారు. ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంలోని వర్షాధారిత ప్రాంతాలపై తీవ్రంగా పడే అవకాశం ఉందని, ముఖ్యంగా అనంతపురం, సత్యసాయి, కడప, కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో వానలు తగ్గొచ్చన్నారు. ఇది పప్పుధాన్యాలు, నూనెగింజలు, నీటి ఆధారిత ఉద్యాన పంటలపై ప్రభావం చూపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఎల్‌నినో నివారణ చర్యల్లో భాగంగా పీఎండీఎస్ (గ్రీతివ-వీశీఅంశీశీఅ ణతీఎ రాశీషఱఅస్త్ర) విధానాన్ని రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. వర్షాలకు ముందే విత్తనాలు వేసే పీఎండీఎస్ విధానంతో రైతులకు అధిక దిగుబడి రావడంతో పాటు ఖర్చు, ఎరువులు, నీటి వనరులు వినియోగం తగ్గుతుందన్నారు. దీంతో ఎకరాకు రూ.5,000 నుంచి రూ.7,000 వరకు రైతులు అదనపు ఆదాయం పొందుతారని చెప్పారు. ఈ ఏడాది 20 లక్షల ఎకరాల్లో దీనిని అమలు చేసేలా చూడాలని సీఎం సూచించారు. దీనిని వీబీ జీ రామ్ జీతో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలన్నారు.

**అన్ని గ్రామాల్లో ప్రకృతి సాగుకు ప్రణాళికలు :** 2025-26లో 4,116 గ్రామ పంచాయతీల్లో 17.74 లక్షల రైతులు 9.26 లక్షల హెక్టార్లలో ప్రకృతి సాగు చేశారని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. అయితే 2026-27లో ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి ముఖ్యమంత్రి భారీగా లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ ఏడాది మొత్తం 13,300 గ్రామ పంచాయతీలకూ ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాలని... 25 లక్షల రైతులు, 11 లక్షల హెక్టార్లలో సాగు చేసేలా చూడాలన్నారు.

**ఆర్ఎస్కే ఇంటిలిజెన్స్ హబ్ డ్యాష్ బోర్డ్**

రాష్ట్రంలోని రైతు భరోసా కేంద్రాల పనితీరును, వ్యవసాయ రంగ సమాచారాన్ని పర్యవేక్షించేలా రూపొందించిన ఆర్ఎస్కే ఇంటిలిజెన్స్ హబ్ డ్యాష్ బోర్డ్ గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇది ముఖ్యంగా రైతులకు సేవలను మెరుగుపరచడమే కాకుండా, విత్తనాలు-ఎరువుల సరఫరా, పంటల వివరాలను, ఇ క్రాంపింగ్, పంటల బీమా తదితర వివరాలను డిజిటల్‌గా ట్రాక్ చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. రైతులు తమ ఆర్డర్లు, స్టాక్ వివరాలను లైవ్ డ్యాష్‌బోర్డ్‌లో చూసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ఈ డ్యాష్ బోర్డులో కచ్చితమైన సమాచారం రియల్ టైమ్‌లో అప్డేట్ అయ్యేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు.

### పాలనా సంస్కర్తకు
# ప్రతిష్ఠాత్మక అవార్డు

**విప్లవాత్మక విధానాల అమలుకు దక్కిన గుర్తింపు**

రేపు సాయంత్రం 5.30 నుంచి 7.30 గంటల వరకూ జరిగే కార్యక్రమంలో ఆయన ఈ అవార్డు అందుకోనున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా దిగ్గజ పారిశ్రామిక దిగ్గజాల సమక్షంలో ఎకనమిక్ టైమ్స్ సంస్థ ఈ అవార్డు ను ముఖ్యమంత్రికి ప్రధానం చేయనుంది. ఏపీలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సహా స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు లాంటి విప్లవాత్మక విధానాలు అమలుకు గాను ఎకనామిక్ టైమ్స్ ఈ అవార్డుకు సీఎం చంద్రబాబును ఎంపిక చేసింది. గతంలో అరుణ్ జైట్లీ, పీయూష్ గోయల్, నితీష్ కుమార్, అశ్వినీ వైష్ణవ్, జై శంకర్ తదితర ప్రముఖులకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు వరించింది.

**సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్‌తో ఏపీకి పెట్టుబడులు**

రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం, పారిశ్రామిక విధానాల్లో విప్లవాత్మక మార్పులు-పారిశ్రామిక అనుకూల పాలసీలు తీసుకు రావడంలో చంద్రబాబు పోషిస్తున్న పాత్రను ఎకనమిక్ టైమ్స్ జ్యూరీ కొనియాడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ఏపీకి రూ.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకు రావడంలో విజయవంతం కావడం, పారిశ్రామిక అనుమతుల ప్రక్రియను సరళతరం చేస్తూ అమలు చేస్తున్న సంస్కరణలు, టెక్నాలజీ , ఇన్నోవేషన్, ఐటీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ఆయన చేస్తున్న కృషికి గాను ఈ ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన అనుభవంతో పాటు, ప్రస్తుతం అమరావతి, విశాఖపట్నం వంటి నగరాలను ఆర్థిక కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారు.

### ఇష్రత్ జహాన్ బెయిల్ పై
## ఢిల్లీ పోలీసుల పిటిషన్ కొట్టివేత

జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ రవీందర్ దుడేజాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్ ను కొట్టివేసింది. నాలుగేళ్ల క్రితం బెయిల్ మంజూరైందని, గణనీయమైన కాలం గడించిందని, ప్రతివాది తన బెయిల్ షరతులను ఉల్లంఘించినట్లు ఆరోపణ లేదని ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. ట్రయల్ కోర్టు ఉత్తర్వులను జోక్యం చేసుకోవడానికి కోర్టు సుముఖంగా లేదని, దీంతో పిటిషన్ ను కొట్టివేస్తున్నామని తెలిపింది. కేసు స్థితిపై తాము ఎటువంటి అభిప్రాయం వ్యక్తం చేయలేదని స్పష్టం చేసింది. మరో నిందితుడి కేసు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉందని, ఆ తీర్పు ప్రస్తుత అప్పీలుపై ప్రభావం చూపవచ్చని ఢిల్లీ పోలీసుల తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి. రాజు కోర్టుకు తెలిపారు. ఈ అప్పీల్ పై చర్చించేందుకు ధర్మాసనం తిరస్కరించింది. 2020 ఫిబ్రవరిలో ఢిల్లీలో జరిగిన అల్లర్లకు సూత్రధారులుగా ఉన్నారని ఆరోపిస్తూ ఇష్రత్ జహాన్, ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్ సహా పలువురిపై యుఎపిఎ చట్టం కింద కేసు నమోదైంది.

# "స్వర్ణమా..సున్నమా?"

ఆలయ గోపురంపై ఉన్న పురాతన కలశాలు స్వర్ణంతో తయారయ్యాయా? లేక సాధారణ పదార్థాలతో తయారయ్యాయా? అనే అంశంపై స్పష్టత లేకపోవడం గమనార్హం. కొంతమంది అధికారులు ఆ కలశాల్లో సున్నం వంటి పదార్థాలు మాత్రమే ఉన్నాయని చెబుతుండగా, భక్తులు మాత్రం ఇది నమ్మశక్యం కాదని అభిప్రాయపడుతున్నారు.

రెండువేల సంవత్సరాల కిందట నిర్మితమైన ఇలాంటి ప్రాచీన దేవాలయాల్లో విలువైన లోహాలు కలశాల్లో నిక్షిప్తం చేయడం ఆనాటి సంప్రదాయం అని భక్తులు పేర్కొంటున్నారు. అలాంటి విలువైన సంపద కలిగిన కలశాలు ఎలా సాధారణ పదార్థాలతో ఉండగలవని వారు ప్రశ్నిస్తున్నారు.

ఇదిలా ఉండగా, పునర్నిర్మాణం పేరుతో ఆ పురాతన కలశాలను పూర్తిగా తొలగించి, వాటి స్థానంలో కొత్త పంచలోహ కలశాలను ఏర్పాటు చేయడం పట్ల కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పాత కలశాలను సంరక్షించాల్సిన అధికారులు వాటిని పూర్తిగా తొలగించడంలో ఉద్దేశం ఏమిటో తెలియాల్సి ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అదేవిధంగా, పాత కలశాలు తొలగించిన సమయంలో వాటి బరువు, లోపల ఉన్న పదార్థాలపై సరైన వివరాలు వెల్లడించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కలశాల్లో నిజంగా ఏమి ఉన్నాయన్నది స్పష్టంగా వెల్లడించాలని, అవసరమైతే నిపుణులతో విచారణ జరిపించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.




మొత్తంగా, గుడిమల్లం ఆలయ గోపుర కలశాల వ్యవహారం ఇప్పుడు "స్వర్ణమా... సున్నమా?" అన్న ప్రశ్నతో ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదంపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు.దీనిపై ఆలయ కార్యనిర్వాహక అధికారి మాత్రం అందులో ఉన్నది సున్నమేనని మీడియా ముఖంగా తెలియజేసిన దానిపై కూడా భిన్నమైన అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యమంత్రి సొంత జిల్లా లో జరుగుతున్న ఇంతటి మహా కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించక పోవడం ఏమిటని భక్తులు తమ అభిప్రాయం సర్వత్రా వ్యక్తం చేస్తున్నారు.దేవాలయాల సందర్శన ,భగవంతుడు పట్ల అచంచలమైన భక్తి భావన ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,యువ నాయకులు నారా లోకేష్ కూడా హాజరు కాలేదా అసలు ఆహ్వానమే వారికి అందలేదా ఇలా ఆలయ అధికారులు, ఆలయ ధర్మకర్త మండలి పై శివ భక్తులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.అంతా ఈశ్వరానుగ్రహమేనని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

### పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో
# విజయం బీజేపీదే

**మొదటిదశలో 110కి పైగా సీట్లు గెలుస్తాం**

**కేంద్రహోంమంత్రి అమిత్ షా ధీమా**

**కోల్‌కతా,** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం బీజేపీదే అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మొదటి దశ ఎన్నికల్లో 152 స్థానాలకు గాను బీజేపీ 110కి పైగా సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ పర్యటనలో ఉన్న ఆయన కోల్‌కతాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం తథ్యమన్నారు. రెండో దశలోనూ తామే ఎక్కువ సీట్లు నెగ్గుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది బీజేపీనే అంటూ ప్రకటించారు. మమతా బెనర్జీ, టీఎంసీ ప్రభుత్వానికి ఘోర పరాజయం తప్పదని హోంమంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. అందుకు మొదటి దశలో 92.88 శాతం ఓటింగ్ నమోదు కావడమే నిదర్శనమన్నారు. బెంగాల్ ఓటర్లు అభివృద్ధిని ఎంచుకున్నారని తొలి దశ ఎన్నికలతో స్పష్టమైందని చెప్పుకొచ్చారు. బెంగాల్‌లో మార్పు కోసం ప్రజలు ఉత్సాహంగా ఓట్లు వేశారన్నారు. మహిళల రక్షణ బీజేపీ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అవినీతిపరులకు శిక్ష తప్పదని హెచ్చరించారు. బెంగాల్‌లో బీజేపీ, పార్టీ అభ్యర్థులు తమ అంచనాలకు తగినట్లుగా పని చేశారని కితాబిచ్చారు. మరోవైపు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా పోలింగ్ పక్రియను నిర్వహించారంటూ ఎన్నికల సంఘం, స్థానిక పోలీసులు, భద్రతా దళాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. చాలా కాలం తర్వాత ఒక్కరి ప్రాణం కూడా పోకుండా జరిగిన బెంగాల్ ఎన్నికలు ఇవేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. కాగా, ఈనెల 23న పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. తమిళనాడులో 234 స్థానాలకు ఒకేసారి పోలింగ్ జరగ్గా.. పశ్చిమ బెంగాల్‌లో మాత్రం తొలి దశలో 152 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మిగిలిన 142 స్థానాలకు ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా
శనివారం, ఏప్రిల్ 25, 2026



# రాజకీయాల కోసం అభివృద్ధిని అడ్డుకుంటే ఉపేక్షించం



- పోర్టు రోడ్డులో అభివృద్ధి పనులపై వైసీపీ రాద్ధాంతం సిగ్గుచేటు
- డ్రైనేజీ సమస్య పరిష్కారం లక్ష్యంగా పనిచేస్తుంటే విమర్శలా?
- ఎవరెన్ని కుట్రలు చేసినా బందరుని అభివృద్ధి చేసి చూపిస్తా
- పేర్ని కిట్టుపై మంత్రి కొల్లు రవీంద్ర పరోక్ష విమర్శలు
- మచిలీపట్నం టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి:
రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ జవాబుదారీగా ఉండాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, ప్రతి నియోజకవర్గంలో శాసనసభ్యులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తుల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలిచ్చారు. మచిలీపట్నంలో 409 అర్జీలు వచ్చాయి. శాఖల అధికారులకు పంపించి పరిష్కరించాం. 57 దరఖాస్తులు మాత్రమే పెండింగులో ఉన్నాయి. ముఖ్యంగా పెన్షన్లు, ఉద్యోగాలకు సంబంధించిన దరఖాస్తులు అధికంగా వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మేలో జాబ్ మేళా నిర్వహించేలా సన్నాహాలు చేస్తున్నాం. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ఎంఎస్ఎంఈ, ఫిషరీస్, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం. రిజిస్టర్ చేసుకున్నవారికి ఉద్యోగ అవకాశాలతో పాటు శిక్షణ కూడా అందించేలా చర్యలు తీసుకుంటాం. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రపథంలో నిలపాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుంటే.. కొంత మంది రాజకీయం కోసం ఏదో ఒక రాద్ధాంతం సృష్టించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు. బందరు అభివృద్ధిని అడ్డుకునేందుకు కూడా వెనుకాడకుండా వ్యవహరించడం దుర్మార్గం. పోర్టు రోడ్డులో ప్రధాన సమస్య మురుగు నీరు. అక్కడ గేదెలు ఎక్కువగా తిరుగుతుండడం, మురుగు పొలాల్లోకి వెళ్తుండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ డ్రైనేజీ నీటి సమస్య పరిష్కారం కోసం రూ.50 కోట్ల వ్యయంతో రెండు ఎస్టీబీలు ఏర్పాటు చేస్తున్నాం. బందరు కోట నుండి పోర్టు రోడ్డు వైపు వెళ్లే మురుగు మొత్తాన్ని శుద్ధి చేసేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఎంత పెద్ద వర్షం వచ్చినా మురుగు నీరు బందరులోకి రాకుండా చర్యలు తీసుకుంటే.. బందరు మునిగిపోతోందంటూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారు.

అభివృద్ధి చేయడం చేతకాదు, నిధులు తీసుకురావడం చేతకాదు. ఎవరైనా అభివృద్ధి చేస్తుంటే విమర్శలు చేయడం. ప్రజలకు మంచి చేస్తుంటే అండగా నిలవాల్సింది పోయి దిక్కుమాలిన రాజకీయం చేస్తున్నారు.మా తాత ముత్తాతల నుండి ఉన్న పొలాల కోసం నేడు ముంచేస్తున్నామంటూ సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతున్నారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి రైతులు, ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో బందరు మొత్తం మొక్కలు పెట్టిస్తే.. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మీటింగుల పేరుతో చెట్లు మొత్తం నరికేశారు. రోడ్లు మొత్తం అభివృద్ధి చేస్తున్నాం. కూటమి ప్రభుత్వానికి తెలిసిందంతా అభివృద్ధి చేయడమే. మీలా మాకు అభివృద్ధిని అడ్డుకోవడం, విధ్వంసం సృష్టించడం చేతకాదు. ఎన్ని విమర్శలు చేసినా, అధికారుల్ని బెదిరించినా, కులం పేరుతో కుట్రలకు పాల్పడినా.. మేం అభివృద్ధి వైపే అడుగులేస్తాం. అధికారుల్ని బెదిరించడం, ఆ వీడియోలను సోషల్ మీడియాలో పెట్టి రచ్చ చేయడం తప్ప పేర్ని ముఠా సాధించిందేంటి?డ్రైనేజీని పూర్తి చేస్తాం. రోడ్ల పనులు చేస్తాం. పంచాయతీలకు రోడ్డు సదుపాయాలు కల్పిస్తాం. రూ.20 కోట్లతో బ్రిడ్జి నిర్మాణం చేపడతాం. పోలాటితిప్ప నుండి గరాలదిబ్బ రోడ్డు, నడమేరు-కొందేరు బ్రిడ్జికి రూ.18 కోట్లు మంజూరయ్యాయి. ఆ పనుల్ని కూడా ప్రారంభించుకుంటాం. మా లక్ష్యం బందరు నియోజకవర్గ అభివృద్ధి. ఇప్పటికే బందరులో పేదలకు జీ+3 ఇళ్లు నిర్మించి అందించాం. ప్రతి ఒక్కరికీ సొంతింటి కలను సాకారం చేసి చూపిస్తాం. ఇప్పటికే మచిలీపట్నంలోని శివారు ప్రాంతాలకు కూడా తాగునీరు అందించేలా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశాం. బందరు పోర్టును పూర్తి చేసి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారుస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ , మోటమర్రి బాబాప్రసాద్ , కాగిత వెంకటేశ్వరరావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెల్లో చీకటి రాజ్యం.. లోడ్ రిలీఫ్ పేరుతో విద్యుత్ వివక్ష

### ఎమర్జెన్సీ లోడ్ కటింగ్ కేవలం గ్రామాలకేనా సిటీలకు వర్తించదా



ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో
ఎండలు మండిపోతున్నాయి.. భానుడు సెగలు కక్కుతున్నాడు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటుతున్న తరుణంలో ప్రజలకు ఉపశమనం కలిగించాల్సిన విద్యుత్ శాఖ, పల్లె ప్రజల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తోంది. కృష్ణా జిల్లా మచిలీపట్నం పరిధిలోని రూరల్ ప్రాంతాల్లో అప్రకటిత విద్యుత్ కోతలు ప్రజల సహనాన్ని పరీక్షిస్తున్నాయి. ఈ ఎల్ఆర్ (Load Relief) పేరుతో ప్రతిరోజూ గంటల తరబడి కరెంట్ నిలిపివేస్తూ పల్లెలను చీకట్లోకి నెట్టేస్తున్నారు.వివక్ష ఎందుకు? పల్లె ప్రజలు మనుషులు కాదా?పట్టణాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా సాగుతుంటే, కేవలం పల్లెటూర్లకే ఈ లోడ్ కటింగ్ శాపం ఎందుకు తగులుతోందని గ్రామీణులు నిలదీస్తున్నారు. మచిలీపట్నం రూరల్ కు వస్తే పోతేపల్లి, తాళ్లపాలెం, సిరివెన్నెలపాలెం వంటి గ్రామాల్లో, మరియు బంటుమిల్లి కృత్తివెన్ను వంటి మండలాల్లో కూడా సుమారు రెండు గంటలకు పైగా కరెంట్ తీసేస్తున్నారు. ఎమర్జెన్సీ లోడ్ కటింగ్ అంటే కేవలం పల్లెటూర్లకేనా? సిటీలో ఉండదా? రూరల్ ఏరియాలో నివసించే వారు మనుషులు కాదా? అని స్థానికులు కడుపుమంటతో ప్రశ్నిస్తున్నారు.పనిచేయని సబ్‌స్టేషన్ ఫోన్లు గాలికి దీపంలా ఫిర్యాదులుసమస్య వస్తే చెప్పుకుందామన్నా అటు అధికారులు అందుబాటులో ఉండటం లేదు, ఇటు సబ్‌స్టేషన్ (SS) ఫోన్లు పనిచేయడం లేదు. ఫోన్ చేస్తే బిజీ అని రావడం లేదా స్విచ్ ఆఫ్ అని ఉండటంతో సామాన్య ప్రజలు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి, ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడంపై విద్యుత్ శాఖ తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏదైనా కారణంతో కరెంట్ కోతలు విధించాల్సి వస్తే, అధికారికంగా ప్రజలకు ముందే ఎందుకు తెలియజేయడం లేదు?సమాన పంపిణీ లోడ్ కటింగ్ అవసరమైతే అది అన్ని ప్రాంతాలకు సమానంగా ఉండాలి తప్ప, కేవలం గ్రామాలను మాత్రమే టార్గెట్ చేయడం మానుకోవాలి. సబ్‌స్టేషన్లలో ఫోన్లు పనిచేసేలా చూడాలి మరియు సిబ్బంది ప్రజలకు సమాధానం చెప్పే బాధ్యత తీసుకోవాలి.ఎండ తీవ్రతకు అల్లాడుతున్న వృద్ధులు, చిన్న పిల్లల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పం దించి, పల్లెటూర్లలో ఈ అప్రకటిత విద్యుత్ కోతలకు స్వస్తి పలకాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో గ్రామీణ ప్రజల ఆగ్రహానికి శాఖా పరమైన మూల్యం చెల్లించుకోక తప్పదు.

## నూతన శిల ధ్వజ స్తంభం పునః ప్రతిష్ఠ

### కార్యక్రమంలో పాల్గొన్న పెడన నియోజకవర్గ జనసేన నాయకులు లింగం నాగేశ్వరరావు



ప్రజాభూమి పెడన
గూడూరు మండలం మల్లవోలు శివారు కుమ్మరిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన శిల ధ్వజ స్తంభం పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని వేద పండితులు ఆశీర్వచనాలు అందుకుని అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న పెడన నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగం నాగేశ్వరరావు ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు మల్లావోలు మాజీ సర్పంచ్ కూనపరెడ్డి పెద్దిరాజు మాజీ సర్పంచ్ ప్రత్తిపాటి శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులు మారిశెట్టి రంగ ముంగర హరినాథ్ ఘట్టా నాని మాసంశెట్టి సురేష్ మేడా ధనుంజయరావు , ముంగర వీరబాబు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణ యూనివర్సిటీలో ప్రాంగణ సందడి

### లక్ష్యమే శ్వాసగా... ఉద్యోగమే ధ్యేయంగా క్యాంపస్ డ్రైవ్

### తొలిరోజే 228 మందికి గ్రీన్ సిగ్నల్.. రూ. 3 లక్షల ప్యాకేజీతో ఎంపిక




మచిలీపట్నం /ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణా విశ్వవిద్యాలయం ఉద్యోగాల అడ్డాగా మారింది. ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తూ వర్సిటీలో ప్రాంగణ ఎంపికల కోలా హలం నెలకొంది. శుక్రవారం వర్సిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ మెగా రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను ఉపకులపతి ఆచార్య కె. రాంజీ లాంఛనంగా ప్రారం భించారు.ప్రముఖ కంపెనీల క్యాఈ ఎంపికల్లో దేశీయ, అంతర్జాతీయ దిగ్గజ సంస్థలైన టాటా ఎలక్ట్రానిక్స్, కియా మోటార్స్ సహా 10కి పైగా ప్రముఖ కంపె నీలు పాల్గొన్నాయి. విద్యార్థుల ప్రతిభను పరీక్షిస్తూ ఇంటర్వ్యూలు నిర్వహిం చాయి. 100% ఉపాధి లక్ష్యం ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ప్రతి విద్యా ర్థికీ ఉద్యోగం కల్పించడమే మా సంకల్పం అని వీసీ రాంజీ ఆకాం క్షిం చారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను గౌరవి స్తూ ఈ నెలాఖరులో భారీ ఎత్తున అచీవర్స్ డే నిర్వహిస్తామని ప్రకటించడంతో ప్రాం గణం విద్యార్థుల హర్షధ్వానాలతో మారుమోగింది.తొలిరోజు వివిధ కళాశాలల నుంచి దాదాపు 228 మంది విద్యార్థులు తుది రౌండ్‌కు ఎంపికయ్యారని, వీరికి సగటున రూ. 3 లక్షల వార్షిక ప్యాకేజీ లభించిందని ప్లేస్‌మెంట్ డైరెక్టర్ ఆచార్య వై.కె. సుందర కృష్ణ వెల్లడించారు.విద్యార్థుల నైపుణ్యానికి గుర్తింపు దక్కడం సంతోషకరం. వారి తల్లిదండ్రుల కళ్ళలో ఆనందం చూడటమే మా లక్ష్యం. ఆచార్య కె. రాంజీ, ఉపకులపతి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆచార్య ఎం.వి. బసవేశ్వర రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష, వివిధ విభాగాల అధిపతులు మరియు ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్‌లు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## కుంచె నానిని పరామర్శించిన పులివెందుల మార్కెట్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి
మచిలీపట్నం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కుంచె నానిని పులివెందుల మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ శుక్రవారం పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని స్వగృహంలో కోలుకుంటున్న నానిని ఆయన నివాసంలో కలిసి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అమర్నాథ్ యాదవ్ మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా తమ మధ్య ఉన్న స్నేహబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కుంచె నాని త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించిన ఆయన, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ అభివృద్ధిలో నాని చేసిన కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.తమను పరామర్శించేందుకు పులివెందుల నుండి వచ్చిన అమర్నాథ్ యాదవ్‌కు కుంచె నాని మరియు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో కుంచె నాని, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నాయకులు తోట రాము, వేణు, రాజేష్ మరియు ఇతర అనుచరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ బందరు నిర్మిద్దాం ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేద్దాం

### మున్సిపల్ కమిషనర్ బాపిరాజు




మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి:
ఆరోగ్యవంతమైన సమాజం నిర్మించేందుకు నగర ప్రజలు ముందుకు రావాలని మున్సిపల్ కమిషనర్ బాపిరాజు పిలుపు నిచ్చారు .శుక్రవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 40 మంది స్వచ్ఛ సైనికులు పదవ డివిజన్లో స్వచ్ఛాయుధాలు, చీపుళ్ళు పట్టుకుని వీధులు శుభ్రం చేశారు .నాయర్ బడ్డి సెంటర్లో జిల్లా రెవెన్యూ అధికారి బంగ్లాకు దగ్గరలో ఒక బ్లాక్ స్పాటును గుర్తించారు ఆ బ్లాక్ స్పాట్ లోని ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించారు .అక్కడ ఒక మొక్క నాటేందుకు నిర్ణయం తీసుకున్నారు .మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జి కిషోర్ కార్యదర్శి మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీం బాగ్ , మానవతా సంస్థ ఉపాధ్యక్షుడు సన్ స్టార్ స్కూల్ డైరెక్టర్ బొమ్మిరెడ్డి స్వామి ,సన్ స్టార్ కళాశాల ప్రిన్సిపాల్ ఆదిత్య , మానవతా సంస్థ జిల్లా కో కన్వీనర్ ముదిగొండ శాస్త్రి , మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గ సభ్యుడు వి సుందరరాం, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏవి గోపాలరావు ,కోస్తా మురళీకృష్ణ, బొమ్మిడి శ్రీరాముల లతో పాటు సన్ స్టార్ స్కూల్ అధ్యాపకులు విద్యార్థులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు మున్సిపల్ కమిషనర్ బాపిరాజు ఈ సంద ర్భంగా మీడి యాతో మాట్లాడారు.కలెక్టర్ బాలాజీ పిలుపు మేరకు మచిలీపట్నాన్ని సుందర మచిలీపట్నం గా తీర్చిదిద్దుతున్నామన్నారు ఇందుకు నగర ప్రజలు సహకరించాలన్నారు .ప్లాస్టిక్ వ్యర్థాలు , చెత్త రోడ్డు మీద వేయకుండా పారిశుధ్య కార్మికులు ఇంటికి వచ్చినప్పుడు అందించాలన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ,ఇందుకు ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టామ న్నారు. ఇందుకు స్వచ్ఛ సైనికులు ముందుకు రావాలన్నారు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జి కిషోర్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛత పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకుని వచ్చేందుకు వివిధ వార్డుల్లో పర్యటిస్తున్నా మన్నారు కార్యదర్శి డా హసీంపేట్ మాట్లాడుతూ కాలవల్లో చెత్త వేయకుండా ఉంటే కాలవలు లోని మురుగునీరు సక్రమంగా పారుతుందన్నారు ఉపాధ్యక్షుడు సన్ స్టార్ స్కూల్ విద్యార్థులు తమ ఇళ్ల వద్ద ఉండే ప్రజలను పారిశుధ్య కార్మికుల వచ్చినప్పుడు వారికి చెత్త అందించేందుకు అందించాలని చెబుతున్నా లన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ తో పాటు సన్ స్టార్ స్కూల్ అధ్యాపకులు పాల్గొన్నారు వైట్ బాక్స్ లో మొక్కలు పెంచే కార్యక్రమం చేపడతామన్నారు.

## గ్రామ స్వరాజ్యమే ధ్యేయం.. అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



- స్వర్ణ గ్రామ కార్యాలయంలో ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం
- పాల్గొన్న జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ
- ప్రజల ముంగిటకే పాలన.. అర్జీల తక్షణ పరిష్కారానికి కృషిపెద్ద కానూరు కానూరు పంచాయతీ

కానూరు,ప్రజాభూమి రూరల్
మీణ స్వయం పాలన, అధికార వికేంద్రీకరణ ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని కృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం కానూరు పంచాయతీ పరిధిలోని పెద్ద కానూరు స్వర్ణ గ్రామ కార్యాలయం నందు జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను వివరించారు.చారిత్రక నేపథ్యం - కూటమి ప్రభుత్వం చొరవసమావేశంలో గోపు సత్యనారాయణ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు చారిత్రక దినం 2010 ఏప్రిల్ 24న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ తొలిసారిగా ఈ దినోత్సవాన్ని ప్రారంభించారని, అప్పటి నుండి ఇది గ్రామ స్వరాజ్యానికి ప్రతీకగా నిలిచిందని గుర్తు చేశారు.ప్రభుత్వ గుర్తింపు మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని, ఇది పంచాయతీల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవాన్ని సూచిస్తుందని కొనియా డారు.గ్రామీణ ప్రాంతాల్లో అధికార వికేంద్రీకరణను ప్రోత్సహించడం మరియు పంచాయతీల ప్రాముఖ్యతను చాటిచెప్పడమే ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై తక్షణ స్పందన కేవలం వేడుకలకే పరిమితం కాకుండా, ప్రజల సమస్యలను తెలుసుకోవడంలో గోపు సత్యనారాయణ ముందున్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానికుల నుండి పలు అర్జీలను ఆయన స్వీకరించారు.గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను. అర్జీలను ఎండార్స్ చేసి, వాటిని పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేస్తాను, అని ఆయన హామీ ఇచ్చారు.ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్ , వి.ఆర్.ఓ సుబ్బయ్య దాస్ , పీత రాము, గణపబత్తుల రాము, చిటికినేటి నరసింహారావు, గోకపై విజయ్, బోట్ల రాజేష్‌లతో పాటు అంగన్‌వాడీ సిబ్బంది, విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది, స్వర్ణ గ్రామ సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నగరం నడిబొడ్డున హుండీ దొంగతనం – ప్రజల్లో భయాందోళన



మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి:
మచిలీపట్నం నగరంలో ఆర్.పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జగన్నాథపురం ప్రాంతంలో రాత్రి సమయంలో గుర్తుతెలియని దొంగలు హల్చల్ చేశారు. మంత్రి నివాసానికి సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయంలోని హుండీని దొంగలు చోరీ చేసి పరారయ్యారు. రాత్రి వేళలో పోలీసులు సాధారణ బీట్లు నిర్వహించకపోవడం వల్లే ఈ ఘటన సులభంగా జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నగరం నడిబొడ్డులోనే దేవాలయంలో ఇలాంటి దొంగతనం జరగడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలంలో రాత్రి వేళల్లో ఎక్కువగా దొంగతనాలు జరుగుతున్నాయని, పోలీసులు సాధారణ బీట్ ను పెంచాలని ప్రజలు కోరారు. చిన్న చిన్న దేవాలయాల్లో భద్రతా ఏర్పాట్లు మరింత బలోపేతం చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి దర్యాప్తు ప్రారంభించి, దొంగలను త్వరగా పట్టుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.

## వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చటం ఆదర్శనీయం

### ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

### పులిగడ్డలో ఎంవీ కృష్ణారావు శత జయంతి సందర్భంగా చలివేంద్రం ప్రారంభం



అవనిగడ్డ ప్రజా భూమి ప్రతినిధి
వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చటం ఆదర్శనీయం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డ మండలం పులిగడ్డలో దివిసీమగాంధీ, మానవతావాది, మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలు సందర్భంగా వారి జ్ఞాపకార్థం ప్రయాణికులు, బాటసారుల కోసం మండలి అభిమానులు నూతన చలివేంద్రం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ చలివేంద్రం ప్రారంభించి, తొలిరోజు సందర్భంగా పానకం పంపిణీ చేశారు. సామాజిక సేవా కార్యక్రమాల వైపు యువత ఆసక్తి చూపటం స్ఫూర్తిదాయకం అన్నారు. మండలి రామకోటి పర్యవేక్షణలో నిర్వ హించిన ఈ కార్యక్రమంలో లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గాజుల శంకర రావు, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ ప్రసాద్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జి బండే రాఘవ, మోపిదేవి మండల జనసేన అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, దేవస్థానం డైరెక్టర్ కోసూరు అవినాష్, సీనియర్ నేత మండలి రామ్మోహనరావు, నాయకులు భోగాది రాధాకృష్ణ, చెన్ను బాబు రావు, అద్దంకి మాధవరావు, నాగిడి రాంబాబు, చెన్ను నాగేంద్రరావు, మండలి శేషగిరిరావు, చెన్ను రాంబాబు, మండలి నాగేశ్వరావు, గుంటూరు పెదబాబు, వర్రే శివాజీ, మేరుగు రవీంద్రబాబు, మండలి వెంకటేశ్వరరావు, మండలి సోమ సుందరరావు, చెన్ను శివాజీ, మండలి సత్యనారాయణ, గుంటూరు వినయ్ బాబు, మండలి భావన్నారాయణ, మిట్ట రమేష్, మండలి సురేష్, పడమటి సాంబశివరావు, బడుగు వెంకటేశ్వరరావు, మండలి శ్రీనివాసరావు, నాగిడి సుబ్రమణ్యం, భోగాది నాగమల్లేశ్వరావు, జంగం గ్యాబిరెల్, పారేపల్లి అంకాలరావు, ఆరిగ బసవయ్య, పూషడపు మనోహర్, మండలి శ్రీ బలరాం, దుట్టా గోపీచంద్, మండలి శివప్రసాద్, అర్జా శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరిలో రెండు రోజుల ఫ్యాన్ పార్క్

### జూన్ 5 నుంచి ఆంధ్రా ప్రీమియర్ లీగ్

### రాజ్యసభ సభ్యులు ఎంపీ సానా సతీష్ బాబు






మంగళగిరి ప్రజా భూమి ప్రతినిధి
క్రికెట్ అభిమానులకు ప్రత్యేకంగా మంగళగిరిలో రెండు రోజుల పాటు ఫ్యాన్ పార్క్‌ను నిర్వహిస్తున్నట్లు రాజ్యసభ సభ్యులు ఎంపీ సానా సతీష్ బాబు తెలిపారు. బీసీసీఐ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా మంగళగిరిApiic భవనం దగ్గర్లో ఉన్న ఫ్యాన్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.ఈ ఫ్యాన్ పార్క్‌లో మొత్తం నాలుగు మ్యాచ్‌లను అభిమానులు ఉచితంగా వీక్షించే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు.రేపు దిల్లీ – పంజాబ్, రాజస్థాన్ – హైదరాబాద్ జట్ల మధ్య మ్యాచ్‌లు ప్రదర్శించబడతాయి. ఎల్లుండి గుజరాత్ – చెన్నై, లఖ్‌నవూ – కోల్‌కతా జట్ల మధ్య మ్యాచ్‌లు ప్రసా రం చేయబడతాయని చెప్పారు.స్టేడియంలో ప్రత్యక్షంగా మ్యాచ్ వీక్షిస్తున్న అనుభూతిని ప్రేక్షకు లకు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఫ్యాన్ పార్క్ కార్యక్రమాలు స్టార్ స్పోర్ట్స్‌లో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతాయని తెలిపారు.మంత్రి నారా లోకేష్ చొరవతో ఈ కార్యక్రమం నిర్వహణ సాధ్యమైందని ఎంపీ పేర్కొన్నారు.అలాగే, మంగళగిరి ప్రీమియర్ లీగ్‌లో 120 జట్లు పాల్గొనడం విశేషమని చెప్పారు. క్రీడా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇంకా, మంగళగిరి స్టేడియంలో జూన్ 5 నుంచి ఆంధ్రా ప్రీమియర్ లీగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.మంగళగిరిని అన్ని రకాల క్రీడలకు వినూత్న కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ సానా సతీష్ బాబు స్పష్టం చేశారు.

ప్రజాభూమి



# ఎండ తీవ్రతలో ప్రజలకు ఊరట

## ఏలూరులో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

స్ఫూర్తిదాయకమైన సేవలకు హేలాపురి ప్రజలు ఆదర్శవంతమైన అడుగులు వేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. వేసవి తీవ్రత పెరిగిన నేపథ్యంలో పాదచారులు, వాహనదారుల సౌకర్యార్థం ఏలూరు కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ప్రజలకు స్వయంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తానిచ్చిన పిలుపును అందుకున్న ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో ఆదర్శనీయమని ప్రశంసించారు. ఎండలు మండుతోన్న తరుణంలో మరింత మంది దాతలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలంతా సమిష్టిగా పాటుపడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి సూచించారు. నగర మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న క్రమంలో అందుకు తగ్గట్టుగానే చలివేంద్రాల సంఖ్య కూడా పెరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటీ మేయర్ కర్రి శ్రీనివాసరావు, కార్పొరేషన్ కమిషనర్ ఎ. భానుప్రతాప్, అదనపు కమిషనర్ డి. శ్రీనివాసరావు, టిడిపి నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కో-ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, క్లస్టర్ ఇంచార్జ్ మారం అను,డివిజన్ ఇంచార్జ్ బచ్చు మురళి, డివిజన్ ప్రెసిడెంట్ మోహన్ బోస్లే పాల్గొన్నారు.

### రాష్ట్ర రాజకీయాలలో తిరుగులేని శక్తిగా తెలుగుదేశం పార్టీ.

-ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు.



**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం**

కార్యకర్తల కృషితో రాష్ట్ర రాజకీయాలలో తిరుగులేని శక్తిగా తెలుగుదేశం పార్టీ బలపడిందని పోలవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్, రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని పులిరామన్నగూడెంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ క్యాడర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇప్పటికే తెలుగుదేశం పార్టీ రాజకీయంగా తిరుగులేని శక్తిగా అవతరించిందని అన్నారు. రానున్న కాలంలో పార్టీ కార్యనిర్వాహక జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ జాతీయ పార్టీగా రాణిస్తుందని అన్నారు. పార్టీ ప్రతి విజయ వెనక కార్యకర్తల కృషి, నాయకుల సంకల్పబలం ఉందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో పనిచేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఎండుతున్న గొంతులు.... తాగునీటి కోసం కటకట...



**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

స్థానిక దేవుడు మాన్యం నివాస ప్రాంతంలో తాగునీటి కోసం ప్రజలు గత రెండు రోజులుగా ఎండిన గొంతులతో ఎదురుచూస్తున్నారు. దేవుడు మాన్యంలో సుమారు 200 కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరి తాగునీటి అవసరాలను తీర్చడం కోసం పంచాయితీ దేవుడు మాన్యంలోనే ఒక రక్షిత తాగునీటి పథకం కింద ఓవర్ హెడ్ ట్యాంక్ ను ఏర్పాటు చేసింది. ఈ పథకం కి సంబంధించిన మోటర్ చెడిపోవడంతో గత రెండు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయి, తాగేందుకు కనీసం గుక్కెడు నీళ్లు దొరకక ఈప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూగజీవాలు సైతం తాగేందుకు నీరు దొరకక అల్లాడిపోతున్నాయి. దగ్గరలోనే వ్యవసాయ బోర్లు, తదితరాల ద్వారా అనేక ఇబ్బందులు ఎదుర్కొని తాగునీటిని తెచ్చుకుంటున్నామని ప్రజలు చెబుతున్నారు. రక్షిత మంచినీటి పథకం లో చెడిపోయిన మోటార్ ను బాగు చేయించడంలో పంచాయతీ సిబ్బంది చూపించిన నిర్లక్ష్యమే ఈ పరిస్థితి కారణమని స్థానికులు మండిపడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే తమ సమస్యను పరిష్కరించి, తాగేందుకు గుక్కెడు తాగునీరు ఇప్పించాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ కీలకం

## ఎంపీడీవో ఈ ఎస్ ఎస్. శ్రీనివాసరావు.



**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

గ్రామీణాభివృద్ధికి పంచాయతీరాజ్ వ్యవస్థ ఎంతో కీలకమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఈ ఎస్ ఎస్. శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ 1993లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులోకి వచ్చిన ఏప్రిల్ 24వ తేదీ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను ఆధునికరించి, పటిష్టపరిచిందని అన్నారు. పంచాయితీ రాజ్ శాఖలో చోటుచేసుకున్న అభివృద్ధికర మార్పులు రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ దూరదృష్టి, ఆలోచనలకు ప్రతిరూపమని అన్నారు.పల్లె ప్రగతి దేశానికి పునాది అని, గ్రామపంచాయతీలు సక్రమంగా పనిచేస్తేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు వేగవంతమైన అభివృద్ధిని సాధిస్తాయన్నారు. గ్రామస్థాయిలో పారదర్శకత, బాధ్యతాయుత పాలనతో పంచాయతీలు అభివృద్ధి పథంలో పయనిస్తాయని చెప్పారు. గ్రామ సభలో ప్రజా సమస్యలపై తీర్మానం చేసి, ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని ఎంపీడీవో వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శి, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రతి హాస్టల్, పాఠశాలలో సజెషన్ బాక్సులు ఏర్పాటు చేయాలి



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**

పిల్లలకు తమ సమస్యలను స్వేచ్ఛగా తెలియజేసే అవకాశం కల్పించడానికి, ప్రతి హాస్టల్ మరియు పాఠశాలలో సజెషన్ బాక్సులు ఏర్పాటు చేయాలని, వాటిని నెలవారీగా సంబంధిత అధికారుల సమక్షంలో తెరిచి, పిల్లలు తెలియ జేసిన సమస్యలు/సూచనలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని, బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు వి గాంధీబాబు అధికారులకు సూచించారు. పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరం వద్ద బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు అన్ని లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హాస్టళ్లు మరియు పాఠశాలల్లో చదువుతున్న పిల్లల సమస్యలను తెలుసుకొని, వాటికి సకాలంలో పరిష్కారం చూపుటకు అవసరమైన పలు సూచనలు చేశారు. 1. జిల్లాలోని అన్ని ప్రభుత్వ/సంక్షేమ హాస్టళ్లు మరియు పాఠశాలల్లో సజెషన్ బాక్సులు ఏర్పాటు చేయుట. 2. ప్రతి నెలా సంబంధిత ప్రధానోపాధ్యాయులు మరియు మండల/శాఖాధికారుల సమక్షంలో సజెషన్ బాక్సులను తెరిచి, అందిన సూచనలు/ఫిర్యాదులను నమోదు చేయుట. 3. పిల్లల సమస్యలపై తీసుకున్న చర్యల వివరాలను సంబంధిత శాఖాధికారులు నెలవారీగా సమర్పించుట. 4. అన్ని ప్రభుత్వ శాఖల సమీక్షా సమావేశాల అజెండాలలో "పిల్లల హక్కులు/బాలల సమస్యలు" అంశాన్ని చేర్చి చర్చించుట. 5. విద్య, ఐసిడిఎస్, మహిళా శిశు సంక్షేమ శాఖలు మరియు ఇతర సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ల సమన్వయంతో బాలల హక్కులు రక్షించుటకు కృషిచేయుట వంటి అంశాలను తెలియజేశారు.

# అంగన్వాడి కేంద్రాలు పిల్లలకు పాటల ద్వారా నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్యను అందిస్తాయి




**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం**

అంగన్వాడి కేంద్రాలు 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు పోషకాహారంతో పాటు ఆటలు, పాటల ద్వారా నాణ్యమైన ప్రీ-స్కూల్ విద్యను అందిస్తాయనీ, ఇవి పిల్లల శారీరక, మానసిక వికాసానికి, పాఠశాల సంసిద్ధతకు పునాది వేస్తాయనీ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి వి మల్లిక అన్నారు. కూనవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోగల రేఖపల్లి సెక్టార్ శ్రీరామగిరి అంగన్వాడీ కేంద్రంలో 3, నుండి 6 సంవత్సరాల పిల్లలకు మేధో భాషా గణిత సాంఘిక అభివృద్ధి నీ అంచనా వేయడానికి , తల్లి దండ్రుల సమక్షంలో శుక్రవారం శ్రీరామగిరి అంగన్వాడి కేంద్రంలో ఈ కార్యక్రమంలో పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి మల్లిక, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ ప్రీ-స్కూల్ సంసిద్ధత ఉత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పిల్లల అభివృద్ధిని ఐదు ముఖ్య విభాగాల్లో శారీరక అభివృద్ధి, భావోద్వేగ అభివృద్ధి, సృజనాత్మకత, మేధస్సు అభివృద్ధి, గణిత నైపుణ్యాలుఅంచనా వేయగా, వారు అన్ని విభాగాల్లో మెరుగైన ప్రతిభకనబరిచారని అధికారులు తెలిపారు. పిల్లలు ఫస్ట్ క్లాస్లో చేరడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నారని అభినందించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు పిల్లలకు ఆటలు, పాటల ద్వారా విద్యను సులభంగా నేర్పించిన విధానాన్ని అధికారులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అంగన్వాడి నుంచి సర్టిఫికెట్లు అందజేశారు. అలాగే, పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా తల్లులకు పోషకాహారం మరియు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సి డి పిఓ వి మల్లిక ప్రథమ్ జిల్లా కోఆర్డినేటర్ కోట్ల పవన్ కుమార్, రేఖపల్లి సెక్టార్ సూపర్ వైజర్ జీ.వి పద్మావతి, కూనవరం సూపర్ వైజర్లుఎ నయోమీరాణి, పి వనజాక్షి, అంగన్వాడీ వర్కర్స్ , గ్రామ పెద్దలు గుండెపూడు లక్ష్మణరావు, నల్లరాపూ సత్యనారాయణ, ఆత్మకూరు కాంతారావు మరియు చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిబివిలోని ఇంటర్ కాలేజీలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినినీ సన్మానించిన ఐద్వా సంఘం



**ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.**

మండల కేంద్రమైన రేకపల్లిలో శుక్రవారం మహిళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం ఉత్సాహంగా సాగింది. ఐద్వా సంఘం నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కస్తూరిబాయ్ ఇంటర్ కాలేజీలో ప్రథమ స్థానంలో నిలిచిన సోడి సరితను ఘనంగా సన్మానించారు.కళాశాల స్థాయిలో టాపర్గా నిలిచి గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తెచ్చిన సరితను ఐద్వా ప్రతినిధులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు సరిత కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా ఐద్వా సంఘం అధ్యక్షురాలు కారం లక్ష్మి, కార్యదర్శి రమాదేవి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు కేవలం ఉత్తీర్ణతతో సరిపెట్టుకోకుండా, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని అగ్రశిఖరాలకు చేరుకోవాలనీ, చదువు ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, కష్టపడి చదివి తల్లిదండ్రులకు, చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రస్తుత కాలంలో యువత దారి తప్పకుండా ఉండాలని, ముఖ్యంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుపైనే ఏకాగ్రత పెట్టాలని వారు హితవు పలికారు. కష్టపడే తత్వం ఉంటే గిరిజన ప్రాంత విద్యార్థులు కూడా రాష్ట్ర స్థాయిలో రాణించగలరని సరిత నిరూపించిందనీ మిగిలిన విద్యార్థులు ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధి ఎంపీటీసీ పూనెం ప్రదీప్ కుమార్, మహిళా మండలి సభ్యులు, వెట్టి. లక్ష్మి, సున్నం భద్రమ్మ, కారం చిన్నక్క, సోడి బూబమ్మ , తోడం అమరావతి, పులి భద్రమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కారం సుందరయ్య, స్థానిక మహిళలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆదివాసి రేలా ఉత్సవాలు జయప్రదం చేయండి

-ఆదివాసీ గిరిజన సంఘం



**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

వి ఆర్ పురం మండలంలో ఆదివాసి గిరిజన సంఘం మండల కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు కారం సుందరయ్య వహించగా ఈ సమావేశాన్ని ఉద్దేశించి మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ వచ్చేనెల మే 24, 25, 26వ తేదీన రంపచోడవరం కేంద్రంలో భారీ ఎత్తున జరగబోయే ఆదివాసి రేలా ఉత్సవాలు అత్యధిక ఆదివాసి ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ ఉత్సవాల్లో ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు ఆచారాలు నేటి సమాజానికి కనబడే విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి అని అన్నారు. మే 24న మొదటి రోజు భారీ ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తూ సభ కూడా ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఈ సభకి ఆదివాసి ప్రజానీకం అత్యధికంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము అలాగే రంపచోడవరం కేంద్రంగా ఆదివాసి అమరవీరులు కారం తమన్న దొర కొమరం భీమ్ బిర్సా ముండా విగ్రహాలు ఏర్పాటు చేయాలని అలాగే గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సోయం చిన్న బాబు, ఆసు లక్ష్మయ్య, సోడే మల్లయ్య, కారం చిన్నక్క, సోడే రమాదేవి, వెట్టి లక్ష్మి, నారకొండ కన్నయ్య, ముల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### కొప్పాకలో వేలాంగిణి మాత ఉత్సవాలు

మందిర అభివృద్ధికి ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హామీ

**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**



పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో జరిగి న వేలాంగిణి మాత 13వ వార్షికోత్సవ వేడు కలకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని భక్తు లకు శుభాకాంక్షలు తెలిపారు.మందిర అభి వృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని, భక్తుల సౌకర్యార్థం భారీ షెడ్డును నిర్మించేందుకు త్వరలోనే శంకుస్థాపన చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ పనులు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ సహకారంతో చేపడతామని తెలిపారు.అనంతరం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించా రు. కార్యక్రమంలో సంఘ సభ్యులు, నాయకులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 2028 నాటికి జిల్లాలోని ప్రతి గ్రామాన్ని "హర్ ఘర్ జల్" గ్రామంగా ప్రకటించే దిశగా చర్యలు

- **ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో అధికారులు జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలి..**
- **తాగునీరు కలుషితం కాకుండా అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలి..**
- **జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**



**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

2028 నాటికి జిల్లాలోని ప్రతి గ్రామాన్ని "హర్ ఘర్ జల్" కార్యక్రమం కింద స్వచ్ఛమైన తాగునీరు అందించే లక్ష్యంతో జిల్లాలో చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎం. ఎన్.హరేందిర ప్రసాద్ అధ్యక్షతన జిల్లా నీరు, పారిశుధ్య మిషన్ (డీబ్ల్యూఎస్ఎం) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జల్ జీవన్ మిషన్ అమలు పురోగతిపై జిల్లా కలెక్టర్.. పంచాయతీ, ఇరిగేషన్, వ్యవసాయం, డ్వామా, గ్రౌండ్ వాటర్, ఐసీడీఎస్, డీఆర్డీఏ తదితర శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. జల్ జీవన్ మిషన్ పనులు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, నీటి వనరుల పరిరక్షణ, భూగర్భ జలాల అభివృద్ధి, మంచినీటి ట్యాంకులకు క్లోరినేషన్, పారిశుద్ధ్య పనులకు చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేకంగా చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద శుద్ధమైన తాగునీటిని ప్రతి గ్రామానికి అందించి 2028 నాటికి జిల్లాలోని ప్రతి గ్రామాన్ని "హర్ ఘర్ జల్" గ్రామంగా ప్రకటించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న 3,79,185 గృహాలకు గాని ఇప్పటివరకు 2,96,777 గృహాలకు తాగునీరు అందించడం జరిగిందన్నారు. మిగిలిన పనులను అధికారులు ప్రణాళిక ప్రకారం నిర్దేశించిన గడువులోగ పూర్తి చేయాలన్నారు. తాగునీటి సరఫరా నాణ్యతను కాపాడుతూ, దీర్ఘకాలికంగా సుస్థిర సేవలందించడం ద్వారా గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగు పరచాలన్నారు. జెజెఎం కింద 1007 పనులకు గాను ఇప్పటివరకు 571 పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జెజెఎం పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణయించిన గడువులో పనులను పూర్తి చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

జిల్లాలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకలు అన్నిటినీ నీటితో నింపాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. గ్రామాలలో డయేరియా కేసులు నమోదు కాకుండా, డ్రైనేజీలలో ఉన్న తాగు నీటి సరఫరా పైపు లైన్లు సత్వరమే గుర్తించి వాటిని తక్షణమే తొలగించాలని పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా తాగు నీరు కలుషితం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రస్తుతం 22 ట్యాంకులకు గాను 21 ట్యాంకులు 100 శాతం నీటితో నింపాలని ఆయన తెలిపారు. నిర్మాణం పూర్తి చేసుకొన్న 120 ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను త్వరగా ఉపయోగంలోకి తీసుకొని రావాలని ఆదేశించారు. గ్రామస్థాయిలో నీరు, పారిశుద్ధ్య కమిటీలను తిరిగి పునరుద్ధించి, పనులు సవ్యంగా సాగేలా చూడాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద జిల్లాలో చేపట్టిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. 268 శానిటరీ కాంప్లెక్స్ మంజూరు కాగా ఇప్పటివరకు 234 పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, మరుగుదొడ్ల సదుపాయాలకు సంబంధించి 168 పనులు మంజూరు కాగా ఇప్పటివరకు 153 పనులు పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య వ్యవస్థ మెరుగు పరిచేందుకు క్షేత్రస్థాయిలోని గ్రామీణ నీటి సరఫరా అధికారులు భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ సందర్భంగా తెలిపారు. సమావేశంలో జిల్లా అటవీ అధికారి ఎన్.రామ చంద్రరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎండీ మతిన్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డ్వామా పీడీ ఎన్. మధుసూదన్, వ్యవసాయ శాఖ జేడీ ఎన్.విజయ్ కుమార్, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, డీఆర్డీఏ, ఐసీడీఎస్ పీడీలు జి.శ్రీనివాసు, సీహెచ్. లక్ష్మి, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ పి.తిమ్మప్ప డీటీడబ్ల్యూవో, ఆర్డబ్ల్యూఎస్ డీఈ ఏఈలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిగా చదువుకోవాలని ఉపాధ్యాయుడు చెబితే దాడికి పాల్పడతాడా !

## ఉపాధ్యాయ వృత్తి చేయడానికి భయపడుతున్న ఉపాధ్యాయులు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

సమాజం లో విద్య బుద్ధులు నేర్పి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే గురువే దైవంగా భావిస్తుంటారు. అలాంటి గురువు అనే పదానికే విలువ లేకుండా సభ్య సమాజం తలదించుకునేలా చేశాడు పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలంలోని లంకలకోడేరు హైస్కూల్లో ఓ పూర్వ విద్యార్థి. సక్రమంగా చదివి బుద్ధిగా నడుచుకుని చదువులో పైకి రావాలి అని ఆ విద్యార్థికి చెప్పడమే ఆ విద్యార్థి గురువు చేసిన తప్పు అయిపోయింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. లంకల కోడేరు హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న కుక్కల వెంకట రాజా సురేష్ అనే ఉపాధ్యాయుడు ఇదే హైస్కూల్లో గతంలో చదువుకున్న ఓ మైనర్ విద్యార్థి కి బాగా చదువు కోవాలని మంచి మార్కులతో పైకి రావాలని చెప్పారు. ఈ విధమైన విద్యాబుద్ధులు చెప్పడమే గురువుకు శాపంగా మారింది. ఆ విధం గా గతంలో చెప్పడం తప్పు గా అర్థం చేసుకుని కక్ష పెట్టుకున్నాడో ఏమో కానీ గురువు సురేష్ విధులు నిర్వహించుకుని ఇంటికి వెళ్తుండగా దారి కాచి దాడి చేయడం, ఆ ఉపాధ్యాయుడికి తల పగిలి రక్తశిక్త మయ్యి ఏడు కుట్లు పడడం జరిగిపోయింది.

**ఉపాధ్యాయ వృత్తి చేయడానికి**



భయపడుతున్న ఉపాధ్యాయులు

పశ్చిమగోదావరి జిల్లా లంకల కోడేరు హైస్కూల్ పూర్వపు విద్యార్థి, అలాగే అంతకుముందు కర్నూలు జిల్లాలో పదవ తరగతి విద్యార్థి ఉపాధ్యాయులపై దాడులు దిగడం పట్ల ఉపాధ్యాయు వర్గాల్లో ఆందోళన నెలకొంది. వృత్తిలో ఎప్పుడు ఏమి ఇబ్బందులు వస్తాయో అని భయభ్రాంతులకు గురవుతున్నట్లు తెలుస్తోంది. విద్య బుద్ధులు నేర్చుకోమని మంచిగా చెప్పిన చెడుగా విద్యార్థులు అర్థం చేసుకోవడం దురదృష్టకరమని పలువురు ఉపాధ్యాయులు సైతం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెడు వ్యసనాలు బారిన పడటం మంచి పద్ధతి కాదని, బుద్ధిగా చదువుకోవాలని చెప్పలేని పరిస్థితిలో ఉన్నామని మరికొందరు ఉపాధ్యాయులు వ్యాఖ్యానిస్తున్నారు. మీడియా కూడా అతిగా ఇలాంటి దాడుల విషయాన్ని చూపించడం వల్ల విద్యార్థులు మరింతమంది ఆ దిశగా వెళున్నారంటున్నారు. ఉపాధ్యాయుల రక్షణకు ప్రత్యేక చట్టాలు ప్రభుత్వం తీసుకురావాలని కూడా ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## నవోదయం 2.0 కింద నాటు సారా పై దాడులు - ఒకరు అరెస్ట్



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

ఉన్నతాధికారుల ఆదేశాలతో నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో "నవోదయం 2.0" కార్యక్రమం కింద ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పామర్తి సతీష్ బాబు ను అదుపులోకి తీసుకుని 4 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తులో చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన భూక్యా శివ సారా సరఫరా చేస్తున్నట్లు గుర్తించి అతనిపై కూడా కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎ. మస్తానయ్య తెలిపారు.

## పాత నేరస్తులపై బైండ్ ఓవర్



ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నవోదయం-2.0 కార్యక్రమంలో భాగంగా 8 మంది పాత ఎక్సైజ్ నేరస్తులను నూజివీడు తహసిల్దార్ ఎదుట హాజరు పరచి బైండ్ ఓవర్ చేశారు. ఒక సంవత్సరం పాటు నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.1 లక్ష జరిమానా విధించి ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తామని తహసిల్దార్ హెచ్చరించారు. ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాల్లో బెల్ట్ షాపులు నిర్వహించే వారు, నాటు సారా తయారీ, విక్రయం చేసే వారు, బెల్లం సరఫరాదారులు, బెల్లపు ఊట ఉన్న భూయజమానులపై కూడా కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

## ఉప్పలగుప్తంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలంలో టి.చల్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 33/11 కేవీ బే మెయింటెనెన్స్ ,మరియు 11 కేవీ ఫీడర్స్ లైన్స్ ట్రీ ట్రీమ్మింగ్ జరుగుతుందని మండలంలోని టి.చల్లపల్లి, గోప వరం, సరిపల్లి,ఎస్. యానం, వాసాలతిప్ప, నక్కరామే శ్వరం, గ్రామాలకు శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే రాంబాబు తెలిపారు.

## మంత్రి నిమ్మల కుమార్తె శ్రీజ, అల్లుడు పవన్‌ల పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు.

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ, అల్లుడు పవన్ ల పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పాలకొల్లులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నా క్యాంటీన్, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో మొబైల్ అన్న క్యాంటీన్లో వద్ద ఉచిత భోజనాలు ఏర్పాటు చేశారు. ఆసుపత్రి వద్ద జరిగిన వేడుకల్లో మంత్రి కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీజ, పవన్ దంపతులు కేక్ కోసి అందరికీ పంచారు. పేదలు మహిళలకు దుప్పట్లు చీరలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మ



ల కుమార్తె అల్లుడులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లలో ఐదు రూపాయలకే పేదవాడి కడుపు నింపే మానవత్వ కార్యక్రమం అమలు చేస్తున్నారన్నారు. అంతేకాకుండా పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రోగులకు ఆసరాగా వచ్చే కుటుంబ సభ్యులకు మొబైల్ అన్నా క్యాంటీన్ ద్వారా ఉచిత భోజనాలు అందిస్తున్నామని, నేటికీ 1947 రోజులుగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్ ,కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వర రావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పాముల రజనీ కుమార్, మామిడిశెట్టి పెద్ది రాజు, ఉన్నమట్ల కబర్ధి, బొప్పన హరికిషోర్ , రావూరి వెంకట అప్పారావు, పీతల శ్రీనివాస్,, పాలవలస తులసీరావ్, చిలిమిల్లి గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆసుపత్రి బాలల చికిత్స కేంద్రం తనిఖీ

## డాక్టర్ల గైర్హాజరపై న్యాయ సేవాధికార సంస్థ ఆందోళన

ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ ఈరోజు ఏలూరులోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్ మాట్లాడుతూ ఈ చికిత్స కేంద్రం పనితీరును పరిశీలించడానికి రావడం జరిగిందని అలాగే అక్కడ ఉన్న తల్లిదండ్రులతో మాట్లాడటం జరిగిందని చికిత్స కేంద్రంలో అందిస్తున్న సౌకర్యాల పైన అడిగి తెలుసుకోవడం జరిగిందని సూచించారు తదనంతరం ప్రసూతి మరియు పిల్లల వార్డులను పరిశీలించడం జరిగిందని, తనిఖీ చేసే సమయంలో డాక్టర్లు ఎవరు



అందుబాటులో లేరని, నర్సింగ్ విభాగం వారు మాత్రం అందుబాటులో ఉన్నారని, ఆసుపత్రి ప్రాంగణాన్ని మరింత పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పత్రికాముఖంగా సూచించారు.

# రామచంద్రపురం నియోజకవర్గంలో మంత్రి సుభాష్ సుడిగాలి పర్యటన

## రూ.5.60 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి సుభాష్ శ్రీకారం.







ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు

రామచంద్రపురం నియోజకవర్గంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సుడిగాలి పర్యటన నిర్వహించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం రూ.5 కోట్ల 60 లక్షల విలువైన పలు పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. ఈమేరకు కాజులూరు మండలం మంజేరు నుండి శలపాక గ్రామం వరకు రూ.3 కోట్ల 10 లక్షల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు కం బ్రిడ్జి పనులకు మంత్రి సుభాష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల యశ్వంత్ రాయ్, కూటమి పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

**పారిశుద్ధ్య సాధనాల పంపిణీ.**

అనంతరం కాజులూరు మండల ప్రజా పరిషత్ అధికారి కార్యాలయంలో రూ.2.7 లక్షల వ్యయంతో 5 గ్రామాలకు చెందిన 9 పారిశుద్ధ్య తోపుడుబండ్లను మంత్రి సుభాష్ పంపిణీ చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు.అలాగే మండల పరిధిలో కుయ్యేరు గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ రహదారి గ్రామ ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు,కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు చేరువగా న్యాయ సేవలు

ప్రజాభూమి ప్రతినిధి-కడప

మొబైల్ న్యాయసేవాల వాహనాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప మాట్లాడుతూ గ్రామీణ, మారుమూల ప్రాంత ప్రజలకు న్యాయ సహాయం అందించేందుకు ఈ వాహనం ఉపయోగపడనుంది. అణగారిన వర్గాల గడప వరకు న్యాయ సేవలు తీసుకెళ్లాలన్నారు. ఉచిత న్యాయసహాయం, న్యాయ అవగాహన కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన, చట్టపరమైన మార్గదర్శనం వంటి సేవలు ఇందులో అందించనున్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ



ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు న్యాయం మరింత చేరువ చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రజల్లో చైతన్యం కలిగించే సాధనంగా ఈ వాహనం ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కడప హెడ్ క్వాటర్ లో ఉండే అడిషనల్ డిస్ట్రిక్ట్ న్యాయమూర్తులు, సీనియర్ న్యాయమూర్తులు, జూనియర్ న్యాయమూర్తులు, డి.ఎల్.యస్.ఎ సిబ్బంది, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులు, పానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డీజిల్ కొరత -ఆక్వారైతులు గగ్గోలు.

- ఆక్సిజన్ అందక చనిపోతున్న రొయ్యలు.
- లబోదిభోమంటున్న ఆక్వా రైతులు.
- అధికారులు మాటలు ప్రకటనలకే పరిమితం
- కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆరోపణలు.

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.

యుద్ధం కారణంగా గ్యాస్, ఆయిల్, కొరత ఏర్పడినప్పటికీ అధికారులైతే మాత్రం అదేమీ లేదు గ్యాస్, ఆయిల్ పుష్కలంగా ఉందని చెప్పడం ప్రకటనలకే పరిమితం కావడంతో తాజాగా డీజిల్ కొరత రామచంద్రపురం నియోజకవర్గానికి తాకింది. దీంతో ఆక్వా రైతులు పెట్రోల్ బంకులు దగ్గర గంటలకొద్దీ పడిగాపులు పడుతున్నా డీజిల్ కొరత కారణంగా ఫలితం లేకపోతుంది. డీజిల్ కొరత కారణంగా ఆక్వా చెరువుల్లో రొయ్యలకు సమయానికి ఆక్సిజన్ అందక చనిపోతున్నట్లు కాజులూరు మండలానికి చెందిన పలువురు పేర్కొన్నారు. కాజులూరు మండలంలో పెట్రోల్ బంకుల్లో డీజిల్ ,పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టించి బంకు యజమానులు అదనపు ధరలకు విక్రయిస్తున్నారని కొనుగోలుదారులు గగ్గోలు పెడుతూ ఆరోపిస్తున్నారు.దీనిపై అధికారులు స్పందన కరువైంది ఆక్వా రైతులక సమయానికి కరెంటు రాక జనరేటర్కు డీజీలు లేక ఆక్వా రైతు అల్లల్లాడిపోతున్నాడు . లక్షలాది రూపాయలు ఖర్చులు పెట్టి ఆక్వా సాగు చేస్తున్న రైతులు కథలు కన్నీటి పర్యంతం అవుతున్నాయి . దీనికి తోడు మండలంలో పలుచోట్ల గురువారం రాత్రి సుమారు ఐదు గంటలపాటు కరెంటు కోత ఏర్పడడంతో ఆక్వారైతంగానికి పుండు మీద కారం చల్లినట్లుగా అనిపించింది వరి కోతలు ముమ్మురంగా జరుగుతున్న సమయంలో వరి కోత







యంత్రాలకు సైతం డీజిల్ కొరత కారణంగా పలుచోట్ల వరి కోతలకు అంతరాయం ఏర్పడుతుంది. బంకుల్లో గంటలు తరబడి నిరీక్షించిన అరకొరగా ఇస్తూ మమా అనిపించడంతో రైతుల ఆందోళన గురవుతున్నారు.

ఇలా అయితే రాను రాను మరింత కొరత ఏర్పడి ఆక్వారైతానికి రైతాంగానికి భారీ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పలురు రైతులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. రైతులు పెట్రోల్ బంకుల దగ్గర ట ట్రాక్టర్లు, వివిధ రకాల వాహనాలు టిన్నెలతో బారులు తీరి డీజిల్ కోసం అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం వరి కోతలు కారణంగా ప్రభావం రైతాంగంపై పడుతుంది. అయితే పలుచోట్ల బంకుల్లో పెట్రోల్ డీజిల్ కృత్రిమ కొరత సృష్టించిన వాదంతులపై అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో రైతాంగానికి డీజిల్ కొరత లేకుండా చూడాలని ఆక్వారైతంగ, రైతులు, వాహనదారులు, కోరుతున్నారు.

## ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని సంతకాల సేకరణకు నిర్ణయం

-తదుపరి ఆయకట్టు రైతులతో చలో విజయవాడ.



ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

ఉభయ రాష్ట్రాల్లో 16 వేల ఎకరాలకు సాగునీరు అందించే పెద్ద వాగు ప్రాజెక్టు పునర్ నిర్మాణం పై ప్రభుత్వాల నిర్లక్ష్యం వీడాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్" ప్రజాపంథా" ఆధ్వర్యంలో రైతాంగంతో సంతకాల సేకరణకు నిర్ణయించారు. మండలంలోని అల్లూరు నగర్ లో కట్నం వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేచ్చేల రంగారెడ్డి మాట్లాడుతూ, పెద్దవాగు ప్రాజెక్టు తెగిపోయి మూడు సంవత్సరాలు కావస్తున్న ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని, దానితో ఆయకట్టు పరిధిలోని సుమారు 50 గ్రామాలకు చెందిన రైతుల పరిస్థితి దుర్భలంగా మారిందన్నారు. ప్రాజెక్టు పునర్నిర్మాణం చేపట్టాలని తమ పార్టీ ఇప్పటికే ఎన్నో రకాల పోరాటాలు చేసిందని ఎందరో ప్రజాప్రతినిధులను, అధికారులను కలవడం జరిగిందని గుర్తు చేశారు. అయినప్పటికీ ఏ ఒక్కరిలో స్పందన అనేది కరువైందని ఆరోపించారు. త్వరలో 50 గ్రామాల రైతులతో సంతకాలు సేకరించి, చలో విజయవాడ కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు రైతాంగ శ్రేయోభిలాషులు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె గౌస్, నాయకులు సిరికొండ రామారావు, గడ్డల ముత్యాలరావు, చిలుకూరి లక్ష్మయ్య, రాము, యశోద, రత్నకుమారి, కామేశ్వరి తదితరులంతా ఉన్నారు.

### అన్నవరం దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యురాలిగా

## గోడేటి భగవత్ కుమారి ప్రమాణ స్వీకారం



ప్రజాభూమి ప్రతినిధి-ఏటపాక

ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానానికి సంబంధించి నూతన ట్రస్ట్ బోర్డు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన యటపాక తెలుగుదేశం పార్టీ నాయకులు.కాకినాడ జిల్లా అన్నవరం లోని శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం కమిటీ ప్రమాణ స్వీకారమహోత్సవలో యటపాక మండలానికి చెందిన గోడేటి భగవత్ కుమారి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులుగా ఎన్నికైనందున ఆమె ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మువ్వ శ్రీనివాస్ , వైస్ యమ్ పి పి దొంతు మంగేశ్వర రావు మాజీ ఎంపీటీసీ సూర్యనారాయణ చౌదరి , మాజీ వైస్ ఎంపిపి రావి మాధవ రావు , మాజీ జడ్.పి.టి.సి గోడేటి రవి , పెనుబల్లి సాయిబాబు , ఐటీడీపీ చాంపియన్ బాచినేని శ్రీకాంత్ , మాజీసర్పంచ్ కారంవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఆగిరిపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం గ్రామ సభలు నిర్వహించినట్లు ఎంపీడీవో అబ్దుల్ సలాం తెలిపారు. ఈ సందర్భంగా పోతవరపాడు, చిన్నాగిరిపల్లి గ్రామ సభలో పాల్గొన్న ఆయన మే 1 నుండి 30 వరకు జరగనున్న జనగణన (సెన్సెస్) కార్యక్రమంపై వివరించి, సెల్ఫ్ ఎన్రోల్మెంట్ విధానం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే తడి చెత్త, పొడి చెత్తలను వేరు చేసి వాహనాలకు అందజేయాలని సూచిస్తూ పరిశుభ్రతపై దృష్టి సారించాలని చెప్పారు. గ్రామాలకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే గ్రామ సభలలోనే తెలియజేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని సెన్సెస్, స్వీయ నమోదు, చెత్త నిర్వహణ వంటి అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకుని అవగాహన పొందారు.


## ఉప్పలగుప్తంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం మండలంలో టి.చల్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో 33/11 కేవీ బే మెయింటెనెన్స్ ,మరియు 11 కేవీ ఫీడర్స్ లైన్స్ ట్రీ ట్రీమ్మింగ్ జరుగుతుందని మండలంలోని టి.చల్లపల్లి, గోప వరం, సరిపల్లి,ఎస్.యానం, వాసాలతిప్ప, నక్కరామే శ్వరం, గ్రామాలకు శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందని విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించవలసిందిగా అమలాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే రాంబాబు తెలిపారు.


## ఎస్సీ ఎమ్మెల్యేలు నియోజకవర్గానికి కీలుబొమ్మలేనా?

ప్రజా భూమి ప్రతినిధి- సత్యవేడు.





ఎస్సీ ఎమ్మెల్యేలను చిన్న చూపు చూస్తున్నారని సత్యవేడు, జీడి నెల్లూరు ఎమ్మెల్యేలు ఆదిమూలం,థామస్ అసంతృప్తి వ్యక్తం చేశారు అధికారులు ఫోటో కాల్ పాటించలేదని దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని ఆదిమూలం వాపోయారు. ఖర్చు పెట్టడానికి, గెలిపించడానికి తనను వాడుకుంటున్నారని థామస్ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఎస్సీ కాంసెన్సీ లో ఎమ్మెల్యే అధికారం కేవలం మాటలకే పరిమితమా అని తెలియజేశారు.

# జగనన్న సామాజిక విప్లవంలో బీసీల వెలుగు బాట!

## ఏప్రిల్ 26న అనంతపురంలో కూటమి దగా పై గళం ఎత్తు తున్న బీసీలు!



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

స్వాతంత్ర్యానంతరం బీసీ సాధికార ముసుగులో మనకు మోసం జరిగిందనీ బెస్త కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కెవి రమణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కె వి రమణ తన కార్యాలయంలో మాట్లాడుతూ నిజాలు చెప్పకపోతే అబద్ధమే రాజ్యమేలుతుందన్నారు. 2019-24 జగన్ పాలనలో బీసీలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా ఇతర అభివృద్ధి చెందిన కులాలకు దీటుగా అభివృద్ధి పరిచి సమసమాజ స్థాపన వైపు నడిచిందన్నారు. బీసీ కమిషన్ ఏర్పాటు చేసి, పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టే సాహసం చేశారన్నారు. కుల గణన చేపట్టి అన్ని కులాలకు సమాన రాజకీయ, ఆర్థిక అవకాశాల కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. బీసీలు అంటే శ్రమజీవులని, వెనుకబడిన వర్గాలు కాదని సమాజానికి వెన్నెముక లాంటి వాళ్ళని మొట్టమొదట చెప్పిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. అందులో భాగమే 136 బీసీ కులాలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం, వారికి రాజకీయ గుర్తింపునివ్వడం అన్నారు. బీసీలు వెనుకబడిన వారు అనే బిళ్ళను మెడకు వేలాడదీసి, తాటాకు పట్టను మొలకు కట్టి, పెత్తందారుల ఇండ్లకు కాపలా కుక్కలా కట్టిపడేసింది ఎవరు? మండే ఎండలో అలసిపోయిన కన్నులు కురిపించిన కన్నీటి చినుకులతో తడిసిన బీసీల శరీర మైదానంలో పండిన గాదుల కొలది పంట సిరులను దాచుకొని, ఎంగిలి మెతుకులతో కడుపు నింపుకోమని, చిరిగిన విస్తరాకులను బీసీల ముఖంపై విసిరేసింది ఎవరు? నిరంతరం పల్లకీ మోతలతో ఎరుపెక్కిన భుజాలపై రక్తపు కొడవళ్లు మొలచి, తరాల వేదన సాక్షిగా నశించిన ఓర్పు ధనుస్సుగా మారి బాణాలను సంధించడానికి సిద్ధమైంది బీసీ సమాజం అని అన్నారు. చేయని నేరానికి శిక్షను అనుభవిస్తున్న ఖైదీలుగా కనుచూపు మేరలో భవిష్యత్తు కానరాక పిడికెడు ఆలంబన కోసం ఎదురుచూస్తున్న బీసీలకు జగన్ అనే ఒక సామాజిక ఉద్యమకారుడు కంటపడ్డాడు. 78 సంవత్సరముల స్వతంత్ర భారతదేశంలో మనల్ని మనమే పరిపాలించు కుంటున్నా, మన చట్టాల్ని మనమే అమలు జరుపుకుంటున్నా, బీసీలను మాత్రం రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా, పెత్తందారులు తమ జీతగాళ్లుగా చూశారేగాని వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కోసం కృషి చేయలేకపోయారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయంగా తనకు ఎన్ని ఒత్తిళ్లు ఉన్నా లెక్కచేయకుండా బీసీల కోసమే తాను పుట్టినట్లు, తన మంత్రివర్గం మొదలుకొని, పంచాయితీ వార్డు మెంబర్ వరకు పార్టీ పదవులలో, గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బీసీలను ముందువరుసలో నిలబెట్టిన ఘనుడు అన్నారు. వారి ఆత్మ గౌరవాన్ని పెంచాడు, సమాజంలో ఏ బీసీలు అయితే శ్రమ శక్తిగా ఉన్నారో వారు బలంగా ఉండాలని తపన పడ్డాడు. సమాజంలో 80 శాతంగా ఉన్న బహుజనులు అన్నిరంగాలలో ఎదగాలని అప్పుడే సమాజం ఆరోగ్యంగా ఉం టుందని, వారు చదువు కుంటేనే సమాజం వేగంగా ముందుకు కదులుతుందని నమ్మి, బూజు పట్టిన విద్యారంగాన్ని ప్రక్షాళన చేసి ఉచిత విద్యను అందించాడు. శ్రమజీవులైన బీసీల చేతిలో భూమి ఉంటేనే దున్నే వానికే భూమి దక్కుతుందని భూ సంస్కరణలు తీసుకొచ్చాడు. కూడు, గూడు, గుడ్డ, బిచ్చ కాదు, హక్కు అని నినదించాడు. ప్రభుత్వ పథకాల కోసం బీసీలు పెత్తందారుల ఇళ్ల వద్దకు వెళ్లకూడదని వాలంటీర్ వ్యవస్థ ద్వారా బీసీల ఇళ్ల వద్దకే సంక్షేమాన్ని చేర్చాడు. ఒక్కసారి ముఖ్యమంత్రి అయితేనే బీసీలకు ఇంత చేసిన జగన్, రెండవసారి ముఖ్యమంత్రి అయి ఉంటే బీసీల భవిష్యత్తు ఎలా ఉండేదో ఊహించుకోగలం. పెత్తందారులు కులాలకు అతీతంగా ఐక్యమై కచ్చిగా ఓడించినారు. ఇది జగన్ ఓటమి కాదు, బీసీల ఓటమి, బహుజనుల ఓటమి, అందుకే రాబోయే కాలంలో బీసీ లందరం కులాలకు, పార్టీలకు అతీతంగా ఐక్యమై సామాజిక విప్లవంకోసం జగన్ అనే సామాజిక విప్లవకారుని గెలిపించు కుందామని ప్రతిజ్ఞ చేద్దాం అని అన్నారు.

## పోలీసుల్లో క్రమశిక్షణను పెంపొందించడం... విధి నిర్వహణలో మరింత సమర్థతను తీసుకురావడానికి పరేడ్ ప్రాక్టీస్

**- పరేడ్ ను పర్యవేక్షించిన అనంతపురం ఏ.ఆర్ అదనపు ఎస్పీ**



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ విభాగంలో శుక్రవారం స్టాఫ్ పరేడ్ పురస్కరించుకుని స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో ఏ.ఆర్ సిబ్బందికి సెరిమోనియల్ పరేడ్ ప్రాక్టీస్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి. జగదీష్, ఆదేశాల మేరకు... ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పరేడ్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏఆర్ సిబ్బంది శ్రద్ధగా పాల్గొని పరేడ్ విధానాలు, క్రమశిక్షణ, అడుగుల సరలీ, ఆదేశాలకు అనుగుణంగా కదలికలను సాధన చేశారు. అలాగే పోలీస్ జాగిలాల విన్యాసాలకు సంబంధించి ప్రత్యేక సాధన కూడా నిర్వహించారు. ఈ ప్రాక్టీస్ ద్వారా సిబ్బందిలో శారీరక దృఢత్వం, సమన్వయం సేవా నైపుణ్యాలు మరింత మెరుగుపడతాయని, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ భాష తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సెలవు రోజుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించే విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**-విన్నవించిన పిడిఎస్ యూ**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సెలవు రోజులలో సెలవు ఇవ్వకుండా ప్రచారాలు, అడ్మిషన్ల క్యాంపియన్ నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎంఇఓ గంగప్పకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 24వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు వేసవి సెలవులను ప్రకటించినట్లు తెలిపారు. ఈ సెలవు రోజులలో కార్పొరేటర్, ప్రైవేట్ విద్యా సంస్థలు ఎలాంటి తరగతులు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతోపాటు గతంలో కార్పొరేట్ విద్యాసంస్థలలో 9వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ 10వ తరగతి సిలబస్ ను బోధిస్తున్నారని పేర్కొన్నారు. కొన్ని పాఠశాలల్లో సమ్మర్ క్యాంప్, సమ్మర్ స్పెషల్ క్లాస్ పేరుతో కూడా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులు మానసిక ఆవేదనకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రకంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనికి తోడు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వకుండా ప్రచారాలులు, అడ్మిషన్లు చేయాలని ఒత్తిడి చేస్తూ ప్రతిరోజూ అడ్మిషన్ల క్యాంపియన్ నిర్వహణ చేయాలని, లేదంటే జీతాలు ఇవ్వమని ఉపాధ్యాయులను ఒత్తిడి చేసి ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు చేస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలను పరిశీలన చేసి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా ప్రచారాలు, అడ్మిషన్లు నిర్వహిస్తున్న విద్యాసంస్థల యాజమాన్యాలపైనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అలాంటి విద్యాసంస్థల ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మహేష్, నాగేంద్ర, అనిల్, నజీర్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎం మీట్ అప్ విజయవంతం

**-సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం**



ప్రజాభూమి, హిందూపురం టౌన్

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్.టి.ఐ.హెచ్.), అనం తపురం స్పోక్ ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కోసం శుక్రవారం ఎంఎస్ఎంఈ మీట్ అప్ కార్యక్రమం విప్రో కార్యాలయంలో విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వ్యాపారవేత్తలు, స్టార్టప్‌లు, పరిశ్రమ ప్రతినిధుల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ డాక్టర్ ఆర్. హఫీజ్ భాషా, డిఐసి అసిస్టెంట్ డైరెక్టర్ సంజీవ రాజు, ఎపిఐఐసి మేనేజర్ రవి తేజ, డి.ఆర్.డి.ఎ. ఏపిఎం సుదర్శన్ రాజు, ఐలా అధ్యక్షులు ఎంవిఎస మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న వారు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు ఎంఎస్ఎంఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు. అలాగే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ యొక్క ప్రత్యేకత, ఈ సంస్థ అందిస్తున్న సేవలు, స్టార్టప్‌లకు అందించే మద్దతు, ఇన్నోవేషన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్రోత్సాహంపై పాల్గొన్న వారికి అవగాహన కల్పించారు. "వన్ ఫ్యామిలీ -- వన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్" సంకల్పానికి అనుగుణంగా, ప్రతి కుటుంబంలో ఒక ఉపాధి వనరును సృష్టించే దిశగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం కూడా ఆ లక్ష్యాల సాధనలో భాగంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ మీట్ అప్ ద్వారా ఎంఎస్ఎంఈ రంగానికి కొత్త ఉత్సాహం లభించడంతో పాటు, వ్యాపార అభివృద్ధికి దోహదపడే వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## నేడు ఎస్.యు.సి.ఐ బహిరంగ సభ

**-విజయవంతానికి నాయకుల పిలుపు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్

సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్ట్) పార్టీ బహిరంగ సభ శనివారం నిర్వహిస్తున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా కమిటీ సభ్యులు మల్లిక్ దత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శిబ్దాస్ ఘోష్ ఆలోచనలతో ఉన్నత నీతి నైతిక విలువల ఆధారంగా, ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ, సమాజ మార్పుకోసం పోరాడుతున్న సోషలిస్ట్ యూనిటీ సెంటర్ ఆఫ్ ఇండియా (కమ్యూనిస్టు) పార్టీ 78 వ వార్షికోత్సవ దినోత్సవ సందర్భంగా శనివారం ఉదయం 11 గంటల నుండి హిందూపురంలోని బాలాజీ థియేటర్ రోడ్డులో ఉన్న ఎస్ ఎస్ వి సూర్యవంశ ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కే.ఉమ ముఖ్య ఉపన్యాసకులుగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ బి.ఎస్. అమర్ నాథ్ ఉపన్యాసకులుగా హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సభలో చర్చించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అంకిత భావంతో విధులు నిర్వర్తించండి..

## -ఐసిడిఎస్ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ఐసిడిఎస్ లో విధులు నిర్వర్తించండి. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో అంకితభావంతో శాఖాపరమైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో ఐసిడిఎస్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా వైద్యుల ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించిన అనంతరం స్టంటింగ్ సమస్య ఉన్న ప్రతి పిల్లవాడిని ఎన్ ఆర్ సి కు తప్పనిసరిగా సిఫారసు చేయాలని ఆదేశించారు. ఐసిడిఎస్ ద్వారా అమలవుతున్న అన్ని పథకాలను సమర్థవంతంగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఎన్ ఆర్‌సికి సిఫార్సు చేసిన పిల్లలు తప్పనిసరిగా అక్కడ ఉండే విధంగా చూడాల్సిన బాధ్యత సి డి పిఓ మరియు సూపర్వైజర్లపై ఉంటుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే పోషన్ ట్రాకర్ మరియు గ్రోత్ మానిటరింగ్ కు సంబంధించిన డేటాను 100% పూర్తి చేయాలని ఎక్కడ కూడా లోటుపాట్లు లేకుండా ఖచ్చితమైన డేటాను ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైతే అంగన్వాడీ వర్కర్లకు సెక్టార్ సమావేశాల్లో ప్రత్యేక సమయం కేటాయించాలని ఆదేశించారు. ప్రతినెలా లాగానే వచ్చే నెలలో కూడా సెంటర్ లను రాండంగా సందర్శించాలని ఆ సందర్భంగా సూపర్వైజర్లు, సిడిపివోలు పిల్లల బరువులను కొలిచి సంబంధిత రిపోర్టులను అదే రోజున సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. తాను కూడా క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని పిల్లల బరువు విషయంలో ఆ జాగ్రత్తలు చేసినట్లు రుజువైతే అట్టివారిపై కఠిన చర్యలు తెప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అంగన్వాడీ వర్కర్లు సూపర్వైజర్లు సమన్వయంతో సేవలంతో సేవలందించాలన్నారు. ప్రస్తుతం ఇంటికి పంపిణీ చేసే ధాన్యాల సరఫరాలో (టి హెచ్ ఆర్డిస్ట్రిబ్యూషన్‌లో) జిల్లా 8వ స్థానంలో ఉందని రానున్న రోజుల్లో ఒకటి లేదా రెండవ స్థానాన్నిచేరుకోవాలని ఆదేశించారు. అంగన్వాడికి పౌరసరఫరాల శాఖ అందించే సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని స్టాక్ సరఫరాలో ఎటువంటి ఆలస్యం జరిగినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అనంతపురం తాడిపత్రి కంబదూరు సింగనమల కనేకల్ అంగన్వాడి కేంద్రాలతో పాటు ప్రీస్కూల్ అటెండెన్స్ ఇతర పనితీరును మెరుగుపరచుకోవాలని సూచించారు. టీనేజ్ ప్రెగ్నెన్సీ డేటా జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న సమావేశంలోగా జిల్లాలో డ్రాపౌట్ విద్యార్థులు, ఆధార్ కార్డు లేని పిల్లలను తిరిగి స్కూల్‌లో చేర్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుని, అందుకు సంబంధించిన సదుపాయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆయా పాఠశాలల పరిధిలోని డ్రాప్ అవుట్ పిల్లల్లో ఎంతమందికి వివాహాలు జరిగాయన్న వివరాల జాబితాను తదుపరి మీటింగ్‌లో సమర్పించాలని చెప్పారు. ఆధార్ కార్డు ఆధారంగా జాబితా సిద్ధం చేసి, ప్రతి నెల విద్యాశాఖ నుండి వచ్చే డ్రాపౌట్ లిస్టును పరిశీలిస్తూ, డ్రాపౌట్స్ తగ్గించేందుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో 14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు స్కూల్స్ తిరిగి ప్రారంభమైన తర్వాత చైల్డ్ మ్యారేజ్, టీనేజ్ ప్రెగ్నెన్సీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ రెండు నెలల్లో అందరూ ముందస్తు ప్రణాళికనుసిద్ధం చేసి, కిశోర్ వికాస్ కార్యక్రమంలో భాగంగా డ్రాపౌట్ పిల్లలకు, స్కూల్‌కు వెళ్లే పిల్లలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమాల అమలుకు అవసరమైతే విద్యాశాఖ, స్వర్ణ గ్రామ వార్డ్ సచివాలయాల ద్వారా అవగాహన కార్యక్రమంలో భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఐసీడీఎస్ అధికారి శశికళ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డిఎం సివిల్ సప్లై సర్ రమేష్ రెడ్డి, ఇన్చార్జి డిఎంహెచ్వో శ్రీనివాసులు రెడ్డి , సిడిపిఓ ఉరవకొండ శ్రీదేవి, తాడిపత్రి సిడిపిఓ షాజిదా బేగం, గుత్తి సిడిపిఓ ఎల్లమ్మ, అనంతపురం సిడిపిఓ ఉమా నార్పల సిడిపిఓ, భారతి సూపర్వైజర్ల, తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపీ అంబికా



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం జెడ్పీ ఆవరణలోని డీ.పీ.ఆర్.సీ భవన్‌లో నిర్వహించిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, జెడ్ పి చైర్పర్సన్ బోయ గిరిజమ్మ తో కలిసి పాల్గొన్నాను. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించాము. జిల్లా పరిషత్ గ్రామాల్లో పనిచేయడం మానవ సేవ మాధవ సేవతో సమానమని, ప్రజలకు సేవ చేసే అధికారులకు సమాజంలో గౌరవం లభిస్తుందని పేర్కొన్నాను. గత రెండు సంవత్సరాల్లో అత్యధిక సంఖ్యలో ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశాను. గ్రామాల్లో డిజిటల్ పాలనను ప్రారంభించడం, జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీరు అందించడంతో పాటు సాగునీటి సౌకర్యాలు మెరుగుపరచడం జరుగుతోంది. జిల్లాలో డ్రిప్ ఇరిగేషన్ అమలు ద్వారా రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం సాధించడం గర్వకారణం. పల్లె పండుగ కార్యక్రమాన్ని ఒకేరోజు నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో ప్రశంసాపత్రం అందుకోవడం ఎంతో సంతోషకరం. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకి ప్రత్యేక అభినందనలు తెలియజేశాను. అలాగే ఉపాధి హామీ పథకం ద్వారా పల్లెల్లో గ్రామీణ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించబడుతున్నాయి. పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా గ్రామాల అభివృద్ధికి అనేక మంచి కార్యక్రమాలు అమలు అవుతున్నాయి. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సేవలందిస్తున్న ఉద్యోగులను సన్మానించడం ఎంతో ఆనందంగా అనిపించింది. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, సీఈఓ నాగరాజా నాయుడు, డిప్యూటీ సీఈఓ వెంకటసుబ్బయ్య, ఎంపీడీఓలు, అధికారులు, జెడ్పీ సిబ్బంది పాల్గొన్నారు.




## రాష్ట్ర స్థాయి శాప్ లీగ్ ఫుట్ బాల్ టోర్నమెంట్ ను ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు పక్కాగా నిర్వహించాలి: జేసి సి.విష్ణు చరణ్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురము

రాష్ట్రస్థాయి శాప్ లీగ్ ఫుట్ బాల్ టోర్నమెంట్ 2026ను ఈనెల ఏప్రిల్ 28 నుండి 30వ తేదీ వరకు అనంతపురం జిల్లా కేంద్రంలో ఆర్డిటి స్టేడియం నందు నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ సి. విష్ణు చరణ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర స్థాయి శాప్ లీగ్ ఫుట్బాల్ టోర్నమెంట్ 2026 నిర్వహణపై అధికారులతో జాయింట్ కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఈ ఫుట్ బాల్ క్రీడా పోటీలలో అండర్ 15, అండర్ 21 బాలురు మరియు బాలికలకు పోటీలు నిర్వహిస్తారని, సుమారు 2000 మంది క్రీడాకారులు పాల్గొంటారని, ఇందులో 28 జిల్లాల నుండి ప్రాతినిధ్యం ఉంటుందని, ప్రతి జిల్లా నుండి 72 మంది వరకు క్రీడాకారులు పాల్గొంటారని, సదరు క్రీడా పోటీల నిర్వహణ ఆర్డిటి స్టేడియం నందు గల మూడు గ్రౌండ్లలో నిర్వహించబడునని తెలిపారు. పోటీలో పాల్గొనటకు వచ్చే క్రీడాకారులకు, అమ్మాయిలకు విన్సెంట్ డి పాల్, ఆర్డిటి నందు వసతి ఏర్పాటు, బాలురకు రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్ నందు వసతి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వసతి, క్రీడా ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి ఏర్పాటు, మరుగుదొడ్లు, ఎలక్ట్రిసిటీ క్రీడాకారులను తరలించుటకు వాహనాల ఏర్పాటు తదితర ఏర్పాట్లు అన్ని పక్కాగా ఉండాలని, జిల్లా స్పోర్ట్స్ అభివృద్ధి అధికారి సమన్వయం చేసుకోవాలని, సంబంధిత అధికారులు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందులో ఫైనల్ క్రీడల్లో విన్నర్, రన్నర్లకు ట్రోఫీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి మంజుల, కడప స్పోర్ట్స్ స్కూల్ కో ఆర్డినేటర్, స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ్ రెడ్డి, ఆన్ సెట్ శ్రీనివాస్, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ముదిగుబ్బలో ఏప్రిల్ 30న ఉచిత ఖత్నా కార్యక్రమం



ప్రజాభూమి, ముదిగుబ్బ

ఆంధ్రప్రదేశ్ ముస్లిం సంక్షేమ సంఘం ముదిగుబ్బ జామియా మసీద్ ఆధ్వర్యంలో స్థానిక జామియా మసీదు ప్రాంగణంలో ఏప్రిల్ 30న గురువారం ఉచిత ఖత్నా (సున్తీ) కార్యక్రమం నిర్వహించబడుతోందని ముతవల్లి హైదర్ వలీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఖత్నా చేయించుకున్న పిల్లలకు శస్త్రచికిత్సతో పాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయబడతాయని ఆయన చెప్పారు. 5 సంవత్సరాల వయస్సు పైబడి ఉండి ముదిగుబ్బ మండలంలో నివసిస్తున్న వారు మాత్రమే ఈ కార్యక్రమానికి అర్హులన్నారు. తమ పిల్లలకు ఖత్నా చేయించాలనుకునే వారు ఏప్రిల్ 27 లోపు పిల్లల ఆధార్ కార్డుతో కలిసి ఈ క్రింది నంబర్లలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 6305298082, 9652781556, 9182599960, 7893000757. ఈ అవకాశాన్ని ముదిగుబ్బ మండలంలోని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ముస్లిం సంక్షేమ సంఘం ప్రతినిధులు, జామియా మసీద్ కమిటీ కోరారు.

## సామకోటి ఆదినారాయణకు ఘన సన్మానం

**కురుబ సంఘంలో వెల్లివిరిసిన ఆనందోత్సాహం**



ప్రజాభూమి, ముదిగుబ్బ

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా సామకోటి ఆదినారాయణ ఎంపిక కావడంతో శ్రీ సత్యసాయి జిల్లా కురుబ సంఘం నాయకులు ఆయనకు ఘన సన్మానం నిర్వహించారు. పుట్టపర్తిలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి, కురుబ సమాజంలో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా కురుబ సంఘం నాయకులు మాట్లాడుతూ... సామాజిక వర్గాల ప్రాతినిధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ కురుబలకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన తెలుగుదేశం పార్టీని అభినందించారు. గతంలో ఏ పార్టీ చేయని విధంగా కురుబ సమాజానికి ఒక ఎంపీ, ఒక మంత్రి పదవితో పాటు, ఇప్పుడు రాష్ట్ర స్థాయి కీలక బాధ్యతలను సామకోటి ఆదినారాయణకు అప్పగించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ముదిగుబ్బ మండలం మలకవేముల పంచాయతీ టిడిపి అధ్యక్షులు బండి మల్లికార్జున, బండి లక్ష్మీనారాయణ, బండి ఉజప్ప తదితర నాయకులు పాల్గొన్నారు. వారు సామకోటి ఆదినారాయణకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. సన్మానం అనంతరం సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ... పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. కురుబ సమాజ అభివృద్ధి, యువతకు అవకాశాల కల్పన, గ్రామీణ ప్రాంతాల పురోగతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ సిద్ధాంతాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం కురుబ సంఘంలో ఉత్సాహాన్ని పెంచడంతో పాటు, సామాజిక వర్గాల రాజకీయ ప్రాధాన్యంపై మరోసారి చర్చకు దారితీసింది.

# ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శనివారం 25 ఏప్రిల్ 2026


## శ్రీ నలంద ఉన్నత పాఠశాలలో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు





ప్రజాభూమి, సిద్దవటం: మండలంలోని స్థానిక శ్రీ నలంద ఉన్నత పాఠశాలలో స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డాక్టర్ వీర సుదర్శన రెడ్డి, ప్రిన్సిపల్ ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ కడప వారు విచ్చేశారు. వారు మాట్లాడుతూ మనసు, హృదయం, శరీరం ఈ మూడింటిని కేంద్రీకృతం చేసి విద్యను అభ్యసిస్తే మంచి ఉన్నతిని సాధించవచ్చునని ఈ మూడింటిని విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. ఈ పాఠశాలలో కార్పొరేటుకు దీటుగా 2వ తరగతి నుండే ఐఐటి బోధించడం, ఏఐ టెక్నాలజీతో డిజిటల్ తరగతుల నిర్వహించడం గ్రామీన ప్రాంత ప్రజలకు చాలా సౌకర్యం అని అలాగే కాలానికి అనుగుణంగా నేటి సమాజంలో పిల్లలకు అవసరమైన అన్ని సౌకర్యలను అందిస్తున్న నలంద పాఠశాల యాజమాన్యాన్ని వారు అభినందిచారు. పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలొ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి విద్యను బోధించాలో చర్చించుకుని నిర్ణయాలు తీసుకుని అమలు చేస్తామని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ బాలుగారి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఈ సంవత్సరం ఐఐటి కాలిగ్రఫీ మొదలైన రంగాల్లో విద్యార్థులు నేషనల్ లెవెల్, డిస్టిక్ లెవెల్, జోనల్ లెవెల్ లో 27 బహుమతులు మా విద్యార్థులు సాధించారని తెలియజేశారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా అన్ని రంగాలలో మా విద్యార్థులు రాణిస్తున్నారని, అందుకు నిదర్శనం ఈ ఏడాది సాధించినటువంటి ఘనమైన ఫలితాలే దీనికి నిదర్శనం అని తెలియజేశారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులకు ముఖ్యంగా సెల్ఫోన్ ఇవ్వకుండా వారి చదువు పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను క్రమశిక్షణతో సాంప్రదాయ బద్ధంగా పెంచాలని అప్పుడే విద్యార్థులు మంచి అభివృద్ధిలోకి వస్తారని తెలియజేశారు. ఈ పాఠశాలలో ప్రతి తరగతి నందు పరిమిత సంఖ్యలో విద్యార్థులు ఉంటారని వారు తెలిపారు. అనంతరం విద్యార్థులు వారు పొందిన బహుమతులను ముఖ్య అతిథులు డాక్టర్ వీర సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. యూకెజి, 5వ తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ మెమొంటోస్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా వారి తల్లిదండ్రులతో కలిసి అందుకున్నారు చివరిగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమలు చూపరులను ఎంతగాను ఆకోట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్స్ డాక్టర్ నాగేంద్ర, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి షరీఫ్,శిల్ప, అక్షర స్కూల్ కరస్పాండెంట్ బాబు, ఎస్పీ బీవీడీ సభ హై స్కూల్ కరస్పాండెంట్ మధుసూదన మరియు తెలుగు సినిమా యాక్టర్ పొదిలి వెంకటేష్ విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట నూతన సీఐ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు

ప్రజాభూమి, సిద్దవటం: ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వర్లును సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఒంటిమిట్టలోని సి.ఐ కార్యాలయంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సి.ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తన శాయ శక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఏదైనా శాంతిభద్రతల సమస్యలు తలెత్తితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, గ్రామాలు ప్రశాంతమైన వాతావరణంలో ఉండేలా చూడటంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి, రాష్ట్ర దూదేకుల సంక్షేమ ఫైనాన్స్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు, సింగిల్ విండో అధ్యక్షుడు దశరథ నాయుడు పాల్గొన్నారు. అలాగే నిత్య పూజేశ్వర కోన ఆలయ చైర్మన్ రాజేంద్రప్రసాద్, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్రయ్య, టీడీపీ యువనేతలు ప్రతాప్ నాయుడు, హరి తదితరులు పాల్గొని సీఐకి శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖాధిపతి డా. ఎల్. నాగలక్ష్మి దేవి ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డా. ఎల్. నాగలక్ష్మి దేవి మాట్లాడుతూ స్థానిక స్వపరిపాలన వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ అభివృద్ధి వేగవంతమవుతుందని తెలిపారు. యువత గ్రామాభివృద్ధిలో చురుకుగా పాల్గొనాలని, పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రజాస్వామ్య భాగస్వామ్యాన్ని అర్థం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా పాల్గొన్న చరిత్ర అధ్యాపకులు డా. బాలగొండ గంగాధర్ మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థ బలోపేతం అయినప్పుడే దేశం సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ప్రాచీన కాలం నుంచే గ్రామాలకు స్వయం ప్రతిపత్తి ఉన్న వ్యవస్థ కొనసాగుతోందని, మౌర్యుల కాలంలో దానికి బలమైన పునాది పడిందని వివరించారు. అనంతరం గ్రంథాలయ శాఖాధిపతి డా. పి. మాధవరావు మాట్లాడుతూ గ్రామీణ వ్యవస్థ బలపడినప్పుడే కేంద్ర ప్రభుత్వం పటిష్టంగా నిలుస్తుందని తెలిపారు. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు బలం చేకూర్చిన చర్యలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాఖాధిపతి డా. మల్లేశ్వరమ్మ, ఉర్దూ అధ్యాపకురాలు షేక్ రేష్మ, కంప్యూటర్ శాఖాధిపతి కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వరమ్మ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ తులసి రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎస్. నాగేశ్వరమ్మ పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ తులసిరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమని, ఆ ప్రక్రియలో భాగంగా నాగేశ్వరమ్మ సేవా కాలం ముగిసిందని తెలిపారు. అన్ని జీవరాశుల్లో మానవ జన్మ అత్యుత్తమమైనదని, జీవితాంతం సమాజ సేవ కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. నాగేశ్వరమ్మ శేష జీవితం ఫలప్రదంగా, జయప్రదం గా, శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ రామాంజనేయులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గురుప్రసాద్, రవీంద్ర, కేశవ, సుజాత, శైలజ, ప్రభాకర్‌తో పాటు వివిధ హాస్టల్ సిబ్బంది, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, బండారు వెంకటేశు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంలో వేసవి జాగ్రత్త

### వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె నాగరాజు



ప్రజా భూమి, కడప సిటీ :

రానున్న రోజులలో ఎండలు మరింతతీవ్రతంగాఉంటాయని వేసవిలో ఆరోగ్యం జాగ్రత్త అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. నాగ రాజు అన్నారు.ఆర్ ఆర్ సంస్థ ఆధ్వ ర్యంలో వేసవిలో మన ఆరోగ్య న్ని కాపాడుకుందాం అనే ప్రచ ర పోస్టర్లను శుక్రవారం నాడు డిఎంహెచ్వోవారి కార్యాలయం నందు విడుదల చేయడం జరి గింది .ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం11త ర్వాత వృద్ధులు మహిళలు వికలాంగులు బయటకు రా కుండాజాగ్రత్తలు పాటించాలని, అలాగే విద్యార్థిలు యువత మైదానంలో ఆటలు పోటీలు నిర్వహించకూడదని, అలా నిర్వహించి వడదెబ్బకు గురి కావద్దని వారు సూచించారు. ప్రతి ఒక్కరు నీటిని,మజ్జిగను ఎక్కువగా సేవించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సమితి అ ధినేత అబ్దుల్ రాయల్ కరీమ ల్లా.నగర ప్రముఖులు కొండ సుబ్బయ్య,హెల్త్ కౌన్సిలింగ్ స భ్యులు డాక్టర్ ఆరిఫ్, రమణ, వెంకటసుబ్బయ్య,భరత లక్ష్మి ప్రభావతి,అనిల్ కుమార్, సు బ్రహ్మణ్యం తదితరులు పాల్గొ న్నారు.

## 5 శాతం రాయితీతో పన్ను చెల్లించడానికి 6 రోజులే గడువు -కమిషనర్ ముని కుమార్



ప్రజాభూమి, పులివెందుల

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2026-27) సంబంధించిన ఆస్తి పన్నును ముందస్తుగా చెల్లించి పన్నుపై 5 శాతం, బకాయిలపై 50 శాతం వడ్డీ రాయితీ పొందేందుకు 6 రోజులే గడువు ఉందని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పురపాలక సంఘ కమిషనర్ ముని కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆస్తి పన్నును ముందస్తుగా ఏక మొత్తం గా చెల్లించే వారికి 5 శాతం రాయితీ అవకాశాన్ని కల్పించిందని, ఈ నెల 30లోపు ఆస్తి పన్నుని ఏక మొత్తంగా చెల్లిస్తే పన్ను రాయితీ లభిస్తుందని తెలిపారు. ఆస్తిపన్ను, ఖాళీ స్థలాల పన్ను బకాయి లను ఒకేసారి ఏక మొత్తంగా చెల్లిస్తే వారికి వడ్డీపై 50 శాతం రాయితీని కూడా ఈ నెలాఖరు లోపు చెల్లించి పొందవచ్చని తెలిపారు. నగరంలోని ఆస్తి, ఖాళీ స్థలపన్నుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకొని ఈ నెలాఖరు లోపు ఆస్తి పన్ను చెల్లించి రాయితీ పొందాలని కోరారు. పన్ను చెల్లింపుదారులకు వీలుగా పన్ను సేకరణ ఏ సచి వాలయ పరిధి లో ఉన్న ప్రజలు ఆ సచివాలయ ము నందు, కార్యాలయము నందు 3 క్యాష్ కౌంటర్లు సెలవు రోజులతో సహా ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి

**- విజయభారతి పాఠశాల కాన్వకేషన్‌లో మాజీ ఇంచార్జీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు**
**- విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం అవసరం**



ప్రజాభూమి, వేంపల్లె

విద్యార్థులకు పాఠశాల స్థాయిలోనే నైతిక విలువలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఉందని మాజీ ఇంచార్జ్ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని విజయభారతి పాఠశాలలో కాన్వకేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాచినేని శ్రీనివాసులు, పచ్చిపులుసు మురళీ కిషోర్, బైరిశెట్టి బాల గంగాధర్, గాలి హరి ప్రసాద్, కసిరెడ్డి ఆది లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య అన్నది అన్ని సంపదల్లో ప్రధానమైనదని తెలిపారు. విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, నైతిక విలువలు విద్యార్థుల్లో పెంపొందించాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యార్థి దశను సద్వినియోగం చేసుకుంటే జీవితంలో రాణించవచ్చని పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ప్రకృతి నుండి కూడా అనేక విషయాలు నేర్చుకోవాలని రాచినేని శ్రీనివాసులు సూచించారు. కుంటలు, చెరువుల వద్ద ప్రమాదాలకు గురికాకూడదని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేశారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరిక



ప్రజాభూమి, ఒంటిమిట్ట: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు భంగం కలిగించినా సహించేది లేదని ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల్లో భూ అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ డీకేటీ భూములను, నిరుపేదల ఇళ్ల స్థలాలను కబ్జా చేసి గొడవలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. నేషనల్ హైవేపై ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు.

## మాధవరంలో ఘనంగా గంగాభవాని అమ్మవారి బ్రహ్మోత్సవాల ప్రారంభం



ప్రజాభూమి, సిద్ధవటం: మాధవరం-1 పంచాయతీ బంగారుపేటలోని శ్రీ గంగాభవాని అమ్మవారి 34వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు మాడా పెద్ద సుబ్బరాయుడు రామకృష్ణ ఆధ్వర్యంలో ఉదయం గణపతి పూజ, నవగ్రహ, వాస్తు మండల ఆరాధనలు, అష్టోత్తర శత కలశాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం పుణ్యస్త్రీలచే అత్యంత భక్తిశ్రద్ధలతో 'లక్ష కుంకుమార్చన' పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూజలో పాల్గొన్న మహిళలకు అమ్మవారి ప్రసాదంగా గాజులు, పసుపు కుంకుమలను అందజేశారు.

## 19 వ వార్డులోని ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

### -సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు



ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య

మున్సిపాలిటీ పరిధిలో 19 వ వార్డులో మహబూబ్ బాషా,గవర్నర్ వీధుల లోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అనేక వార్డుల్లో సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే మురుగు నీరు వీధుల్లోనే నిలిచిపోవడంతో దోమలు పెరిగి,డెంగ్యూ,మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చెత్త సేకరణలో నిర్లక్ష్యం కారణంగా పరిశుభ్రత కూడా దెబ్బతింటుందని విమర్శించారు. అలాగే వీధి దీపాలు సరిగా లేక రాత్రి వేళల్లో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. పేదవారికి నివాస స్థలాలు కేటాయింపులో జాప్యం జరుగుతోందని,దీనిపై అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. ఇప్పటికైనా అన్ని రకాల పన్నులు చెల్లిస్తున్న ప్రజలకు మున్సిపల్ అధికారులు స్పందించి సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు నిర్మాణం,తాగునీటి సరఫరా,చెత్త నిర్వహణ,వీధి దీపాల మరమ్మతులు వంటి సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి,సిపిఐ పట్టణ కార్యదర్శి జగన్ బాబు,నియోజకవర్గ కార్యవర్గ సభ్యు బత్తల వెంకటరమణ,పి.ఆంజనేయులు,వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడిగా దివాకర్ రెడ్డి నియామకం

### - పేదలు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు కృషి



ప్రజాభూమి, వేంపల్లె

హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ వేంపల్లి మండల అధ్యక్షుడిగా వల్లూరు దివాకర్ రెడ్డిని నియమించారు. జాతీయ అధ్యక్షుడు నందం నరసింహా రావు ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షుడు ముని యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, బలహీన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలపై కఠినంగా పోరాడతానని తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అలాగే అక్రమాలు, అవినీతిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం చేయడం తన ప్రధాన లక్ష్యమని దివాకర్ రెడ్డి తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు నందం నరసింహా రావు, జిల్లా అధ్యక్షుడు ముని యాదవ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గ్యారంపల్లి గురుకులం లో సైనింగ్ స్టార్ సాధించిన రామాంజనేయులు



ప్రజభూమి :పీలేరు

ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాల గ్యారంపల్లి అన్నమయ్య జిల్లాలో 100% ఉత్తీర్ణతతో పాటు సీనియర్ ఎంపీసీ విభాగమునకు చెందిన ఎస్ మనోజ్ కుమార్ 988/1000 మార్కులతో అత్యున్నతమైన సైనింగ్ స్టార్ స్టేట్ ర్యాంకును సాధించినాడు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున స్టేట్ ర్యాంక్ తోపాటు మెడల్ ను కూడా అందుకోబోతున్నాడు. దీనిని సాధించిన ఎస్ మనోజ్ కుమార్ అను విద్యార్థిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామకృష్ణాంజనేయులు అధ్యాపకులు ధనరాజు గారు అన్నపూర్ణ , మస్తాన్ ,హరి విజయ్ , రామకృష్ణ. తనుజ షకీల్ , భాష, ప్రసాద్ గార్లు, గౌరవ సలహాదారూలు మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసు గుప్తా గారు, శివ మూర్తి గారు మరియుఅధ్యాపకేతర సిబ్బంది అభినందించినారు..

## డి ఈ ఈ శ్రీకాంత్ పై ఏపీ ఎస్పీడీసీఎల్ చర్యలు హర్షం- అవినీతి పై పూర్తి స్థాయి విచారణకు డిమాండ్

ప్రజాభూమి,పులివెందుల



మైదుకూరుకు చెందిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీకాంత్‌పై ఏపీఎస్పీడీసీఎల్ యాజ మాన్యం తీసుకున్న చర్యల నేపథ్యంలో, లక్ష్మయ్య, బీజేపీ కార్యకర్త, పులివెందుల ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తల తరఫున ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ , ఎనర్జీ మంత్రి గొట్టిపాటి రవి ల చిత్రపటాలకు శుక్రవారం పులివెందులలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి , బీజేవైఎం యువ నాయకుడు వాజపేయి నాయుడు, జనసేన నాయకులు హితేష్ రాయల్, షణ్ముఖ్ రాయల్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ, గతంలో జె. శ్రీకాంత్ పులివెందుల వేంపల్లి ఉపవిభాగ అధికారిగా పనిచేసిన సమయంలో ఏపీఎస్పీడీసీఎల్‌కు సంబంధించిన పలు వ్యవహా రాల్లో తీవ్ర ఆరోపణలు వచ్చినట్లు తెలిపారు. ఆ ఆరోపణలపై విచారణలు జరిగి నిర్ధారణ అయిన ప్పటికీ, ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. వందల కోట్ల రూపాయల అవినీతి జరిగినట్లు ఆరోపిస్తూ, ఈ వ్యవహారాలకు సంబంధించిన విజిలెన్స్ నివేదికలను వెలికితీసి, శ్రీకాంత్‌ను విధుల నుండి తొలగించి సంస్థకు జరిగిన నష్టాన్ని తిరిగి వసూలు చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి విషయంలో తమ కూటమి ప్రభుత్వం ఎలాంటి రాజీ పడదని, ప్రజా ధనం రక్షణ, పారదర్శకత, బాధ్యతాయుత పరిపా లన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని ఆయన స్పష్టం చేశారు. ఎవరైనా, ఏ స్థాయిలో ఉన్నా చట్టపరమైన విచారణకు లోబడాలని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు. పత్రికల్లో ప్రచురితమైన వివరాల నేపథ్యంలో ఏపీఎస్పీడీసీఎల్ తీసుకున్న చర్యలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ప్రారంభమైన చర్యలతో పాటు, సంబంధిత అంశాలపై పూర్తి స్థాయి, నిష్పక్షపాత విచారణ కొనసాగి, విచారణలో నిర్ధారితమయ్యే అంశాల ఆధారంగా సంస్థ తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## టక్కోలిలో ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

### గ్రామ సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాభూమి, సిద్ధవటం: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభలను ఏర్పాటు చేసిందని మండల స్పెషల్ ఆఫీసర్ ఆకుల తిరుమల బాబు పేర్కొన్నారు. శుక్రవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా టక్కోలి గ్రామ సచివాలయంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖాజీపల్లె హౌసింగ్ కాలనీలో నెలకొన్న త్రాగునీటి సమస్యపై ప్రజలు విన్నవించగా, దానిని తక్షణమే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే గ్రామంలో డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, జనసేన నేత జగన్ మోహన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రాజకీయ స్వార్థంతోనే ప్రతిపక్షాలు మహిళా రిజర్వేషన్ బిల్లు,డీలిమిటేషన్ బిల్లులను అడ్డుకున్నాయి..

**ఎన్డీఏ సర్కార్కు చిత్తశుద్ధి ఉంది కాబట్టే లోక్ సభలో బిల్లులను ప్రవేశపెట్టాయి - చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**



ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు

రాజకీయ స్వార్థంతోనే ప్రతిపక్షాలు మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను అడ్డుకున్నాయనీ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. ఎన్డీఏ సర్కార్కు చిత్తశుద్ధి ఉంది కాబట్టే ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, చట్టబద్ధత కోసం లోక్ సభలో బిల్లులను ప్రవేశపెట్టాయని తెలిపారు. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ జరిగితేనే మహిళా రిజర్వేషన్కు న్యాయం చేయగలమని ఆయన చెప్పారు. మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు చట్టబద్ధత కల్పించడం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎటువంటి అన్యాయం జరగదని స్పష్టం చేశారు.ప్రతిష్టాత్మకమైన ఈ బిల్లుల పై అవగాహన ఉంది కాబట్టే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు మద్దతు తెలిపారని తెలియజేశారు. చిత్తూరు ఎంపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మహిళా రిజర్వేషన్ బిల్లు అంశం పై ప్రతిపక్షాల తీరును తీవ్రంగా ఖండించారు. ప్రతిపక్షాలు రాజకీయ కక్షతోనే, స్వార్థ ప్రయోజనాల కోసం మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం అన్యాయమన్నారు. ఈ బిల్లుల పై విపక్షాలకు అవగాహన లేకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో ఆమోదం పొందినపుడు, అందులో ఒక క్లాజ్ను రూపొందించారని గుర్తు చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., జనాభా లెక్కల సేకరణ పూర్తయ్యాక డీ లిమిటేషన్ ప్రాతిపదికన నూతన రిజర్వేషన్ బిల్లు రూపొందించి అమలు చేయడమే క్లాజ్ ఉద్దేశమన్నారు.ఆ మేరకు,డీ లిమిటేషన్ బిల్లుతో పాటు,మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 1971 నుండి పార్లమెంట్ సభ్యుల సంఖ్య పెరగ లేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలని ప్రయత్నిస్తే, ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాలకు మోకాలడ్డుతోందన్నారు. ఈ ప్రక్రియ ముందుకు సాగడానికి, ప్రత్యామ్నాయం చూపాలని సూచించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ జరిగితేనే మహిళా రిజర్వేషన్ బిల్లుకు పూర్తి న్యాయం జరుగుతుందని స్పష్టం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియ ద్వారానే మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు పారదర్శకంగా అమలు చేయగలమని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలకు సాధికారత కల్పించే ఈ చారిత్రాత్మక బిల్లును ప్రతిపక్షాలు రాజకీయ దురుద్దేశంతో అడ్డుకున్నాయని, మహిళా సాధికారత క్రెడిట్ ప్రధాని నరేంద్ర మోదీకి వెళ్తుందనే అసూయతోనే ఇలా వ్యవహరించాయని ఆయన విమర్శించారు. మహిళలకు రాజకీయ సమానత్వం కల్పించడంలో ఎన్డీయే ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో ఉందని, కానీ ప్రతిపక్షాలు దీనికి రాజకీయ రంగు పులిమి వీగిపోయ్యేటట్లు చేయడం సరికాదని తప్పుబట్టారు. ఈ నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న ప్రతిపక్షాలకు తగిన గుణపాఠం తప్పదని ఆయన అధికార పక్షం నేతలు హెచ్చరిస్తున్నారు. ఈ విలేకరుల సమావేశంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు,చూడ ఛైర్పర్సన్ కఠారి హేమలత,మొదలయార్ సంఘం ప్రతినిధి త్యాగరాజన్, టిడిపి సీనియర్ నేతలు సురేంద్ర కుమార్, కోదండ యాదవ్, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాలతో ఆది వారాహి అమ్మవారి విగ్రహాలు తిరిగి ట్రస్టు ఆధీనంలోకి -- వారాహి ఉపాసకుల కృషికి ప్రశంసలు



ప్రజా భూమి తిరుపతి 24:

కోర్టు ఆదేశాల మేరకు గతంలో దాడిలో ధ్వంసమైన శ్రీ ఆది వారాహి అమ్మవారి మూల విరాట్, పంచలోహ విగ్రహాలు, బలిపీఠాలు తదితర పవిత్ర వస్తువులను ఈ రోజు పోలీసుల నుండి తిరిగి ట్రస్టు ఆధీనంలోకి తీసుకున్నట్లు వారాహి ఉపాసకులు మహా రుద్ర వారాహి స్వామి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆది వారాహి అమ్మవారి ఆలయ పునరుద్ధరణకు, దేవస్థాన పరిరక్షణకు వారాహి ఉపాసకులు అహర్నిశలు కృషి చేస్తూ, భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టే దిశగా నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. ఆలయ పరిరక్షణలో వారి భక్తి, నిబద్ధత ప్రశంసనీయమని తెలిపారు.ధ్వంసమైన విగ్రహాలు తిరిగి ట్రస్టు ఆధీనంలోకి రావడం భక్తులకు ఆనందదాయకమని, ఇది ధర్మం, న్యాయం గెలిచిన సందర్భంగా భావిస్తున్నామని చెప్పారు. ఆలయ పునర్నిర్మాణం, పునఃప్రతిష్ఠ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసి, ఆది వారాహి అమ్మవారి మహిమను విశ్వవ్యాప్తంగా చాటాలని లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.

## ఎన్జీఓ నాయకులు వెంకట్రామరెడ్డి డిస్మిస్‌ను రద్దు చేయాలి: కందారపు మురళి..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

సెక్రటేరియట్ ఎన్జీఓ నాయకులు వెంకట్రామరెడ్డిని క్రమశిక్షణా చర్యల సాకుతో డిస్మిస్ చేయడాన్ని సిఐటియు ఖండిస్తున్నది. ఆ డిస్మిస్‌ను రద్దు చేసి ఆయన్ను విధుల్లో కొనసాగించాలని సిఐటియు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఈ చర్య రాజకీయ కక్షతో, ప్రభుత్వం ఉద్యోగులను బెదిరించడానికి పాల్పడుతున్న అక్రమ చర్యగా భావిస్తున్నాము. ఏనాడో బ్రిటీష్ కాలంలో రూపొందించిన బానిస కాండక్ట్ రూల్స్‌ను నేటి వరకూ మన రాష్ట్రంలో పరిపాలన సాగించిన వివిధ పార్టీల ప్రభుత్వాలు, పాలకులు అమలు చేస్తున్నారు. బ్రిటన్‌తో సహా వివిధ దేశాల్లో ప్రభుత్వ ఉద్యోగులకు రాజకీయ హక్కులు ఉన్నాయి. మన రాష్ట్రంలో పొలిటికల్ హక్కులు లేకుండా చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా మన దేశంలో పౌరులే. రాజ్యాంగ హక్కులన్నీ వారికి వర్తిస్తాయి. కావున సమాజంలో భాగంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రాజకీయ హక్కులు వర్తింపచేయాలని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాన్ని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు మరియు వారి జేఏసీ లు ఇప్పటికైనా ప్రభుత్వ ఉద్యోగులకు రాజకీయ హక్కులు కల్పించేలా కార్యాచరణ నిర్వహించడం మంచిదని సిఐటియు వారికి విజ్ఞప్తి చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగులపై, ఉద్యోగ సంఘాలపై దాడి చేస్తున్నాయి. దీనిపై ఐక్యంగా పోరాడి రాజకీయ హక్కులు సాధించుకోవటానికి అట్టి కార్యాచరణకు సిఐటియు సంపూర్ణ మద్దతునిస్తుంది.

## అంగరంగ వైభవంగా రైల్వే కోడూరు శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర



ప్రజాభూమి రైల్వే కోడూరు 24:

రైల్వే కోడూరు పట్టణంలో ప్రతి ఏడు జరిగే శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి జాతర వైభవంగా జరిగింది గంగమ్మ తల్లిని వివిధ రకాల పూలతో ఘనంగా అలంకరించిన గంగమ్మ తల్లి భక్తులకు విశేష రూపంలో దర్శనం ఇచ్చింది. పట్టణమంతా విద్యుత్ దీపాలంకరణలతో అలంకరించారు గంగమ్మ తల్లిని దర్శించుకునేందుకు నియోజకవర్గంలోని నలుమూల నుండే కాకుండా ఇతర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఈ జాతర కార్యక్రమంలో భక్తులు వివిధ రకాల వేషధారణలతో తమ మొక్కులను తీర్చుకున్నారు, నిర్వాహకులు ఏర్పాటుచేసిన వివిధ సాంస్కృతిక కార్యకలాపాలు భక్తులను, యువతను చిన్నారులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## తన సొంత గ్రామ జాతరకు భారీ విరాళాలు అందజేసిన రెడ్డి వారి గురువారెడ్డి.




ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

శుక్రవారం ఏర్పేడు మండలం బండారుపల్లిలో ఈనెల 29 జరుగు గ్రామ జాతరకి సంబంధించి అయ్యే ఖర్చులు గాను జాతర కమిటీ సభ్యులు గ్రామ పెద్దలకు విరాళంగా సొంత నిధులను రూపాయలు 200016 అక్షరాల రెండు లక్షల పదహారు రూపా యలను అందజేసిన ఉమ్మడి చిత్తూ రు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ గ్రామ దేవత కార్యక్రమం మీరందరూ కలిసికట్టుగా దిగ్విజయంగా పూర్తి చేసి గ్రామానికి ప్రజలందరూ శ్రేయస్సు కలగాలని కోరుకుంటున్నామన్నారు గ్రామ కార్యాలకు సంబంధించి నా వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని గ్రామ జాతర కమిటీ సభ్యులకు పెద్దలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురవారెడ్డి తో పాటు మాజీ సర్పంచ్ ఆర్ శివ శంకర్ రెడ్డి జాతర కమిటీ సభ్యులు ఎం సుబ్రహ్మణ్యం యాదవ్ రామిరెడ్డి బత్తిరెడ్డి చెంచు రెడ్డి సురేంద్ర శంకర్ రెడ్డి రవిచంద్ర మురళి వెంకటేష్ ముని రెడ్డి వెంకటేష్ శెట్టి వివేక్ మునికృష్ణ దొరబాబు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏప్రిల్ 28న మండల సర్వసభ్య సమావేశం

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి చంద్రశేఖర్.**



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

తిరుపతి జిల్లా సత్యవేడు మండల పరిషత్ కార్యాలయంలో ఏప్రిల్ 28వ తేదీన మంగళవారం ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ పేర్కొన్నారు.ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు.ముఖ్య అతిథిగా జడ్పిటిసి విజయలక్ష్మి హాజరవుతారన్నారు. సమావేశానికి సంబంధిత ఎంపీటీసీలు,పంచాయతీ సెక్రటరీలు,వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులందరూ వారి వారి ప్రగతి నివేదికలతో పాటు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన కోరారు.

## కళత్తూరు గ్రామసభలో పవన్ కళ్యాణ్ గారి 20 నెలల ప్రగతిపై జనసేన ప్రశంసలు




ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

కేవీబీపురం మండలంలోని కళత్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రామసభకు జనసేన పార్టీ కే.వీ.బి.పురం మండల అధ్యక్షులు వి. థామస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఏ.ఓ., పంచాయతీ కార్యదర్శి పవన్, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వి. థామస్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కేవలం 20 నెలల కాలంలోనే గ్రామీణాభివృద్ధిలో నూతన అధ్యాయాన్ని లిఖించారని కొనియాడారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానగురైన గ్రామీ 3,200 కోట్లతో 5,866 కి.మీ మేర అభివృద్ధి చేయడం, పల్లెపండుగ 2.0 ద్వారా మరో 8,000 కి.మీలిలక్ష్యంగా పనిచేయడం చరిత్రాత్మకమని అన్నారు. గిరిజన ప్రాంతాలకు అడవితల్లి బాట పేరుతో 1,005 కి.మీ రోడ్లు వేయడం ద్వారా దశాబ్దాల కలను సాకారం చేశారని తెలిపారు. గత ప్రభుత్వం పెట్టిన 2,600 కోట్ల పెండింగ్ బిల్లులను చెల్లించి కాంట్రాక్టర్లకు, వ్యవస్థకు ఊపిరి పోశారని, 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి వారిలో నూతన ఉత్సాహం నింపారని వివరించారు. 73వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో గ్రామ స్వరాజ్యం స్థాపించడమే పవన్ కళ్యాణ్ గారి లక్ష్యమని, దాని కోసం నిధులు, విధులు, నియామకాలను వికేంద్రీకరిస్తున్నారని వి. థామస్ పేర్కొన్నారు. గ్రామసభ తీర్మానాలకు అనుగుణంగా పాలన సాగాలని, ప్రతి రూపాయి లెక్క ప్రజల ముందు ఉంచాలని అధికారులను కోరారు.

## చంద్రగిరిలో ఘనంగా శ్రీ సత్య సాయి బాబా ఆరాధన మహోత్సవం..!

**- 500 మందికి ఉచిత అల్పాహారం పంపిణీ..**



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

చంద్రగిరి శ్రీ సత్య సాయి సేవా సమితి వారి ఆధ్వర్యంలో, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య అనుగ్రహంతో సత్య సాయి ఆరాధన పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాడు మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ విశేష పర్వదినం సందర్భంగా పట్టణంలోని 'అన్న క్యాంటీన్' వద్ద సుమారు 500 మందికి ఉచితంగా ఉదయం పూట అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ సేవా కార్యక్రమంలో చంద్రగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్. గౌస్ భాషా ముఖ్య అతిథిగా పాల్గొని అల్పాహార పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... బాబా చూపిన సేవా మార్గంలో నడవడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని, పేదల ఆకలి తీర్చడం పరమార్థంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో సత్య సాయి సేవా సమితి సభ్యులు కొంగర సునీల్, పనపాకం యూనిట్ ఇంచార్జ్ మేడసాని కుమార్ నాయుడు, వెంకటరమణ, జింక తిరుమల, నవీన్ తదితర సేవకులు పాల్గొన్నారు. భగవాన్ సత్య సాయి బాబా ఆశీస్సులు చంద్రగిరి ప్రజలపై మరియు సేవలో పాల్గొన్న సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## అయ్యో ఆన్ లైన్ గేమ్ ఎంత పని చేసింది....

**రమ్మీ అనే వ్యాసనానికి ఐదుగురి బలి..**

**వీడిన తిరుపతి ఫ్యామిలీ డెత్ మిస్టరీ!**

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లాలో ఐదుగురి మృతి కేసు మిస్టరీని ఛేదించిన పోలీసులు. ఆన్‌లైన్ రమ్మీ వ్యసనంతో అప్పులపాలై ఈ ఘాతుకానికి పాల్పడిన మోహన్. తొలుత తల్లి, భార్యను ఇంట్లో హత్య చేసిన నిందితుడు. తండ్రిని కాపాడే ప్రయత్నంలో రైలు ఢీకొని ప్రాణాలు కోల్పోయిన ఇద్దరు పిల్లలు. రైల్వే ఉద్యోగం వచ్చినా వదిలేసి, భార్య సంపాదనపై ఆధారపడిన మోహన్. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం నారాయణవనం మండలం వెంకటకృష్ణపాలెంకు చెందిన మోహన్ బుధవారం తన తల్లి చంద్రకళ, భార్య హరితలను ఇంట్లోనే హత్య చేశాడు. అనంతరం స్కూల్‌కు వెళ్లి, మావయ్య చనిపోయాడని అబద్ధం చెప్పి తన ఇద్దరు పిల్లలు



కౌశిక్ (14), హరిణి (12)లను ఇంటికి తీసుకొచ్చాడు. పిల్లలను ఇంట్లోకి వెళ్లనీయకుండా బయట నుంచి స్కూటీపై ఆ ప్రాంతంలో తిప్పి, చివరికి రైలు పట్టాల వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ మోహన్ వేగంగా వస్తున్న రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ క్రమంలో తండ్రిని కాపాడేందుకు ప్రయత్నించిన పిల్లలిద్దరూ రైలు ఢీకొని అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆన్‌లైన్ రమ్మీతో అప్పుల ఊబి మోహన్ కొంతకాలంగా ఆన్‌లైన్ రమ్మీకి బానిసై, రూ.40 లక్షల వరకు అప్పులు చేసినట్లు తెలిసింది. ఉన్న ఆస్తులు, బంగారం అమ్మి అప్పులు తీర్చినా, ఇంకా అప్పుల ఊబిలోనే కూరుకుపోయాడు. ఈ ఆర్థిక ఇబ్బందులతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవని సమాచారం. ఈ క్రమంలోనే ఈ దారుణానికి పాల్పడి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. తండ్రి రైల్వే ఉద్యోగి కావడంతో ఆయన మరణానంతరం వచ్చిన ఉద్యోగాన్ని కూడా మోహన్ వదిలేశాడు. అతని భార్య హరిత బ్యూటీపార్లర్, టైలరింగ్ చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. ఇటీవల చీటీ డబ్బులతో భర్తకు ఒక సిమెంట్ షాపు కూడా పెట్టించింది. అయినా మోహన్ తన వ్యసనాన్ని వీడలేక మొత్తం కుటుంబాన్ని బలితీసుకున్నాడు. గురువారం ఐదు మృతదేహాలకు పోస్ట్‌మార్టమ్ నిర్వహించి, స్వగ్రామంలో అంత్యక్రియలు జరిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కమ్మ కండ్రికలో కరెంటోళ్ల జన బాట కార్యక్రమం-పాల్గొన్న ఈఈ ఆశీర్వాదం



ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం కమ్మ కండ్రిగ గ్రామంలో కరెంటోల జన బాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఈ ఈ ఆశీర్వాదం పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. తిరుపతి జిల్లా రామచంద్రపురం



మండలం కమ్మకండ్రిగ గ్రామంలో విద్యుత్ శాఖ సిబ్బంది జన బాట కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు ఈఈ ఆశీర్వాదం పాల్గొని విద్యుత్ ట్రాన్స్ఫారం దగ్గర ఎటువంటి చర్యలు తీసుకోవాలో విద్యుత్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం రైతులు దగ్గర విద్యుత్ సరఫరా పై వారి సూచనలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ ఈ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి ప్రభుత్వం విద్యుత్ వారు జన బాట కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. గృహ అవసరాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా తమ సిబ్బందికి పలు సూచనలు చేశామన్నారు. అలాగే వ్యవసాయానికి వచ్చే విద్యుత్ లైన్లు ట్రాన్స్ఫర్ దగ్గర ఎటువంటి చర్యలు తీసుకోవాలో తమ సిబ్బందికి తెలియచేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఆదేశం ప్రకారం నాణ్యమైన కరటం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈ గిరి విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## ఈ నెల 27 నుంచి శ్రీసిటీలో సమ్మర్ క్యాంప్ ప్రారంభం.

**క్యాంపులో విద్యార్థులకు విద్య,నైపుణ్య,శారీరక శిక్షణ**




ప్రజాభూమి ప్రతినిధి సత్యవేడు.

శ్రీసిటీలో ఈ నెల 27 నుంచి సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు. 8,9,10వ తరగతుల పరీక్షలు పూర్తయిన విద్యార్థుల కోసం ఈ సమ్మర్ క్యాంప్ ప్రారంభంకానుంది.విద్యార్థులలో విజ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక కోర్సులతో దీనిని రూపొందించారు. ఏప్రిల్ 27 నుండి మే 29 వరకు సోమవారం నుండి శుక్రవారం వరకు అన్ని పని దినాలలో సమ్మర్ క్యాంప్ నిర్వహించబడుతుంది.శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విద్య,నైపుణ్య, శారీరక శిక్షణ కార్యకలాపాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. విద్యా,నైపుణ్య శిక్షణలో కంప్యూటర్ కోర్సు,ఇంగ్లీష్ గ్రామర్,వ్రాత నైపుణ్యాలు,గణిత సూత్రాలు,పోటీ పరీక్షల మెళకువలు,జనరల్ నాలెడ్జి, ప్రపంచ వార్తలు తదితర అంశాలను పొందుపర్చారు.శారీరక శిక్షణలో యోగా,స్పోర్ట్స్,గేమ్స్ నేర్పించనున్నారు.ప్రాథమిక చికిత్సలపై అవగాహన కల్పిస్తారు. పరిశ్రమలు,విజ్ఞాన కేంద్రాల సందర్శనలు చేపడతారు.ఇరుగుళం జెడ్పి హైస్కూల్ ఆవరణలో క్యాంపు నిర్వహించనున్నారు.ఇందులో పాల్గొనే వారందరికీ భోజన సదుపాయంతో పాటు రాళ్ళకుప్పం,శ్రీసిటీ జీరో పాయింట్ నుంచి వాహన సదుపాయం కల్పిస్తారు.శ్రీసిటీ మరియు పరిసర గ్రామాలకు చెందిన విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని శ్రీసిటీ ఫౌండేషన్ అధికారులు కోరారు. క్యాంపులో చేరదలిచిన వారు 9398733608 (అన్ని పని దినాలలో ఉదయం 9:30నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే) నెంబర్ను సంప్రదించాలని తెలిపారు.

## కూచివారిపల్లిలో వ్యవసాయ క్షేత్రంలో మామిడి చెట్లు, నీటి పైపులను ధ్వంసం చేసిన ఏనుగులు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

చంద్రగిరి మండలంలోని పలు గ్రామాల్లో గత నెల రోజులుగా గజరాజుల గుంపు సంచరిస్తూ, కోతకు సిద్ధంగా ఉన్న పంటలను ధ్వంసం చేస్తూ రైతులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. ఏనుగుల గుంపు మామిడి, వరి, అరటి తోటలపై పడి విచక్షణారహితంగా దాడి చేయడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం రాత్రి మండల పరిధిలోని కూచివారిపల్లిలో సురేంద్ర నాయుడు అనే రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో ఏనుగులు చొరబడి భారీగా నష్టాన్ని కలిగించాయి.ఈ దాడిలో పంట పొలంలోని బోరుబావి, నీటి పైపులను ధ్వంసం చేయడంతో పాటు, చేతికొచ్చిన మామిడి చెట్లను విరిచివేసి పంటను నాశనం చేశాయి.లక్షలాది రూపాయల ఆస్తి నష్టం వాటిల్లడంతో, అప్పులు తెచ్చి సాగు చేసిన రైతులు దిక్కుతోచని స్థితిలోకన్నీరుమున్నీరవుతున్నారు..

## పి వీ ఆర్ గ్రూప్ చే రు.10,66,000/- ముందస్తు శ్రీకాళహస్తి మున్సిపాలిటీకి పన్ను చెల్లింపు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణంలోని పి వి ఆర్ గ్రూప్ చే వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను గ్రూప్ సంస్థలు అన్నింటికి కలిపి రు.10,66,000/- ను మున్సిపాలిటీకి చెల్లించినట్లు ఆ గ్రూప్ డైరెక్టర్లు తెలిపారు. శుక్రవారం ముందస్తు పన్ను చెక్కును మున్సిపల్ అధికారులకు అందించినట్లు వారు అన్నారు. వారు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి మనం చెల్లించే పన్నులు చాలా కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పి వి ఆర్ గ్రూప్ డైరెక్టర్లు ముకుంద రావు జె. పవార్, పరమేశ్వర రావు వి. పవార్, మున్సిపల్ ఉద్యోగులు మరియు మహేశ్వర రావు పడోల్క్ ర్, తదితరులు పాల్గొన్నారు.

# 'హథీరాంజీ మఠం భూములు కాపాడండి'..

## - మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస రావు..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:( తిరుపతి)

వేల కోట్ల విలువజేసే హథీరాంజీ మఠం భూములు హారతి కర్పూరంలా కరిగిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ కళ్లప్పగించి చూస్తున్నాయని, ఫిర్యాదు చేయాల్సిన హథీరాంజీ మఠం సిబ్బంది, కస్టోడియన్ అర్జునదాస్లు మిన్నకుండి పోయారు. ఇటీవల ఆక్రమణకు గురై, నిర్మాణాలు సాగిస్తున్న సర్వే నెం : 13 గాంధీపురంలోని మఠం భూములలో హథీరాంజీ ఉద్యోగులు మఠం భూములలో ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బోర్డు నాటితే రాత్రికి రాత్రి కబ్జాదారులు మఠం భూములలో బోర్డును పీకి పారేసినా పోలీసులకు ఫిర్యాదు చేయలేని దుస్థితిలో హథీరాంజీ మఠం ఉంది. ఈ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం ఉన్నతాధికారులతో మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. హథీంరాజీ మఠం భూములు పరిరక్షణకై 1994లో నాటి ముఖ్యమంత్రి ఎన్టి రామారావు, సిపిఎం శాసన సభా పక్షం నేత బోడెపూడి వెంకటేశ్వర రావు సూచనతో ముత్తా గోపాల క్రిష్ణ అధ్యక్షతన శాసనసభా కమిటీని ఏర్పరిచారు. కమిటీలో నాటి అల్లూరు శాసన సభ్యులు జక్కా వెంకయ్య కీలకంగా వ్యవహరించారు. సిపిఎం పార్టీ కృషి ఫలితంగా శాసన సభా కమిటి ఏర్పాటు కావటమే కాకుండా, ముక్తేశ్వర రావును కస్టోడియన్గా నిర్ణయించి హథీరాంజీ మఠం ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా మ్యాపింగ్ చేయబడింది. తిరుపతి నగర నడిబొడ్డున తీర్థకట్ట వీధిలో వందలకోట్లు విలువ చేసే పుష్పతోట అన్యాక్రాంతం కాకుండా సిపిఎం కాపాడింది. ఆ తరువాతి కాలంలో సిపిఎం పోరాట ఫలితంగా మహారాష్ట్రలో 296 ఎకరాలు, తమిళనాడులో 162 ఎకరాలు, ఎపిలో 1634 ఎకరాలు ఆస్తులు, ఇతర అనేక ప్రాంతాలలో ఉన్న ఆస్తులకు రికార్డును తయారు చేశారు. నాడు నియమితులైన ఉన్నతాధికారి ముక్తేశ్వర రావు కృషి కారణంగా వేలకోట్ల విలువ చేసే హథీరాంజీ ఆస్తులు పరిరక్షించబడ్డాయి. వాస్తవ పరిస్థితి ఇది కాగా ఇటీవలి కాలంలో హథీరాంజీ మఠం భూముల ఆక్రమణలకు ప్రభుత్వ పెద్దలు, అధికార పార్టీ నేతలు, రియల్టర్లు, పోలీసులు సంయుక్తంగా పాల్పడుతున్నారు. ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మఠం భూమిలో గత ప్రభుత్వ హయాం నుంచి నేటి వరకూ దర్జాగా భూములు ఆక్రమించుకోవటమే కాక, ఇందులో పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీల నేతలు బరితెగించి విల్లాలు నిర్మించుకుంటున్నా అటువేపు కన్నెత్తి చూసే సాహసం సంబంధిత అధికారులు చేయలేకున్నారు. ఎంకె నాయుడు కాలనీలో యదేచ్ఛగా ఆక్రమణలు సాగిపోతున్నాయి. సర్వే నెం : 242/బిలో, సర్వే నెం : 242, సర్వే నెం : 145, సర్వే నెం : 147-1 తదితరాలలో వందల ఎకరాలు భూములు అన్యాక్రాంత మయ్యాయి. ప్రశ్నించిన మఠం అధికారులను కూటమి ప్రభుత్వ హయాంలో బట్టలు ఊడదీయించి, మోకాళ్లపై కూర్చుని పెట్టి కబ్జాదారులు బెదిరింపులకు గురి చేసినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవటం దారుణం. మఠం భూములు ప్రజలకు, ప్రభుత్వానికి, మఠానికి, టిటిడికి ఉపయోగపడకుండా ఆక్రమణ దారులు వందల కోట్లు సంపాదించుకోవటానికి వనరుగా మారిపోయింది. మఠం భూములను రాష్ట్ర ప్రభుత్వం కాపాడి ప్రజోపయోగంగా మార్చాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. లేని పక్షంలో మఠం భూములను ప్రజోపయోగంగా మార్చటానికి సిపిఎం ప్రత్యక్ష కార్యాచరణను నిర్ణయించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాము. తిరుపతి యశోదానగర్లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ మీడియా సమావేశంలో జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, కందారపు మురళి, టి.సుబ్రమణ్యం, ఎ.పుల్లయ్య, ఎస్.జయచంద్రలు పాల్గొన్నారు.

# వైద్య, విద్య, పరిశోధన రంగాల్లో అగ్రగామిగా స్విమ్స్..!

## -- స్విమ్స్ 14వ స్నాతకోత్సవంలో యన్.యం.సి చైర్మన్ డా॥ అభిజిత్ చంద్రకాంత్ షేత్..

## -- స్విమ్స్ లో అత్యున్నత వైద్య ప్రమాణాలు- టి.టి.డి ఇ.వో ముద్దాడ రవిచంద్ర..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: (తిరుపతి)

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) రోగులకు వైద్యసేవలందించడం. వైద్య విద్య పరిశోధన రంగాల్లో అగ్రగామిగా ఉందని నేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ అభిజత్ చంద్రకాంత్.షేత్ తెలిపారు. స్విమ్స్ 14వ స్నాతకోత్సవం. శుక్రవారం ఉదయం 11.00 గంటలకు, టి.టి.డి. మహతి ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానములు పాలకమండలి కార్యనిర్వాహణాధిగారి ముద్దాడ రవిచంద్ర అధ్యక్షత వహించారు. ఎన్.టి.ఆర్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డా॥ చంద్రశేఖర్, తిరుమల తిరుపతి దేవస్థానములు బోర్డు సభ్యులు మరియు స్విమ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ఎన్. సదాశివరావు, ముఖ్య అతిథిగా న్యూఢిల్లీలోనినేషనల్ మెడికల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ అభిజాత్ చంద్రకాంత్ షేత్ , ఎ.పి. మెడికల్ కౌన్సిల్ సభ్యులు డా॥ శ్రీహరి రావు, స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి. కుమార్. స్విమ్స్ డీన్ డా॥ అలోక్ సచిన్, ఇన్చార్జ్ రిజిస్ట్రార్ డా॥ శిల్పా కడియాల మరియు స్విమ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు సర్జికల్ అంకాలజి విభాగాధిపతి డా॥ హెచ్. నరేంద్ర అనస్థీషియా ప్రొ॥ డా॥ జానకి సుభద్ర సంయుక్తంగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అభిజాత్ చంద్రకాంత్ షేత్ మాట్లాడుతూ... "స్నాతకోత్సవం కేవలం ఉత్సవం కాదు, వైద్య విద్యార్థుల జీవితంలో ఒక కీలకమైన మైలురాయి అని తెలిపారు. మీరు ఇకపై ప్రాణాలను కాపాడే బాధలను తగ్గించే, మానవ గౌరవాన్ని నిలబెట్టే వైద్యులుగా ఎదుగుతున్నారు. అని అన్నారు. సంస్థ అందిస్తున్న ఆధునిక వైద్య సేవలు, పరిశోధన, మరియు నైపుణ్యం గల వైద్యులను తయారు చేయడంలో స్విమ్స్ పాత్రను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఆంధ్రప్రదేశ్ తో పాటు పరిసర రాష్ట్రాలకు తృతీయ స్థాయి వైద్య సంరక్షణ అందించడంలో స్విమ్స్ ఒక కీలక స్తంభంగా నిలుస్తోందని పేర్కొన్నారు. పట్టభద్రులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వైద్య వృత్తిలో మీరు నైతిక విలువలు, కరుణ, మరియు నిబద్ధతతో ముందుకు సాగాలి" అని సూచించారు. తల్లిదండ్రుల అచంచలమైన మద్దతు ఈ విజయానికి మూలమని ఆయన అభినందించారు. వైద్యులు జ్ఞానంతో పాటు సామాజిక, ఆధ్యాత్మిక భావాలను పెంచుకొని భావోద్వేగ నియంత్రణ పాటించాలని తెలిపారు. అనంతరంతిరుమల తిరుపతి దేవస్థానముల ఈవో ఎం. రవిచంద్ర మాట్లాడుతూ 1993లో నందమూరి తారక రామారావు ఆలోచనతో ప్రారంభమైన సంస్థ స్విమ్స్ అని, 1995లో విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకుందని చెప్పారు. 2014లో శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రారంభమై, మహిళా వైద్య విద్యకు కొత్త దిశను చూపిందన్నారు. స్విమ్స్ ఈ రోజు ఆంధ్రప్రదేశ్ తో పాటు పొరుగు రాష్ట్రాలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తూ కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ యూరాలజీ, క్యాన్సర్ చికిత్స వంటి విభాగాల్లో సమగ్ర సేవలను అందిస్తోందన్నారు. ఎన్.ఎ.బి.హెచ్, ఎన్.ఎ.బి.ఎల్. నర్సింగ్ ఎక్స్ లెన్స్,అక్రిడిటేషన్లు పొంది అత్యున్నత వైద్య ప్రమాణాలు పాటిస్తున్న ఏకైక సంస్థగా నిలిచినందుకు గర్వంగా ఉందని తెలియజేశారు. తదుపరి ఎన్.టి.ఆర్ యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డా॥ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. శ్రీవారి పాదాల చెంత ఉన్న స్విమ్స్ వైద్య విద్యను అభ్యసించడం విద్యార్థులు పూర్వజన్మ సుకృతమన్నారు. పట్టాలు అందుకున్న వైద్యులు పేదరోగులకు అత్యుత్తమ వైద్యసేవలందించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. నిస్వార్థ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లకు స్విమ్స్ అవార్డులు అందించాలని కోరారు.స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా॥ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ.. స్విమ్స్ కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలతో పాటు శ్రీవారి ఆశీస్సులు అందుతున్నట్లు పేర్కొన్నారు. నందమూరి తారకరామా రావు ప్రారంభించిన స్విమ్స్ అభివృద్ధికి ప్రస్తుత ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎనలేని సహకారం అందిస్తున్నారని వెల్లడించారు. విద్యార్థులు గురువు నుండి జ్ఞానాన్ని మాత్రమే స్వీకరించాలని, బలహీనతలను పక్కన పెట్టాలని సూచించారు. అలాగే స్విమ్స్ హాస్పిటల్ అభివృద్ధికి పాలకమండలి ద్వారా అదనంగా 60కోట్లు మంజూరు చేసిన టి.టి.డి. చైర్మన్ బి.ఆర్. నాయుడు కి, ఈ.వో ముద్దాడ రవిచంద్రకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానములు బోర్డు సభ్యులు మరియు స్విమ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ఎన్.సదాశివరావు మాట్లాడుతూ.. పింక్ బస్ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ శిభిరాలు నిర్వహించి క్యాన్సర్ ముందస్తు అవగాహన కార్యక్రమాలు, ఉచిత పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. టిటిడి ఆధ్వర్యంలో క్యాన్సర్ కేర్ సెంటర్, కొత్త హాస్టల్, కార్డియో, న్యూరో బ్లాక్ నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో 548 మంది విద్యార్థులకు డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టాలు అందజేశారు. వీరిలో యూనివర్శిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వైద్య విద్యార్థులకు 18 మందికి గాను 16 మంది వైద్యులకు బంగారు పతకాలు మరియు ఒకరికి మెరిట్ సర్టిఫికెట్, మరొకరికి నగదు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా స్నాతకోత్సవానికి విచ్చేసిన అతిధులను శాలువ, శ్రీవారి ప్రతిమతో కూడిన జ్ఞాపికలను అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా॥ రామ్, డా. అల్లాడి మోహన్, వివిధ విభాగాధిపతులు, కళాశాల ప్రిన్సిపాల్స్, వైద్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.





# వాడవాడలా,ఘనంగా జాతీయపంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలం ఎలమండ్యం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి, అధికారులకు, సచివాలయం సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు , గ్రామస్తులకు,పంపిణీ చేశారు, అనంతరం





పంచాయతీరాజ్ పాలనావ్యవస్థ గ్రామస్థాయి నుంచే ప్రారంభమైందని, జాతీయపంచాయతీవ్యవస్థ ప్రాముఖ్యతను, గుర్తు ఎంపీడీవో రవిచంద్ర మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా అభివృద్ధిలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని సచివాలయ సిబ్బంది, అధికారులు సమన్వయంతో వీధి దీపాల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. గ్రామ పరిశు సేవలను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కొనుగోలు కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని

చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పంచాయతీలు పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల ఆయన పేర్కొన్నారు. ఈవో సుజాత మాట్లాడుతూ, సమస్య, డ్రైనేజీ కాలువలు, గ్రామ పారిశుధ్యంలపై, భ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పంచాయతీ స్వచ్ఛరథం ద్వారా,తడి చెత్త, పొడిచెత్తను కోరారు,అనంతరం టిడిపి సీనియర్ నాయకులు

చెర్లోపల్లిసుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ, పంచాయతీల బలోపేతానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు అందిస్తున్న సహకారాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ రామ్మూర్తి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కాలేశా, వీఆర్వో కంద, 186బూత్ కన్వీనర్ బాల,సచివాలయం సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు , గ్రామస్తులుపాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ నిర్వహించిన గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు

ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజలు తెలియజేసిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తున్నామని కొంతమంది ప్రతిపక్ష నాయకులు పేద ప్రజలను రెచ్చగొట్టి సమస్యలు సృష్టిస్తున్నారని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని పీ4 కార్యాలయంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు పలు శాఖల అధికారులు నాయకులు పాల్గొన్నారు మండలంలోని పలు గ్రామాల ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే కి అర్జీలు సమర్పించి తెలియజేశారు కొన్ని సమస్యలను అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను మున్సిపల్ రెవెన్యూ విద్యుత్ శాఖల్లో పూర్తిస్థాయిలో పరిష్కరించడం జరిగిందని తెలిపారు కొన్ని ల్యాండ్ సమస్యలు కోర్టులో ఉన్నాయని కొంతమంది ప్రతిపక్ష నాయకులు పేద ప్రజలను రెచ్చగొట్టి సమస్యలను సృష్టిస్తున్నారని అటువంటి వారిని ప్రజలు నమ్మవద్దని సూచించారు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ,ఎంపీడీవో మధుసూదన్ ,తాసిల్దార్ ప్రసాద్ పలు శాఖల అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించండి.

## -ఇంచార్జి కమిషనర్ శారదా దేవి..



ప్రజాభూమి తిరుపతి 24:

నగరసాలక సంస్థ పరిధిలో ప్రతి రోజు నీటి సాంద్రత పరీక్షలు నిర్వహించి, ప్రజలకు సురక్షితమైన నీరు అందించాలని ఇంచార్జి కమిషన్ శారదా దేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని తాతయ్యగుంట, మల్లయ్యకుంట కట్ట, గోదాదేవి మార్గం, అంకురా రోడ్డు తదితర ప్రాంతాలను ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, హెల్త్ అధికారులతో కలసి ఇంచార్జి కమిషనర్ పరిశీలించారు. కాలువల్లో చెత్త ఎక్కువగా ఉందని, నీరు తగినన్ని సరఫరా చేయాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో నీటి అవసరం ఎక్కువగా ఉంటుందని, ప్రజలకు సరిపడేన్ని నీరు సరఫరా చేయాలని తెలిపారు. అలాగే ప్రతి రోజు నీటి సాంద్రత పరీక్షలు చేయాలని తెలిపారు. రుతుపవనాల వల్ల వర్షాలు రానున్నాయని కాలువల్లో ఎక్కడా మురుగునీరు నిలవకుండా సిల్ట్ తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో ఉన్న చెత్తను తొలగించి, ప్లాట్ వారికి నోటీసులు ఇచ్చి, నగదు వసూలు చేయాలని సూచించారు. గంగమ్మ ఆలయం వద్ద పారిశుధ్య పనులను పరిశీలించి, జాతరలో జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. స్వీయ గణన వేగవంతం చేయాలని సచివాలయం కార్యదర్శులు, సిబ్బందిని ఆదేశించారు. ఇంచార్జి కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజనీర్ తులసికుమార్, డి.ఈ.లు రాజు, లలిత, ఏసీపీ లు మూర్తి, పార్వతి ప్రియ, రెవిన్యూ అధికారులు, సచివాలయ, పారిశుధ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# "స్వచ్ఛ రథానికి బ్రహ్మరథం -- వీఎస్‌పురం పంచాయతీలో గృహిణుల నుంచి విశేష స్పందన"





ప్రజాభూమి ప్రతినిధి: బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి. ఎన్ కండ్రిగ మండలంలో స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం చేపట్టిన "స్వచ్ఛ రథం" కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో మండలానికి ఈ ప్రత్యేక స్వచ్ఛ రథాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వి.ఎస్.పురం పంచాయతీతో పాటు వివిధ గ్రామాలలో స్వచ్ఛ రథం పర్యటిస్తూ, పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్, వ్యర్థ పదార్థాలను సేకరిస్తోంది. ఈ వ్యర్థాలను అందజేసిన గృహిణులకు ప్రతిగా గృహోపకరణాలు అందించడం విశేషం. ఈ వినూత్న కార్యక్రమానికి వి.ఎస్.పురం గ్రామ గృహిణులు బ్రహ్మరథం పట్టి, పెద్దఎత్తున పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు కువాకొల్లి, రంగయ్య మాట్లాడుతూ, "పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజల్లో అవగాహన పెంచడమే ఈ కార్యక్రమం లక్ష్యం. గ్రామస్థులు స్వచ్ఛ రథానికి విశేష సహకారం అందిస్తున్నారు" అని తెలిపారు. మండలంలోని 28 గ్రామ పంచాయతీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, స్వచ్ఛమైన వాతావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో వెంకటరత్నమ్మ పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ మహిళలకు ఉపయోగకరంగా ఉండటం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతను పెంపొందించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ స్వచ్ఛ రథం కార్యక్రమం ఆదర్శప్రాయంగా నిలుస్తోందని, ప్రజల సహకారంతో ఇది మరింత విజయవంతం కావాలని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేసవి తీవ్రత దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి దేవస్థానం ఈఓ కి చైర్మన్ కి వినతి పత్రం అందజేసిన జనసేన నాయకులు




ప్రజా భూమి ప్రతినిధి

- శ్రీకాళహస్తి ఆలయం

శ్రీకాళహస్తి దేవస్థానంలో వేసవి తీవ్రత దృష్ట్యా దేవస్థానం 4వ గేటు నుండి బయటకి వచ్చే భక్తులు 1వ గేటు వద్దకు చెప్పులు లేకుండా నడుస్తూ కాళ్ళు కాలి అవస్థలు పడుతుండడంతో వారి సౌకర్యార్థం కార్పెట్లు ఏర్పాటు చేసి నిరంతరం నీటితో తడపవలసిందిగా ఈఓ ని మరియు చైర్మన్ ని కోరడం జరిగింది. అలాగే 1, 2, 3 వ గేట్ల నుండి ఆలయంలోకి ప్రవేశించిన భక్తులు బయటికి వచ్చే సమయంలో ఏ గేటు నుండి బయటకి వెళ్ళాలో తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. అలాగే అన్నదానం నుండి బయటకి వచ్చే సమయంలో అడ్మినిస్ట్రేటివ్ భవనం వద్ద కాళ్ళు కాలుతుండడంతో అక్కడ కూడా కార్పెట్ ఏర్పాటు చేయవలసిందిగా కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన ఆలయ ఈవో. చైర్మన్ ఒకటి రెండు రోజులలో తగు జాగ్రత్తలు తీసుకుని భక్తులకు ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జయప్రకాష్, కుమార్, మహేష్, డిల్లీ బాబు, రఘు, చిరంజీవి, మోహన్, రాఘవ, నారాయణ తదితరులు పాల్గొన్నారు

# దృష్టిలోపాన్ని అరికట్టేందుకు కంటి అద్దాలు పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

కోట మండలం గూడలి పంచాయతీ పరిధిలోని చంద్రశేఖరపురం గ్రామంలోని సచివాలయం వద్ద శుక్రవారం చెశీదోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో దృష్టిలో ఉన్న వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ముందుగా స్వర్గీయ ముప్పు వరకు వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజల్వన చేసారు. కంటి వైద్య శిబిరంలో దృష్టిలోపం ఉన్న 20 మందిని గుర్తించి వారికి ప్రత్యేకమైన కంటి అద్దాలు తయారుచేసి ఈరోజు గ్రామపంచాయతీ కార్యదర్శి జ్యోతి ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి, వివేకానంద యువజన సంఘం నాయకులు సారంగం సాయి, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు చిరంజీవి గ్రామస్తులు దృష్టిలోపమున్న వారు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

శనివారం 25 ఏప్రిల్ 2026


## మినీ గురుకులం వార్షికోత్సవ వేడకలు ఘనంగా నిర్వహించిన హెడ్మాస్టర్ కె వి రజిని కుమారి ...

### ముఖ్య అతిథి మరియు ప్రోగ్రామ్ దాత శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ పాల్గొని సామూహిక జన్మదినాలు నిర్వహించి ఆ తదుపరి బహుమతులు అందజేశారు...

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



నెల్లూరు జిల్లా గూడూరు రెండో పట్టణంలోని ఎస్టి మినీ గురుకుల పాఠశాల (బాలికలు) నందు వార్షికోత్సవ వేడుకలు మినీ గురుకులం హెడ్మాస్టర్ కె వి రజిని కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ కృష్ణ సేవా సమితి ఫౌండర్ చైర్మన్ , తిరుపతి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షుడు మరియు జీవన్ థాన్ అవయవ దానం డోనార్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ గారు హాజరై వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి మరియు ప్రోగ్రామ్ దాత డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ పిల్లలు ఎంతో క్రమశిక్షణతో భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో ఉన్నత విద్యలు అభ్యసించి బంగారు భవిష్యత్తు ఏర్పాటు చేసుకొని మీ తల్లిదండ్రుల కల నెరవేర్చాలని తెలిపారు.... అదే విదంగా రోడ్డు ప్రమాదాలు దాని నివారణకి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది.... ఆ తదుపరి ఏప్రిల్ నెలలో జన్మించిన 10 మంది విద్యార్థులచే ప్రతి నెల క్రమం తప్పకుండా జరిగే సామూహిక జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.అలాగే కార్యక్రమంలో విద్యార్థునలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ కె వి రజిని కుమారి దాత మరియు ముఖ్య అతిథి డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు మరియు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల మార్కెట్ ను పరిశీలించిన ఎమ్మెల్యే

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



గూడూరు పట్టణంలోని ఐసిఎస్ రోడ్ లో నిర్మాణం పూర్తయి నిరుపయోగంగా ఉన్న కూరగాయల మార్కెట్ ను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పరిశీలించారు ప్రారంభం కాకుండా ఉండడానికి గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కిరణ్ కుమార్ ,మస్తాన్ నాయుడు ,శ్రీనివాసులు ,వైయస్సార్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు టూటౌన్ సీఐ మాలకొండయ్యకు శుభాకాంక్షల వెల్లువలి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్ నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన మాలకొండయ్యను జిల్లా మరియు గూడూరు డివిజన్ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు ఏసుపాక పెంచలయ్య, రావూరు సురేంద్ర, టీడీపీ తెలుగు యువత నాయకులు శ్రీపాదం ఉదయ్ కుమార్, నియోజకవర్గ కార్యదర్శి అంకిరెడ్డి రమేష్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐను పూలమాలలతో ఘనంగా సత్కరించిన నాయకులు, పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు. ఇందుకు సీఐ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ చట్టపరిధిలో బాధితులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## గూడూరు మత్స్యశాఖ కార్యాలయానికి తాళం..

### మధ్యాహ్నం 12 దాటినా తెరుచుకోని తలుపులు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,



నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని మత్స్యశాఖ సహాయ సంచాలకుల (ఏడీ) కార్యాలయంలో అధికారుల బాధ్యతారాహిత్యం పరాకాష్టకు చేరింది. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలు దాటినా కార్యాలయానికి తాళం వేసి ఉండటం నిర్లక్ష్యం ఏపాటిదో అర్థం



చేసుకోవచ్చు. లైసెన్సుల రెన్యూవల్, ప్రభుత్వ పథకాల దరఖాస్తుల వంటి అత్యవసర పనుల కోసం వచ్చే బాధితులు, ఆ కార్యాలయం సిబ్బంది కనీస సమయపాలన పాటించకపోవడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని, తరచూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సమయ పాలన పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## మహిళా కళాశాల ఏర్పాటుకు సిఆర్ రెడ్డి ఎనలేని కృషి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు లోని డి ఆర్ డబ్ల్యు మహిళా కళాశాల ఏర్పాటు కొరకు డాక్టర్ సి.ఆర్.రెడ్డి అల్లారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి ఎంతో కృషి చేశారని వారి కృషి ఫలితంగా వేలాదిమంది ఆడపిల్లలు బాగా చదువుకునే ఉన్నత స్థాయిలో ఉన్నారని డాక్టర్ సిఆర్ రెడ్డి కుమార్తె డాక్టర్ రోహిణి వెల్లడించారు. డాక్టర్ సిఆర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గూడూరు పట్టణంలోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో ఉన్న సిఆర్ రెడ్డి విగ్రహానికి ఆయన కుమార్తె డాక్టర్ రోహిణి పూలమాలవేసి నివాళులర్పించారు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ డి ఆర్ డబ్ల్యు మహిళా కళాశాల ఏర్పాటు కొరకు డాక్టర్ సిఆర్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి చేసిన కృషి మరువలేనిదని ఆడపిల్లలు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కళాశాల ఏర్పాటు చేశారని గుర్తు చేశారు డాక్టర్ మెహర్ మణి కళాశాలను ఎంతో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లారని ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఇలాగే రాబోయే రోజుల్లో కూడా కళాశాలకు ఇంకా గుర్తింపు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతరావు, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మాముండూరులో వైభవంగా నాగ దేవత విగ్రహ ప్రతిష్ట

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

భక్తిశ్రద్ధలతో గ్రామదేవత నాగాలమ్మకు ప్రత్యేక పూజలు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం మాముండూరు గ్రామంలో గ్రామస్తుల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారమై కొలువైన గ్రామదేవత శ్రీ నాగాలమ్మ ఆలయంలో శుక్రవారం నాగ విగ్రహ ప్రతిష్టా మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం శుభ ముహూర్తాన ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నాగ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సందర్భంగా అమ్మవారికి, నూతనంగా ప్రతిష్టించిన నాగ విగ్రహానికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. తమ గ్రామం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామస్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కుట్రపాకం శ్రీనివాసులు, సుగుణ, సంపూర్ణమ్మ, మణి, రామాంజనేయులు, రాజేశ్వరి, నాగరాజు, సుధాకర్, మునిరాజ తదితరులు పాల్గొన్నారు.



## తిరుమూరులో ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహణ

ప్రజాభూమి ప్రతినిధి వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం తిరుమూరు గ్రామంలో పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం తిరుమూరు పంచాయతీ ప్రత్యేక అధికారి దీప ఆధ్వర్యంలో తిరుమూరు పంచాయతీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కుంచం దయాకర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామీణాభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.గ్రామస్థాయి పాలన బలోపేతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన అన్నారు."పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామాలు స్వయం సమృద్ధిగా మారాలి. ప్రతి ఇంటికీ మౌలిక సదుపాయాలు చేరేలా పారదర్శక పరిపాలన జరగాలి. ప్రజల అవసరాలను గుర్తించి, వేగంగా స్పందించే విధంగా గ్రామ పాలన ఉండాలి" అని దయాకర్ తెలిపారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. పంచాయతీ పరిధిలోని అన్ని ప్రాంతాలకు తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని దయాకర్ సూచించారు.ఈ సందర్భంగా వాకాడు మండల వ్యవసాయ అధికారి తిరుమూరు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి దీప మాట్లాడుతూ,"గ్రామ అభివృద్ధి కోసం అందరి సహకారంతో పంచాయతీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తాము"అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, మహిళా పోలీస్ , సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## నీట్. యూజీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు..

ప్రజా భూమి ప్రతినిధి

తిరుపతి కలెక్టరేట్.



మే నెల 03 న జరగనున్న నీట్ యూజీ 2026, వ్రాత పూర్వక నిర్వహణ పరీక్షల నిర్వహణ కు పగడ్బందీగా ఏర్పాట్లు : మే నెల 03 న జరగనున్న నీట్ యూజీ), 2026 వ్రాత పూర్వక నిర్వహణ పరీక్షల నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయడమైనదని జిల్లా రెవెన్యూ అధికారి తెలియజేసారు. జిల్లాలో మొత్తము 09 పరీక్ష కేంద్రాలలో 4542 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. నీట్ యూజీ,2026 వ్రాత పూర్వక పరీక్షల నిర్వహణకు సంబంధించిన లైసన్ అధికారులు, జిల్లా నోడల్ అధికారి మరియు సిటీ కోఆర్డినేటర్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నం.1, తిరుపతి, సెంటర్ సూపర్వైజర్లు మరియు సంబందిత ఆదికారులతో శుక్రవారం మద్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సమీక్ష సమావేసము నిర్వహించారు. పరీక్షలు మ 02.00 నుండి మ 05.00 వరకు నిర్వహించబడునని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, త్రాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు మరియు లైసన్ అధికారులు, జిల్లా నోడల్ అధికారి మరియు సిటీ కోఆర్డినేటర్, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నం.1, తిరుపతి, సెంటర్ సూపర్వైజర్లు , సంబందిత అధికారులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రముల వివరాలు:

1. పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ నం.1, తిరుపతి.
2. ఎస్.వి.యు క్యాంపస్ స్కూల్, బాలాజీ కాలనీ, తిరుపతి.
3. ఎస్.జి.ఎస్ ఆర్ట్స్ కళాశాల, లక్ష్మీపురం సర్కిల్, తిరుపతి
4. ఎస్.జి.ఎస్ హై స్కూల్, భవానీ నగర్, తిరుపతి.
5. శ్రీ పద్మావతి బాలికల ఉన్నత పాఠశాల, బాలాజీ కాలనీ, తిరుపతి.
6. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం, పద్మావతి నగర్, తిరుపతి.
7. ఎస్.వి జూనియర్ కళాశాల, సంస్కృత విద్యాపీఠం సమీపంలో, తిరుపతి.
8. ఎస్.వి. ఆర్ట్స్ కళాశాల -- వింగ్ ఎ, బాలాజీ కాలనీ, తిరుపతి.
9. ఎస్.వి. ఆర్ట్స్ కళాశాల -- వింగ్ బి, బాలాజీ కాలనీ, తిరుపతి.

## రేణిగుంట బస్టాండ్ వద్ద, వృధాగా వెలసిన చలివేంద్రం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



"నీళ్ల కోసం చలివేంద్రం పడిగాపులు" రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా తాగునీటి కోసం చలివేంద్రం గత వారం రోజులుగా పడిగాపులు కాస్తుంది. ఎవరో తెలియదు కానీ , బహుశా రాజకీయ పార్టీ నాయకులే అయి ఉండొచ్చు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసి త్రాగునీళ్లు ఏర్పాటు చేయలేకపోయారు. అసలే వేసవికాలం ప్రజలు బస్టాండ్ పరిసరాల్లో తాగునీటి కోసం అల్లాడుతున్నారు. ఏప్రిల్ నెల కావస్తోంది, చలివేంద్రం ఏర్పాటు చేసిన వారు ఇకనైనా మంచినీళ్లు ఏర్పాటు చేసి ప్రయాణికుల దాహార్తి తీర్చాల్సిన అవసరం ఎంతైనా పలువురు కోరుతున్నారు.

## బస్సు ఎక్కే సమయంలో విషాదం... ఆర్టీసీ డ్రైవర్ మృతి



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట మండలంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ దుర్మరణం చెందాడు. వివరాల ప్రకారం గుత్తివారిపల్లి గ్రామానికి



చెందిన లక్ష్మీపతి నాయుడు (57) విధి నిర్వహణలో భాగంగా ఉదయం శ్రీకాళహస్తి--రేణిగుంట ప్రధాన రహదారిపై వెదళ్లచెరువు సమీపంలోని ఉగాది హోటల్ వద్ద బస్సు ఎక్కేందుకు ప్రయత్నించుచుండగా ప్రమాదం చోటుచేసుకుంది. శ్రీకాళహస్తి వైపు నుంచి వచ్చిన ాూా40్గ 0509 నంబరు గల ఆర్టీసీ బస్సును ఆపేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో, వెనుక నుంచి ుచీ 52 ాూఖీ 4088 నంబరు గల లారీని డ్రైవర్ కార్తీక్ చెల్లవేల్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి లక్ష్మీపతి నాయుడు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆయన తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మృతి చెందారు. అదే సమయంలో లారీ బస్సును వెనుక నుంచి ఢీకొనడంతో రెండు వాహనాలకు నష్టం వాటిల్లింది. లారీ డ్రైవర్కు గాయాలు కావడంతో 108 అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై రేణిగుంట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు

## రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రత్యేక డ్రైవ్, తనిఖీలలో 9 కేసులు నమోదు

- ట్రాఫిక్ అంతరాయం కలిగించిన 7 కేసులు నమోదు.
- కోర్టు ద్వారా మొత్తం రూ. 92,100/- జరిమానా విధింపు.
- ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు.



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, ఐపిఎస్., వారి ఆదేశాల మేరకు, తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ పర్యవేక్షణలో తిరుపతి పట్టణంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే లక్ష్యంతో ట్రాఫిక్ పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా, తాగి వాహనం నడిపిన 9 మంది వాహనదారులపై కేసులు నమోదు చేయబడినవి. అలాగే ట్రాఫిక్కు అంతరాయం కలిగించిన 7 మందిపై



కేసులు నమోదు చేయడం జరిగింది. వాహన తనిఖీలలో పట్టుబడిన డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను గౌరవ 1వ స్పెషల్ జ్యుడిషల్ మేజిస్ట్రేట్ కోర్టు, తిరుపతి, ధనలక్ష్మి సమక్షంలో విచారణ జరిపి, 9 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున మొత్తం రూ.90,000/- జరిమానా విధించారు. అలాగే ట్రాఫిక్కు అంతరాయం కలిగించిన 7 మందికి ఒక్కొక్కరికి రూ.300/- చొప్పున మొత్తం రూ.2,100/- జరిమానా విధించారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే వారిపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని ట్రాఫిక్ పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షితంగా ప్రయాణించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## వారానికి ఒకరోజు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం.. నాయుడుపేటలో ఘనంగా 'ప్రజా దర్బార్'

ప్రజాభూమి ప్రతినిధి నాయుడుపేట టౌన్

నాయుడుపేట మండల అభివృద్ధి కార్యాలయం వేదికగా శుక్రవారం 'ప్రజా దర్బార్' కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా జరిగింది. సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ ఈ కార్యక్రమంలో పాల్గొని, నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు. అన్ని శాఖల అధికారులతో కలిసి నిర్వహించిన ఈ గ్రీవెన్స్లో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పరిపాలన సాగుతోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు అందిన 850 అర్జీల్లో 527 ఫిర్యాదులకు విజయవంతంగా పరిష్కారం చూపామని వెల్లడించారు. మిగిలిన అర్జీలను ఆన్లైన్ ద్వారా నిరంతరం ఫాలో-అప్ చేస్తూ అధికారులను జవాబుదారీ చేస్తున్నట్లు తెలిపారు.సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, మరియు పెన్షన్ల పెంపు గురించి వివరించారు. ముఖ్యంగా వృద్ధులకు 4000, వికలాంగులకు ?6000 పెన్షన్లు అందిస్తూ పేద ప్రజల ఆరోగ్యం, ఆహార అవసరాలకు అండగా నిలుస్తున్నట్లు తెలిపారు.ఇళ్ల పట్టాల కోసం వస్తున్న అర్జీలపై స్పందిస్తూ, ప్రభుత్వ స్థలాలను సర్వే చేసి అర్హులైన పేదలందరికీ ఇళ్ల పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. మౌలిక సదుపాయాలు: గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన అభివృద్ధిని గాడిలో పెడుతూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా గత రెండు ఏళ్లలో నియోజకవర్గంలో 4 కోట్ల 68 లక్షల రూపాయల మేర పేదలకు వైద్య సాయం అందించామని గుర్తు చేశారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

శనివారం 25 ఏప్రిల్ 2026


# బీటెక్ రవి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు

## రైతుల కోసం ప్రజల కోసం శ్రమించే నాయకుడు ఎంపీ అవినాష్ రెడ్డి

## అవినాష్ రెడ్డిని ఇష్టానుసారంగా మాట్లాడడం మంచి పద్దతి కాదు -లింగాల మండల వైకాపా నాయకులు

ప్రజాభూమి,పులివెందుల

బీటెక్ రవి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, రైతుల కోసం, ప్రజల కోసం శ్రమించే నాయకు డు వైఎస్ అవినాష్ రెడ్డి అనిలింగాల మండల కన్వీనర్ అంబకపల్లె బాబు రెడ్డి, నియోజ కవర్గ రైతు విభాగపు అధ్యక్షుడు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం జగన్ క్యాంపు కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నిన్నటి రోజున ఎంపీ అవినాష్ రెడ్డి లింగాల మండల రైతులు వేముల మండలం రైతులు చెరువులకు నీళ్లు వదలాలని అధికారుల తో మాట్లాడేందుకు వస్తే ఆయనను అభినందించా ల్సిన బీటెక్ రవి నోరు ఉంది కదా, అధికారం ఉంది కదా అని నీవు కొవ్వు పట్టి విర్రవీగుతున్నామని ఎంపీ కాదని వారన్నారు. చేతనైతే రైతులకు మేలు జరిగే విధంగా చేయాల తప్ప ఇష్టానుసారంగా మాట్లాడడం మంచి పద్ధతి కాదని వారు హితవు పలికారు. అధికారం ఎప్పటికీ శాశ్వతం కాదని అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ప్రజల కు మేలు చేస్తే ఆ పేరు శాశ్వతంగా నిలబడి పోతుందని వారన్నారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి చేస్తున్న మంచి పనులను చూసి మీరు ఓరవలేక నువ్వు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నావని వారన్నారు. అధికారం ఉండి కూడా ప్రభుత్వంతో మీరు డబ్బులు మోటార్లకు పెట్టించలేకపోతే ఎంపీ సొంత నిధులు పెడతానడం తప్పేముందన్నారు. చేతనైతే నువ్వుపెట్టు అంతేకానీ పనిచేసే వారిని చేయ నివ్వకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం పద్ధతి కాదన్నారు. వారం రోజుల లోపల మేము



చేపిస్తామని ప్రగల్బాలు పలుకుతున్నావని వారం రోజుల లోపల ఏ విధంగా చేపిస్తావని 15 లక్షల కట్టేందుకే తల ప్రాణం తోకకు వచ్చింది అన్నావు కదా, మళ్లీ రైతులకు ఏ విధంగా న్యాయం చేస్తావని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా మంచి పనులు చేసే వారిని ప్రోత్సహించాలి తప్ప నోరు ఉంది కదా అని అదుపుతప్పి మాట్లాడకూడదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సూర్యనారాయణ రెడ్డి,బాబా హుస్సేన్, వైకాపా నాయకులు నాగేందర్ రెడ్డి, భూపాల్ రెడ్డి,గంగాధర్ రెడ్డి,నాగేశ్వర్ రెడ్డి, గుణకనపల్లె సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరులో బస్టాండ్ మాయం - ఫుట్‌పాత్ ఆక్రమణలతో భక్తులకు ఇబ్బందులు, అధికారుల నిర్లక్ష్యం బహిర్గతం

ప్రజా భూమి తిరుచానూరు 24:

1. బస్టాండ్ పేరుతో ఉన్న ప్రదేశం -- వాస్తవానికి ఆక్రమణల కేంద్రము. తిరుచానూరులో ఉన్న బస్ స్టాప్ ప్రాంతం ప్రయాణికుల కోసం కాకుండా పూర్తిగా ఆక్రమణలకు గురైంది. ఫుట్‌పాత్‌పై ఆటో స్టాండ్ ఏర్పాటు కావడం వల్ల పాదచారులకు మార్గం లేకుండా పోయింది. ఇది ట్రాఫిక్ రద్దీకి, ప్రమాదాలకు దారి తీస్తోంది.

2. ఫుట్‌పాత్‌లు షాపులుగా మారిన దుస్థితి
పాదచారుల కోసం కేటాయించిన ఫుట్‌పాత్‌లను వ్యాపారులు ఆక్రమించి చిన్నచిన్న దుకాణాలుగా మార్చుకున్నారు. దీనివల్ల ప్రజలు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది, ఇది రోడ్డు భద్రతకు ముప్పుగా మారింది.

3. ఆటో స్టాండ్ అనధికార విస్తరణ
బస్ స్టాప్ సమీపంలో ఆటో డ్రైవర్లు అనధికారంగా స్టాండ్ ఏర్పాటు చేసి విస్తరించడం వల్ల ప్రయాణికుల కదలికలు అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. అధికారిక నియంత్రణ లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది.

4. అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు -- ఫలితం శూన్యం
స్థానికులు, భక్తులు ఎన్నిసార్లు సమస్యను అధికారుల



దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇది ప్రజలలో అసంతృప్తి, నిరాశను పెంచుతోంది.

5. భక్తులకు ప్రాథమిక సౌకర్యాల లేమి
తిరుచానూరుకు వచ్చే వేలాది మంది భక్తులకు బస్ స్టాప్ వద్ద కూర్చునేందుకు సీట్లు, ఎండ నుంచి రక్షణ కోసం షెల్టర్ వంటి కనీస సౌకర్యాలు లేవు. ఎండలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

6. పర్యాటక కేంద్రానికి తగిన వసతులు లేకపోవడం
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుచానూరులో ఈ పరిస్థితి ఉండటం పర్యాటక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భక్తుల అనుభవం దెబ్బతింటోంది.

7. అధికారుల నిర్లక్ష్య వైఖరి పై విమర్శలు
సమస్య స్పష్టంగా కనిపిస్తున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తూ ఉన్నారనే ఆరోపణలు వస్తున్నాయి. బాధ్యతారాహిత్య ధోరణి ప్రజల్లో ఆగ్రహం కలిగిస్తోంది.

8. తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్
అక్రమ ఆక్రమణలను తొలగించడం, ఫుట్‌పాత్‌లను స్వేచ్ఛగా చేయడం, భక్తులకు అవసరమైన షెల్టర్, కూర్చునే సౌకర్యాలు ఏర్పాటు చేయడం వంటి చర్యలను వెంటనే చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

9. ఉన్నతాధికారుల జోక్యం అవసరం
స్థానిక స్థాయిలో చర్యలు లేకపోవడంతో ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. తిరుచానూరులో భక్తుల సౌకర్యాలపై తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. వెంటనే చర్యలు తీసుకోకపోతే పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉంది. ప్రజల భద్రత, సౌకర్యాల పరిరక్షణ కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి.

# బీసీలను మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

## రేపు జరగబోయే బీసీ గళం బహిరంగ సభను విజయవంతం చేద్దాం -వైకాపా బీసీ నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో బీసీ వర్గాలపై జరుగుతున్న అన్యాయాలు, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన అనంతపురంలో నిర్వహించను న్న బీసీ గళం బహిరంగ సభను విజయవంతం చేయాలని వైకాపా నాయకులు మాజీ చైర్మన్ రసూల్, మాజీ కోఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి, చెన్నూరు కార్తీక్, మాజీ కౌన్సిలర్ రాము యాదవ్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని వారు విమర్శించారు. బీసీల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పథకాలు నిలిచిపోయాయని, ఉపాధి అవకాశాలు తగ్గాయని, విద్య,సంక్షేమరంగాల్లో బీసీలకు అన్యాయం జరుగుతోందని వారు తెలిపారు. బీసీలకు గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 56 కార్పొరే షన్లు ఏర్పాటు చేసి 56 మంది చైర్మన్ లను నియమించడం జరిగిందన్నారు. బీసీలకు అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. ఎన్నికలకు ముందు బీసీలకు అవి చేస్తాం ఇవి చేస్తామని చెప్పిన చంద్రబాబు నాయు డు వాటిని తుంగలో తొక్కారని వారన్నారు.బీసీ వర్గాల హక్కుల కోసం గళమెత్తే వేదికగా ఈ బీసీ గళం సభ నిలవనుందని వారు తెలిపారు .నియోజ క వర్గం ఉన్న బీసీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తునహాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ బహిరంగ సభలో బీసీ వర్గాల సమస్యలను ప్రస్తావిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వబడు తుందని తెలిపారు. ప్రతి బిసి కార్యకర్త ఒక సైనికుడులా సభకు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

# ఆర్టీసీ ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



ప్రజాభూమి,పులివెందుల

ఆర్టీసీ ఉద్యోగులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి అని ఆర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, వైద్యులు శ్రీకాంత్ రెడ్డి,డిఎం ప్రేమ్ కుమార్ లు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో డ్రైవర్లకు, ఆర్టీసీ సిబ్బందికి ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు ఆరోగ్యంగా ఉంటేనే ప్రయాణికులను సురక్షితంగా గమ్య స్థనాలకు చేర్చవచ్చున్నారు. ప్రతి ఆరు నెలలకొకసారి వైద్య పరీక్షలను తప్పని సరి చేయించుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. సమయానికి ఆరోగ్యం తీసుకోవడం వలన షుగర్ బీపీని కంట్రోల్ చేయవచ్చు అన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమం లో ఆర్టీసీ డ్రైవర్లు,కండక్టర్లు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్యం తో దేశాభివృద్ధికి సాధ్యం

## మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి ,షఫీ నాయక్

ప్రజా భమి బ్యూరో అన్నమయ్య



గ్రామ స్వరాజ్యం తోనే దేశ అభివృద్ధ సాధ్యమని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ ఎన్ డి షఫీ నాయక్ పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి గ్రామ సచివాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం తోని దేశాభివృద్ధి సాధ్యమని ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు అభివృద్ధి చెందాలని గ్రామపంచాయతీ కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రెడ్డయ్య గ్రామపంచాయతీలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు భవిష్యత్తులో జరగబోవు లక్ష్యాలను మరియు పంచాయతీరాజ్ సంస్థల ప్రాధాన్యత ప్రజలకు వివరించారు, భారత రాజ్యాంగంలో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 1992లో స్థానిక స్వపరిపాలనకు రాజ్యాంగ హోదా కల్పించిందని అన్నారు గ్రామ మండల జిల్లా స్థాయిలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేశారని మహిళలకు 33% రిజర్వేషన్ ఎస్సీ ఎస్టీ వర్గాలకు ఆయా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి మైనార్టీ నాయకులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు రాజు మండల తెలుగు యువత అధ్యక్షులు కొలిమి పకీరయ్య సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# బీసీ బిడ్డ కుటుంబానికి ఆర్థికసాయం

## -రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



ప్రజాభూమి ప్రతినిధి,కడపలి : రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రాణాలు కోల్పోయిన జిల్లాలోని తొండూరు బీసీ హాస్టల్ విద్యార్థి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించనున్నట్లు జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. బిడ్డ చనిపోతే కన్నతల్లి పడే వేదన వర్ణనాతీతమని, ఆ శోకం నుంచి కోలుకోవడం అసాధ్యమని ఆవేదన వ్యక్తంచేశారు. పుట్టెడు దు:ఖంలో ఉన్న ఆ కుటుంబానికి తాము ఉన్నామనే భరోసా కల్పించడానికే ఈ చిన్నపాటి ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. వేంపల్లి మండల కేంద్రానికి చెందిన గురు ప్రణీత్ కుమార్(11) తొండూరు బీసీ హాస్టల్ ఉంటూ ఆరో తరగతి చదువుతున్నాడన్నారు. వేసవి సెలవులు ఇవ్వడంతో, అదే హాస్టల్ లో ఎనిమిదో తరగతి చదువుతున్న అన్నయ్య, తల్లితో కలిసి ఆటోలో సొంతూరు పయనమయ్యాడన్నారు. వాటర్ బాటిల్ కొని తిరిగి వస్తుండగా, టిప్పర్ లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో గురు ప్రణీత్ కుమార్ ప్రాణాలు కోల్పోవడం బాధాకర మన్నారు. పసి ప్రాయంలోనే విద్యార్థి విగతజీవిగా మారడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందన్నారు. ఇదే విషయం సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లగానే, బాధిత కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించాలని ఆదేశించారన్నారు. త్వరలోనే ఈ ఆర్థిక సాయం బాధిత కుటుంబానికి అందజేస్తామని ఇన్చార్జి మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేట్ పరం చేయడం మానుకోవాలి-డా. ఎన్.తులసి రెడ్డి

ప్రజాభూమి, కడప సిటీ:



ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేట్ పరం చేయుడం మానుకోవాలని కూటమి ప్రభుత్వానికి ఏపిసిసి మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ పరం చేయడం ద్వారా ప్రతిభావంతులైన పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం అవుతారన్నారు. సంబంధిత ఆసుపత్రుల్లో రోగులు ఉచిత వైద్యానికి నోచుకోరని వెల్లడించారు. మాజీ సీఎం ఎన్టీఆర్ ఆ విధానానికి వ్యతిరేకమన్నారు. వీటి నిర్వహణకు ప్రభుత్వం వద్ద నిధులు లేవని ఏపి సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు కేవలం సాకు మాత్రమే అన్నారు. అలాగే వీటి నిర్వహణ బాధ్యత ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలనే నిర్ణయం సరైంది కాదన్నారు. ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

# సీఎం చంద్రబాబు చొరవతోనే విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలు

## --ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాల ప్రక్రియ కొనసాగుతోందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 18 మంది లబ్ధిదారులకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. ఇప్పటివరకు రాష్ట్ర విద్యుత్ శాఖలో 500కు పైగా కారుణ్య నియామకాలు చేపట్టినట్లు ఆయన



వెల్లడించారు. ముఖ్యమంత్రి చొరవతోనే ఈ నియామకాలు వేగవంతంగా జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. కుటుంబాలను ఆదుకోవడం లక్ష్యంగా ఈ కారుణ్య నియామకాలు అమలు చేస్తున్నామని, అర్హులైన వారికి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... తాను విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎక్కువ మంది కారుణ్య నియామకాల కోసం తన వద్దకు వచ్చే వారని గుర్తు చేశారు. కొందరికి వయో పరిమితిలో బేధాలు ఉండటంతో ఈ విషయాన్ని వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. సీఎం కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. కారుణ్య నియామకాల విషయంలో వయస్సు, ఎక్కువ అయినా తక్కువ అయినా., వయో పరిమితికి సడలింపు ఇచ్చారని పేర్కొన్నారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 500పైనే కారుణ్య నియామకాలు చేపట్టగా, అందులో సుమారు 30 మందికి ప్రత్యేక అనుమతులు ఇచ్చామన్నారు. అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న విద్యుత్ పనులు మరింత వేగవంతం కావడానికి అవసరమైన ఉద్యోగుల నియామకం విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామని మంత్రి తెలిపారు. త్వరలోనే ఏఈ స్థాయిలో శాఖాపరమైన నియామకాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. పగలూ, రాత్రీ తేడా లేకుండా విధి నిర్వహణలో పాల్గొనే విద్యుత్ శాఖ ఉద్యోగులన్నా, ఆ శాఖన్నా.., సీఎం చంద్రబాబుకు ప్రత్యేక అభిమానమని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అందుకే కారుణ్య నియామకాల విషయంలో ప్రత్యేక అనుమతులు ఇచ్చారని తెలిపారు. విద్యుత్ ప్రమాద బాధితుల విషయంలోనూ తప్పొప్పులను బేరీజు వేసుకోకుండా ఎంతో సానుకూల దృక్పథంతో పరిహారం అందిస్తున్నట్లు చెప్పారు. తుఫానుల సమయంలో ఎస్పీడీసీఎల్ నుంచి వచ్చిన 1500 మంది సిబ్బంది గోదావరి, విశాఖ జిల్లాల్లో ప్రాణాలకు తెగించి విశేష సేవలందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# లారీ ఢీకొని వ్యక్తి మృతి

## - కేసు నమోదు చేసిన యస్ ఐ హారిక



ప్రజాభూమి, సిద్ధవటం: కడప-చెన్నై జాతీయ రహదారిపై మాధవరం గ్రామ సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముమ్మడి గుంటపల్లికి చెందిన నాగేశ్వరరెడ్డి (40) దుర్మరణం చెందారు. పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయించుకుని కుమారుడు శివసాయి రెడ్డితో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, రాజంపేట వైపు నుండి వస్తున్న లారీ వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో నాగేశ్వరరెడ్డిని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. ఆయన కుమారుడికి ఎడమ చేయి విరిగింది. మృతుని సోదరుడు లక్ష్మిరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలుగుదేశం సీనియర్ నాయకుడు ఈశ్వర్ రెడ్డిని పరామర్శించిన రెడ్డివారి గురవారెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

శుక్రవారం ఇటీవల మోకాళ్ళకు శస్త్ర చికిత్స చేయించుకున్న సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి .ని వారి స్వగృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి ఏర్పేడు మండల మాజీ అధ్యక్షులు పున్నారావు మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి జంగం తులసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులుగా ఎంపికైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు శుభాకాంక్షలు తెలియజేసిన చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు

## ఘనంగా సత్కరించిన తెలుగు దేశం పార్టీ శ్రేణులు

## ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడికి ధన్యవాదాలు తెలిపిన చిత్తూరు ఎమ్మెల్యే, తెలుగు తమ్ముళ్లు



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు.

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగా ఎంపికైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును శుక్రవారం చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో.. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడ చైర్పర్సన్ కఠారి హేమలత, టిడిపి మాజీ అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్ర కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, తెలుగు తమ్ముళ్లు పుష్పగుచ్ఛాలు అందించి, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. అలాగే చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావుకు వారు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పార్టీకి అందించిన సేవలను గుర్తించి ఆయనకు పొలిట్ బ్యూరోలో అరుదైన అవకాశం ఇచ్చి గౌరవించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ నారా లోకేష్ బాబుకు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్తో పాటు కూటమి నాయకులు,కార్యకర్తలు, మహిళా నేతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజాభూమి

జనరల్

శనివారం, ఏప్రిల్ 25, 2026




# బాణసంచా విక్రయ కేంద్రాల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు





## బీబీగూడెంలో ఇన్చార్జ్ కలెక్టర్ ఎం. నవీన్ మెరుపు తనిఖీలు ప్రజా భద్రత విషయంలో రాజీ పడొద్దు.. విక్రయదారులకు హెచ్చరిక

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

జిల్లాలోని బాణసంచా విక్రయ కేంద్రాలు ప్రభుత్వం నిర్దేశించిన భద్రతా ప్రమాణాలను అక్ష రా లా పాటించాల్సిందేనని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ స్పష్టం చేశారు. నిబంధనలను బేఖాతరు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. క్షేత్రస్థాయిలో తనిఖీరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం మధ్యాహ్నం గన్నవరం మండలం బీబీగూడెం శివారులోని శ్రీసాంబశివ ఎంటర్‌ప్రైజెస్ బాణ సంచా కేంద్రాన్ని ఇన్చార్జ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అగ్నిమాపక, రెవెన్యూ, పోలీసు అధికారుల బృందంతో కలిసి వెళ్లిన ఆయన, అక్కడి భద్రతా ఏర్పాట్లను అంగుళం అంగుళం పరిశీలించారు.భద్రతా పరికరాల పనితీరుపై ఆరాప్రమాదం సంభవిస్తే ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నారా? లేదా? అన్న కోణంలో ఆయన యజమానులను ప్రశ్నించారు. విక్రయ కేంద్రంలో ఉన్ననీటి సరఫరా వ్యవస్థజనరేటర్ సౌకర్యంఫైర్ ఎక్స్‌టింగ్విషర్లుఫైర్ అలారాల పనితీరును స్వయంగా పరీక్షించారు.నిర్లక్ష్యానికి తావు లేదుచిన్నపాటి నిర్లక్ష్యం భారీ ప్రాణ, ఆస్తి నష్టానికి దారితీస్తుంది. విక్రయదారులు లాభాల కంటే ప్రజా భద్రతకే పెద్దపీట వేయాలి అని కలెక్టర్ సూచించారు. నిల్వ కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం దూర పరిమితి పాటించాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో గుడివాడ ఆర్డిఓ జి. బాలసుబ్రమణ్యం, జిల్లా అగ్నిమాపక అధికారి డి. ఏసురత్నం, గన్నవరం ఫైర్ ఆఫీసర్ షేక్ జాన్ అహ్మద్, తహసిల్దార్ శివయ్య, పోలీసు శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఆకస్మిక తనిఖీ అధికారుల బృందంతో బాణసంచా నిల్వ కేంద్రంలో కలెక్టర్ పర్యవేక్షణ.ఫైర్ ఫైటింగ్ సిస్టమ్ సరిగా లేకపోతే లైసెన్సుల రద్దుకు సూచన. జిల్లావ్యాప్తంగా నిరంతర నిఘా ఉంటుందని వెల్లడించారు.



## లక్ష్యం దిశగా రీ సర్వే.. గడువులోగా పూర్తి కావాలి

### ఫీల్డ్‌లో ఇన్చార్జి కలెక్టర్ ఎం. నవీన్ మెరుపు తనిఖీ

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం గన్నవరం మండల కేంద్రంలో జరుగుతున్న రీ సర్వే పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.క్షేత్రస్థాయి పరిశీలన పురోగతిపై ఆరా గ్రౌండ్ ట్రూతింగ్, వాలిడేషన్, వెక్టరైజేషన్ వంటి వివిధ దశల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.తుల ఈ-కేవైసీ ప్రక్రియ ఎక్కడా ఆగకూడదని, పారదర్శకంగా జరగాలని స్పష్టం చేశారు. అనధికారిక లేఅవుట్లు, అందుబాటులో లేని రైతుల కారణంగా ఎదురవుతున్న మ్యుటేషన్ సమస్యలను అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.అధికారులకు కలెక్టర్ కీలక రీ సర్వే అనేది రైతుల భూ హక్కులకు రక్షణ కవచం వంటిది. సాంకేతిక సమస్యలు లేదా ఈ-కేవైసీ ఇబ్బందులు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసు కురావాలి. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రక్రియను వేగవంతం చేయాలి అక్కడి ఇబ్బందులపై స్పందనగ్రామాల్లో లేఅవుట్ల మ్యుటేషన్ల విషయంలో అమ్మకందారులు, కొనుగోలుదారుల వేలిముద్రల సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆయన సానుకూలంగా స్పందించారు. దీనిపై ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డిఓ జి. బాలసుబ్రమణ్యం, గన్నవరం తహసిల్దార్ శివయ్య, వీఆర్వో రమ్య, మండల సర్వేయర్ నందనరావు, గ్రామ సర్వేయర్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 27వ తేదీన జిల్లా కేంద్రంలో చేపట్టే నిరసన, వినతిపత్రం ఇచ్చే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-వైఎస్ఆర్ సీపి పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు

అవనిగడ్డ ప్రజా భూమి ప్రతినిధి



కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పంచాయతీరాజ్ వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలు,పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ వైఎస్ఆర్ సీపి పంచాయతీ రాజ్ విభాగం ఆధ్వ ర్యంలో ఈ నెల 27 తేదీన జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలో చేపట్టనున్న నిరసన,వినతి పత్రం ఇచ్చే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు సింహాద్రి వెంకటేశ్వరరావు కోరారు.స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా 25 కోట్లు పని దినాలు కల్పించగా,కూటం ప్రభుత్వం వచ్చిన తర్వాత 18.5 లక్షలు పని దినాలు మాత్రమే కల్పించిందన్నారు.దీనివల్ల ఆరున్నర లక్షల కోట్లు పని దినాలు కోల్పోవాల్సి వచ్చింది అన్నారు.గత డిసెంబర్ నుండి ఇప్పటివరకు ఉపాధి హామీ పథకం కింద పనిచేసిన కూలీలకు వెయ్యి కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని,కేంద్ర ప్రభుత్వం వీటిని విడుదల చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కూలీలకు ఇవ్వకుండా వారి కడుపు కొడుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో సచివాలయాలు,ఆర్ బి కే కేంద్రాలు నిర్మించిన కాంట్రాక్టర్లకు ఇంత వరకూ బిల్లులు చెల్లించకుండా జాప్యం చేసిందని అన్నారు.నిర్మాణం చేపట్టిన ఈ భవనాల మాత్రం రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని కార్యకలాపాలు నిర్వహించుకుంటుందని బిల్లులు మాత్రం చెల్లించలేదన్నారు.రూ. 20 లక్షలకు పైబడి ఉన్న బిల్లులను చెల్లింపులు చేయకుండా కేంద్రం ఆపేందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం కూటమిలో భాగస్వామ్యంగా ఉందని,అలాంటప్పుడు కేంద్రంతో ఎందుకు మాట్లాడరని వెంకటేశ్వరరావు ప్రశ్నించారు.ఈ బిల్లులను వెంటనే ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వీటన్నింటినీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27వ తేదీన వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టనున్న నిరసన,వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ జడ్పీటీసీలు,ఎంపీపీలు, ఎంపీటీసీలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ,పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి గాజులు జై గోపాల్,ఎస్ సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్,పార్టీ మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు,బూత్ కమిటీ జిల్లా కన్వీనర్ మద్ది చిన్న, యువజన భాగం నియోజకవర్గం కన్వీనర్ చింతలపూడి బాలు పాల్గొన్నారు.

## ఐదు రోడ్ల సెంటర్‌లో చల్లని సేవల మజ్జిగ పంపిణీ

**ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్, మాజీ కార్పొరేటర్ సుధాకర్**

**13వ రోజుకు చేరుకున్న అవోపా మచిలీపట్నం సేవా కార్యక్రమం**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

వేసవి భానుడి భగభగలకు ఉపశమనం కలిగిస్తూ అవోపా మచిలీపట్నం ఆధ్వర్యంలో చేపట్టిన మజ్జిగ పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. స్థానిక ఐదు రోడ్ల సెంటర్లోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద గత 13 రోజులుగా నిరంతరాయంగా జరుగుతున్న ఈ చలివేంద్రం సేవలను శుక్రవారం పలువురు ప్రముఖులు సందర్శించి, పంపిణీలో పాల్గొన్నారు.సేవలో భాగస్వాములైన ప్రముఖులుఈనాటి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, మాజీ కార్పొరేటర్ దింటకుర్తి సుధాకర్ విచ్చేశారు. వారు బాటసారులకు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ చేస్తూ, ఎండ వేడిమిలో ప్రజల దాహార్తిని తీరుస్తున్న అవోపా సభ్యుల కృషిని కొనియాడారు. ఏప్రిల్ 12న ప్రారంభమైన ఈ కార్యక్రమం నేటికీ 13వ రోజుకు చేరుకోవడం విశేషమని, ఈ సేవా నిరతి అభినందనీయమని వారు పేర్కొన్నారు. అవోపా కార్యవర్గ పర్యవేక్షణఅవోపా మచిలీపట్నం ప్రెసిడెంట్ దేసు రమణమూర్తి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్యదర్శి గోళ్ళ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ పులవర్తి శ్రీనివాస్ తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర సభ్యులుకార్మూరి రాజేంద్రప్రసాద్, నంబూరి చలపతి, ఐఓబి ప్రసాద్, రాడార్ ప్రసాద్.నాగభూషణం, ఎస్.జి. రామారావు, కొల్లూరు సుధీర్.మాటూరి రామ్మోహన్ రావు, కొల్లూరి రామ్మోహనరావు.ఘంటసాల లక్ష్మణ్ రావు, గార్లపాటి సుబ్రహ్మణ్యం.సంస్థ సభ్యులు మరియు ఇతర వాలంటీర్లు పాల్గొని వేలాది మంది బాటసారులకు మజ్జిగ అందజేసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## జగన్ వ్యాఖ్యలు రాష్ట్ర అభివృద్ధికి ముప్పు: సానా సతీష్ బాబు

అమరావతి ప్రజా భూమి ప్రతినిధి



రాష్ట్రంలో పారిశ్రామిక వాతావరణాన్ని దెబ్బతీసే విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముప్పుగా మారుతున్నాయని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆందోళన వ్యక్తం చేశారు.గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కార్యాల యాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు అభివృ ద్ధిని కోరుకుంటున్నారని, ఎన్ని అడ్డంకులు వచ్చినా రాష్ట్ర పురోగతిని ఎవరూ ఆపలేరని ఆయన స్పష్టం చేశారు.దళితులపై జరుగుతున్న హింసకు బాధ్యులైన వారిని రక్షించే విధంగా వైఎస్ఆర్సిపి వ్యవహరి స్తుందన్నారు. వైఎస్ఆర్సిపి కుల వివాదాలను రెచ్చగొట్టడం, హత్య రాజకీయాలను ప్రోత్స హించడం, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునే చర్యలకు పాల్పడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఇటువంటి చర్యలను ప్రజలు గమనిస్తున్నారని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేయడం ద్వారా తమ అభిప్రాయాన్ని ప్రజలు వెల్లడించారన్నారు.ఇటీవల వీళ్ళ కరపత్రిక ప్రచురించిన కథనాల ద్వారా కాపు, కమ్మ వంటి కులాల మధ్య విభేదాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ఇది ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు.గోదావరి జిల్లాలు ఎప్పటినుంచో శాంతియుతంగా ఉన్నాయని, అక్కడ కుల వివాదాలను సృష్టించే ప్రయత్నాలను ప్రజలు సహించరని ఆయన స్పష్టం చేశారు.హత్య రాజకీయాలు వైఎస్ఆర్సిపి నాయకత్వానికి సహజంగా మారాయని విమర్శిస్తూ, ఇటీవల జరిగిన ఘటనలు కూడా అదే విషయాన్ని నిరూపిస్తున్నాయని అన్నారు.రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు సాగుతున్న సమయంలో పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నిర్మాణం, కొత్త పరిశ్రమల ఏర్పాటు వంటి కీలక కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.భవిష్యత్తులో ప్రజలు మరింత కఠినమైన తీర్పు ఇస్తారని, వైసీపీకి వచ్చిన 11 సీట్లను ఒక సీటుకు పరిమితం చేసేలా నిర్ణయం తీసుకుంటారని సానా సతీష్ బాబు హెచ్చరించారు.

## ఇరాన్ ప్రతినిధి అబ్దుల్ మాజీద్ హకీమ్ తో సమావేశం

మచిలీపట్నం/ప్రజా భూమి ప్రతినిధి:



ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా మ చిలీప ట ్నం విచ్చేసిన ఇరాన్ అధికార ప్రతినిధి అబ్దుల్ మాజీద్ హకీమ్ తో బందరు రాజుపేట షాదీఖానాలో సమావేశం నిర్వ హిం చారు. పట్టణంలోని చింత చె ట్టు సెంటర్‌లో ఉన్న గిరోహి ఆస్థా నంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ ముస్లిం మైనార్టీ విభాగం కృష్ణ జిల్లా ఛైర్‌పర్సన్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పాల్గొని, అతిథిని గౌరవించారు. ఈ సందర్భంగా ఇరాన్ ప్రతినిధితో స్నేహపూర్వకంగా సమావేశమై పరస్పర విషయాలపై చర్చలు జరిపారు. ఈ సత్కారం ద్వారా భారత–ఇరాన్ సాంస్కృతిక సంబంధాలు మరింత బలపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఏపీ ఆర్ జె సి సి ఈ టి 2026పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డీఈఓ యు.వి. సుబ్బారావు

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా



జిల్లావ్యాప్తంగా శుక్రవారం నిర్వహించిన ఏపీ ఆర్ జె సి సి ఈ టి2026 ప్రవేశ పరీ క్షలు అత్యంత పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈ పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించేందుకు జిల్లా విద్యాశాఖాధికారి డీఈవో యు.వి. సుబ్బారావు స్వయంగా రంగంలోకి దిగారు. క్షేత్రస్థాయిలో డీఈఓ తనిఖీలుమచిలీపట్నం పట్టణ పరిధిలోని పలు పరీక్షా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.



ప్రధాన ంగా: సి.పి.ఎం హైస్కూల్, చిలకలపూడికేకేఆర్ గౌతమ్ హై స్కూల్ ఈ కేంద్రా లను స ందర్శించిన డీఈఓ, అక్కడ విద్యార్థులకు క ల్పించిన సౌక ర్యాల ను, ఇన్విజిలేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలించారు. పరీక్షా పత్రాల భద్రత, బయోమెట్రిక్ హాజరు మరియు గదుల్లో వెలుతురు, తాగునీరు వంటి వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు.పారదర్శకతే మా ప్రాధాన్యత యు.వి. సుబ్బా రావుఈ సందర్భంగా డీఈఓ మీడియాతో మాట్లాడుతూ, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలో పరీక్షలు ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పక్కాగా నిర్వహించామని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే ఈ ప్రవేశ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. మచిలీపట్నంలోని అన్ని కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం,అని ఆయన హెచ్చరించారు.పరీక్షల విధుల్లో పాల్గొన్న సిబ్బందిని, సమన్వయం చేసిన అధికారులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

## కుంచె నానిని పరామర్శించిన మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం/ప్రజా భూమి ప్రతినిధి

మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని) ని రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు. ఇటీవల కుంచె నాని శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న నేపథ్యంలో, మచిలీపట్నంలోని వారి స్వగృహానికి వెళ్లిన మంత్రి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.శస్త్రచికిత్స అనంతరం అందుతున్న వైద్యం, ప్రస్తుత ఆరోగ్య స్థితిగతులపై నాని కుటుంబ సభ్యులతో మంత్రి చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కుంచె నాని త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.ప్రజాసేవలో చురుగ్గా సాగాలిమచిలీపట్నం నియోజకవర్గ అభివృద్ధిలోనూ, మార్కెట్ యార్డ్ కార్యకలాపాల్లోనూ నాని కీలక పాత్ర పోషిస్తున్నారని, ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ఉత్సాహంతో ప్రజాసేవలో పాలుపంచుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర ఆకాంక్షించారు. మంత్రి వెంట పలువురు స్థానిక నాయకులు, కూటమి కార్యకర్తలు ఉన్నారు.





## గ్రామ స్వరాజ్యంతోనే నవ సమాజ నిర్మాణం : మంత్రి కొల్లు రవీంద్ర

**జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం**

**పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం అవసరం**

**పాల్గొన్న ఇన్చార్జ్ కలెక్టర్ ఎం నవీన్, జడ్పీ సీఈఓ డాక్టర్ జె. అరుణ**



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

రాష్ట్ర అభివృద్ధికి గ్రామ పంచాయతీలే పట్టుగొమ్మలని, గ్రామ స్వరాజ్యం సిద్ధించినప్పుడే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి వర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. మహాత్మా గాంధీ కన్న కలల సాకారం కోసం పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం. స్థానిక సంస్థల ప్రతినిధులు పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలి. గ్రామాల్లో ఉన్న సహజ వనరులను, ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి.

అధికారుల సమక్షంలో సమీక్షఈ వేదికపై ఉన్న ఇన్చార్జ్ కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ, పంచాయతీల పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ సీఈఓ డాక్టర్ జె. అరుణ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థ పనితీరును మరియు సాధించిన ప్రగతిని వివరించారు.పంచాయతీలు కేవలం పరిపాలన కేంద్రాలు మాత్రమే కాదు.. అవి ప్రజల ఆశల కేంద్రాలు. ప్రతి రూపాయి పేదవాడికి చేరాలి కొల్లు రవీంద్ర, మంత్రి కొనియాడారుఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లకు మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# విన్నమాల పాత రోడ్డు మరియు అన్ని ఆఫీసులకు ప్రధాన రహదారి వీధిలైట్లు మోక్షం ఎప్పుడు

**ప్రజాభూమి ప్రతినిధి-నాయుడుపేట టౌన్**

విన్నమాల పాత రోడ్డులో నెలకొన్న దీనస్థితి గ్రామస్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. చీకటి పడితే చాలు, ఈ రోడ్డు వెంట వెళ్లాలంటేనే ప్రజలు వెనకడుగు వేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం వీధిలైట్ల కొరత. ఒకటో, రెండో లైట్లు అక్కడక్కడా మసకబారి వెలుగుతున్నా, అవి ఏమాత్రం సరిపోవడం లేదు. అనేక ప్రభుత్వ కార్యాలయాలకు, ముఖ్యమైన ప్రదేశాలకు ఇదే ప్రధాన రహదారి కావడంతో, నిత్యం వందలాది మంది ప్రజలు ఈ మార్గం గుండానే రాకపోకలు సాగిస్తుంటారు. సాయంత్రం వేళల్లో పని ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు, సాధారణ ప్రజలు ఈ చీకటి రోడ్డుపై ప్రయాణించడానికి



భయపడుతున్నారు. ఇది కేవలం చీకటి సమస్య మాత్రమే కాదు, భద్రతాపరమైన ఆందోళనలను కూడా కలిగిస్తోంది. రోడ్డుకు ఇరువైపులా దట్టమైన చెట్లు విస్తరించి ఉన్నాయి. ఈ చెట్ల మధ్య నుంచి వచ్చే గాలుల శబ్దాలు, రాత్రివేళల్లో మరింత భయంకరంగా వినిపిస్తాయి. అంతేకాకుండా, పక్కనే ఉన్న రైల్వే ట్రాక్ కారణంగా, ఆ ప్రాంతంలో విష సర్పాల సంచారం ఎక్కువగా ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ చీకటి వాతావరణం, దట్టమైన చెట్లు, విష సర్పాల భయం అన్నీ కలిపి ప్రజల్లో ఒక విధమైన అభద్రతా భావాన్ని కలిగిస్తున్నాయి.

రాత్రి పూట రోడ్డుమీదికి రావాలంటేనే భయపడుతున్న పరిస్థితి ఏర్పడింది. ఏదైనా అత్యవసర పని ఉన్నా, ఆస్పత్రికి వెళ్లాల్సి వచ్చినా, బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోయినట్లుగా గ్రామస్తులు భావిస్తున్నారు. పిల్లలను బయటకు పంపడానికి తల్లిదండ్రులు జంకుతున్నారు. మహిళలు రాత్రివేళల్లో ఇంటి నుంచి బయటకు వెళ్లాలంటేనే వణికిపోతున్నారు. పగటిపూట సందడిగా కనిపించే ఈ రోడ్డు, చీకటి పడగానే నిర్మానుష్యంగా మారిపోతోంది. ఈ పరిస్థితి ప్రజల దైనందిన జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. వీధిలైట్లు లేకపోవడం వల్ల దొంగతనాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు కూడా ఆస్కారం పెరుగుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి, వీధిలైట్లను ఏర్పాటు చేసి, ప్రజల భయాందోళనలను తొలగించాలని, వారికి సురక్షితమైన ప్రయాణాన్ని కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే, ప్రజల కష్టాలు మరింత తీవ్రతరం అవుతాయని స్పష్టం చేస్తున్నారు.

## శ్రీవారి సేవల మెరుగుదలకు కీలక నిర్ణయాలు

తిరుమలలో సమీక్ష సమావేశం.



**ప్రజాభూమి ప్రతినిధి-తిరుమల**

శ్రీవారి సేవ కార్యకలాపాలపై టీటీడీ అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి సేవకులకు సేవల కేటాయింపు, ముందస్తు శిక్షణ, భక్తులకు సేవలు అందించే విధానం, సేవకుల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. సేవ అనంతరం సేవకుల అభిప్రాయాలు, అనుభవాలను పరిగణలోకి తీసుకుని సమస్యలను వెంటనే పరిష్కరించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. సేవకుల పనితీరును సమర్థత ఆధారంగా పారదర్శకంగా రేటింగ్ చేసే విధానాన్ని కొనసాగించాలని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారం కోసం కేంద్రీకృత గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రత్యేక నంబర్ ద్వారా తక్షణ స్పందన అందించే వ్యవస్థను తీసుకురావాలని నిర్ణయించారు. సత్సంగ కార్యక్రమాల ద్వారా సంగీత విద్వాంసులు, ఆధ్యాత్మిక వక్తలతో సేవాభా వం, క్రమశిక్షణ పెంపొందించే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించా రు. తిరుమలలో రద్దీ ప్రాంతాల్లో నైతిక, ఆధ్యాత్మిక విలువలను తెలియజేసే సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తులు, సేవకులు, ఉద్యోగుల మానసిక ప్రశాంతత కోసం హీలింగ్ సెంటర్ ఏర్పా టు, రిటైర్డ్ సీనియర్ అధికారులను పర్య వేక్షకులుగా వినియోగించే అంశాలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. సమావేశంలో సీపీఆర్వో టి. రవి, డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, సోమ న్నారాయణ, ఎస్టేట్ అధికారులు వెంక టేశ్వర్లు, రమాకాంత్, పీఆర్వో (ఎఫ్ఏసీ) నీలిమ, ఐటీ డిప్యూటీ జీఎం వెంకటేష్ నాయుడు, అశ్వనీ ఆసుపత్రి సివిల్ సర్జన్ సుబ్బారెడ్డి, వీజీవో సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### 123 పట్టాలు ఇచ్చినా రోడ్లు ఎక్కడ?

## పట్టాలు లేని భవనాలతో మంత్రిపాలెం కాలనీపై తీవ్ర ఆరోపణలు!

### లింకు రోడ్లు మాయం... అక్రమ నిర్మాణాల పెరుగుదల... మౌలిక వసతుల కోసం ప్రజల ఆవేదన

**ప్రజాభూమి ప్రతినిధి-అనకాపల్లి జిల్లా**

పరవాడ మండలం, పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని మంత్రిపాలెం కాలనీ (వార్డ్ నెంబర్ 85, సర్వే నెంబర్ 266) లో అభివృద్ధి పేరుతో అవ్యవస్థలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ కాలనీలో 123 మందికి ఇంటి స్థల పట్టాలు ఇచ్చినప్పటికీ, లేఅవుట్‌లో ఉండాల్సిన స్ట్రైట్ రోడ్లు, అడ్డరోడ్లు, ముఖ్యంగా లింకు రోడ్లు కనిపించకపోవడం తీవ్ర అనుమానాలకు దారితీస్తోంది. ప్రస్తుతం కొన్ని స్ట్రైట్ రోడ్లు మాత్రమే ఉండగా, మిగతా రోడ్లన్నీ మాయమైనట్టుగా పరిస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే - పట్టాల్లో లేని స్థలాల్లోనే కొన్ని భవనాలు ఇప్పటికే నిర్మించబడ్డాయి. ఆ భవనాలకు ఎటువంటి పట్టా, సరైన డాక్యుమెం



ట్లు లేవని స్థానికులు ఆరోపిస్తున్నా రు. స్థానికుల ప్రకారం, 123 పట్టాల కోసం కేటాయించిన లేఅవుట్‌లో మిగిలిన స్థలాన్ని చిన్న చిన్న ముక్కలుగా విభజించి అక్రమంగా అమ్మకాలు జరుపుతూ, తరువాత అక్కడే అనుమతి లేని నిర్మాణాలు చేపడుతున్నారని విమర్శిస్తున్నారు. ముఖ్యంగా స్టేజ్, పార్క్ ప్రాంతం దగ్గర పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. డ్రైనేజీ కాలువలు లేకపోవడం, సరైన రోడ్లు లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పార్క్ స్థలంలో కనీసం కరెంట్ స్తంభాలు కూడా లేవు. ఈ సమస్యలపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "పట్టాలు ఇచ్చిన ప్రభుత్వం... రోడ్లు లేవు... పట్టాలు లేని భవనాలు ఎలా?" అని ప్రశ్నిస్తున్నారు. మంత్రిపాలెం కాలనీ పరిస్థితిపై తక్షణమే విచారణ జరిపి, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని, మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పలువురు ఎస్సైల బదిలీలు

**ప్రజాభూమి ప్రతినిధి-హిందూపురం టౌన్**

హిందూపురం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో పలువురు ఎస్ఐలను బదిలీ చేస్తూ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పుట్టపర్తి వీఆర్ లో ఉన్న ఎం.రాజేష్ హిందూపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న శ్రీధర్ ను చిలమత్తూరు పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. అదే విధంగా చిలమత్తూరు ఎస్సై మునీర్ అహమ్మద్ ను హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ కు, హిందూపురం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న జయరామప్పను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న సుబ్బురాం నాయక్ ను వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. దీనికి తోడు హిందూపురం రూరల్ అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ముని ప్రతాప్ ను మహిళా పోలీస్ స్టేషన్ కు బదిలీ చేయగా మహిళా పోలీస్ స్టేషన్‌లో ఉన్న వెంకటరమణను హిందూపురం డీఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన ఎస్ఐలు తక్షణమే నూతన స్టేషన్లలో విధుల్లోకి చేరాలని ఎస్పీ ఆదేశించారు.

## భద్రతపై పోలీసుల అవగాహన

### సలామత్ నగర్‌లో గ్రామసభ

**ప్రజాభూమి ప్రతినిధి-హిందూపురం టౌన్**

లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోని సలామత్ నగర్ గ్రామంలో పోలీసులు గ్రామ సభ నిర్వహించి ప్రజలకు భద్రతా అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు హిందూపురం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఐ జనార్ధన్ మాట్లాడుతూ, గ్రామాల్లో చోరీలను నివారించేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి వద్ద భద్రతా



చర్యలు పాటించడం, అనుమానాస్పద వ్యక్తులపై కదలికలపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ, కుటుంబ కలహాలు, శారీరక దాడులు, భూ వివాదాలకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. సమస్యలు తలెత్తిన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. అదే విధంగా గ్రామంలో అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112 సేవలను వినియోగించాలని చెప్పారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాలయాల ఔన్నత్యాన్ని పెంచిన లోకేష్ బాబు!

**-డా.యం.ఉమేష్ రావు**

**ప్రజా భూమి ప్రతినిధి-శ్రీకాళహస్తి టౌన్**

జగన్ రెడ్డి యొక్క ఆశ్రిత పక్షపాతంతో, రాజకీయ పైరవీలతో, అర్హత లేని వారి నియామకాలతో దిగజారి పోయిన విద్యాలయాల ఔన్నత్యాన్ని పెంచడంలో మంత్రి లోకేష్ బాబు నిబద్ధతను చూపిస్తున్నారని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో జగన్ రెడ్డి యొక్క ఆశ్రిత పక్షపాతం కారణంగా అర్హత లేకపోయినా తన రాజకీయ మద్దతుదారులకు, ఒక కులం వాళ్లకు విశ్వవిద్యాలయాలలో ఉప కులపతి మరియు రిజిస్ట్రార్ వంటి కీలక పదవులు కట్టబెట్టారని, మెరిట్ అనే అంశం ఆధారంగా నియామకాలు చేయడాన్ని మరచిపోయారని ఆరోపించారు. కానీ, సియం చంద్రబాబు నాయు డు మార్గదర్శకత్వంలో లోకేష్ విద్యా మంత్రిగా బాధ్యతలు చేపట్టాక ప్రముఖ విద్యావేత్తలను వైస్ ఛాన్సలర్లుగా, డైరెక్టర్లుగా నియమించి విద్యాలయాల గౌరవాన్ని పెంచారని కొనియాడారు. విద్యారంగంలో మెరిట్ ప్రాతిపదికన నియామకాలు చేపడుతున్న నారా లోకేష్ బాబు నిర్ణయాలు విద్యా వ్యవస్థలో గొప్ప మార్పు తీసుకొచ్చి, రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో కీలకం కానుందని ఐఐటీ ఢిల్లీ మాజీ డైరెక్టర్, బిట్స్ పిలాని గ్రూప్ వైస్ ఛాన్సలర్, నానో ఎలక్ట్రానిక్స్ రంగంలో దేశం గర్వించే శాస్త్రవేత్త ప్రొఫెసర్ వి.రామ్‌గోపాల్ రావు కొనియాడుతూ సోషల్ మీడియా వేదికపై ప్రశంసించడం శుభ పరిణామం అని హర్షం వ్యక్తం చేశారు. విద్యాలయాల ప్రక్షాళనలో భాగంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనిక నాయకత్వంలో విద్యా మంత్రిగా లోకేష్ బాబు తీసుకుంటున్న పారదర్శక మరియు నిష్పాక్షిక నిర్ణయాలు అభినందనీయం అని, కేవలం మెరిట్ ప్రాతిపదికన అత్యున్నత విద్యా మరియు పరిశోధనా



సంస్థలలో సేవలందిస్తున్న ఉన్నత విద్యావేత్తలను విశ్వవిద్యాలయాల ఉపకులపతులుగా, డైరెక్టర్లుగా నియమించడం ఆహ్వానించదగ్గ విషయమని, ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యారంగం పూర్వవైభవాన్ని సాధించగలవని, మొదటిసారి నిజమైన ఆశ కనిపిస్తోందని, దీన్ని ఇలాగే కొనసాగించాలని ప్రొఫెసర్ రావు అభిలషించడం లోకేష్ బాబు యొక్క సమర్థవంతమైన పనితీరుకు నిదర్శనం అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి యం.సుబ్బయ్య, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండలం, తెలుగు యువత అధ్యక్షుడు బీమాల చంద్రబాబు (చందు), శ్రీకాళహస్తి పురపాలక సంఘం, మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, తిరుపతి పార్లమెంటు నాయకులు ఆనంద్ రెడ్డి, గాజుల భగత్, సులేమాన్, గంగనపల్లి రమేష్, సయ్యద్ ఆదిల్, కృష్ణయ్య, సలార్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో "చలివేంద్రం" ఏర్పాటు.

**ప్రజా భూమి ప్రతినిధి-సత్యవేడు**

తిరుపతి జిల్లా సత్యవేడు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో టిడిపి మండల అధ్యక్షుడు శివకుమార్ నాయుడు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత అధికం కావడంతో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికుల దాహార్తిని తీర్చాలన్న ఉద్దేశంతో నియోజవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి సూచనల మేరకు టిడిపి మండల అధ్యక్షుడు శివకుమార్ నాయుడు చలివేంద్రం ఏర్పాటుపై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఎస్సై సాయినాథ్ చౌదరి రిబ్బన్ కట్ చేసి చలివేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం పలువురు ప్రయాణికులకు గ్లాసుల్లో చల్లటి తాగునీటిని అందించారు. ప్రయాణికులకు 24 గంటల పాటు చల్లటి తాగునీటిని అందించడానికి మినరల్ కూలింగ్



మిషన్ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటరమణ, యూని యన్ నాయకులు బాబు, సురేష్ టిడిపి పార్ల మెంటు ఉపాధ్యక్షులు కృష్ణయ్య యాదవ్, వాసు, టిడిపి నాయకులు మురళి( చికెన్ చిన్న), సునీల్ జైన్, శివయ్య, హేమభూషణం, కోనయ్య తదితరులు పాల్గొన్నారు.

## శిరంగు సత్తిరాజు మృతికి సంతాపం ప్రకటించినమాజీ మంత్రి విశ్వరూప్



**ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం**

డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి శిరంగు సత్తిరాజు (బాబు) మృతికి సంతాపం తెలిపి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి పినిపే విశ్వరూప్. అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ అమలాపురం వైసీపీ పార్టీ నాయకులు కుంచే రమణారావు నాయకులు తదితరులు పరామర్శించారు.

## నిడదవోలు ట్రాఫిక్ కష్టాలకు తెర..
## ఆర్వోబీ పనులపై మంత్రి కందుల దుర్గేష్ స్పెషల్ ఫోకస్

### యుద్ధ ప్రాతిపదికన ఆర్వోబీ పనులు పూర్తి చేయాలని అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ ఆదేశాలు జారీ



**ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు**

నిడదవోలు పట్టణ ప్రజల దశాబ్దాల కల అయిన రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిడదవోలులోని తన కార్యాలయంలో ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులతో మంత్రి దుర్గేష్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రాజెక్టు పురోగతిని అడిగి తెలుసుకున్న ఆయన, పనుల్లో జాప్యాన్ని నివారించేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్వోబీ నిర్మాణంలో ఎదురవుతున్న సాంకేతిక, పరిపాలనా పరమైన అడ్డంకులను తొలగించేందుకు ఇరిగేషన్, ఆర్ అండ్ బి శాఖలు సమిష్టిగా, ఒకరికొకరు సహకారంతో పనిచేయాలని మంత్రి సూచించారు. పనుల నిర్వహణలో ఏవైనా అంతరాయాలు కలిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, జాప్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. నిడదవోలులో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, ఈ ప్రాజెక్టు నిర్ణీత గడువులోగా పూర్తయితేనే ప్రజలకు శాశ్వత విముక్తి లభిస్తుందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. నాణ్యతా ప్రమాణాల్లో రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా వంతెనను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

## హోమియో వైద్యశాలపై ఆయుష్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి ప్రభుత్వ హోమియో వైద్యశాలను శుక్రవారం ఆయుష్ కమిషనర్ గోపాల్ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ రికార్డులు, మందుల సరఫరా మరియు స్టాక్ వివరాలను పరిశీలించి, రోగులతో మాట్లాడి వైద్య సేవలపై సమాచారం తెలుసుకున్నారు. యోగా షెడ్, హెర్బల్ గార్డెన్‌ను పరిశీలించి, యోగా చేస్తున్న వారిని అభినందించారు. యోగా సాధనకు అవసరమైన మ్యాట్లు అందించేందుకు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో ప్రాంతీయ ఉపసంచాలకులు డాక్టర్ పి. కృష్ణవేణి, గ్రామ సెక్రెటరీ వరలక్ష్మి, యోగ మాస్టర్ టీవీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి మాజీ చైర్మన్ ఆదికేశవుల నాయుడికి ఘన నివాళులు అర్పించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**ప్రజా భూమి ప్రతినిధి-చిత్తూరు**

టిటిడి మాజీ చైర్మన్ ఆదికేశవుల నాయుడు వర్ధంతి సందర్భంగా చిత్తూరు, మురకండట్టులో ఏర్పాటు చేసిన ఆదికేశవుల నాయుడి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.. చిత్తూరు సర్వతోముఖాభివృద్ధికి ఆదికేశవుల నాయుడు అందించిన సేవల ఎనలేనివని కొనియాడారు. ఆధునిక సమాజానికి ఆదికేశవుల నాయుడు సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఆదికేశవుల నాయుడుకి నివాళులర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చూడ ఛైర్పర్సన్ కఠారి హేమలత, టిడిపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, టిడిపి సీనియర్ నేత కాజూరు బాలాజీ, కూటమి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## సిసి రోడ్డు పనులను పరిశీలించిన వైయస్ మనోహర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి-పులివెందుల

పులివెందుల పట్టణంలోని నారాయణ కాలేజీ సమీపంలో ఉన్న స్థానికులు వైయస్ మనోహర్ రెడ్డిని కలసి సీసీ రోడ్ , యూజీడీ ఏర్పాటు చేయాలని ఆయనను కోరారు. ఇందుకు ఆయన స్పందిస్తూ కౌన్సిల్ సమావేశంలో పెట్టి మీ సమస్యను పరిష్కరింప చేస్తామని వారికి తెలియజేశారు. కౌన్సిల్ తీర్మానం మేరకు సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శుక్రవారం మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్ వరప్రసాద్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్య క్షుడు పార్నపల్లె కిషోర్,లు జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆ ప్రాంత ప్రజలు యూజిడీ పనులు కూడా చేయించాలని వారిని కోరారు. ఈ సందర్భంగా యు జి డి సమస్యను పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని వారికి తెలిపారు.

## మహిళల భద్రతపై అవగాహన




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై, డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ పర్యవేక్షణలో, నూజివీడు రూరల్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ ఆధ్వర్యంలో, ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి మండల పరిధిలోని నరసింగపాలెం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలపై నేరాల నివారణ, బాలల రక్షణ చట్టం, నూతన క్రిమినల్ చట్టాలపై గ్రామస్తులకు వివరించి, వేధింపులు, దాడుల సందర్భాల్లో చట్టపరమైన రక్షణలు, ఫిర్యాదు విధానం గురించి తెలియజేశారు. గ్రామాల్లో మహిళల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొని అవగాహన పొందారు.

## రేణిగుంటలో వాహన తనిఖీలు ముమ్మరం

-హెల్మెట్, ట్రాఫిక్ నియమాలపై కఠిన చర్యలు.



ప్రజా భూమి ప్రతినిధి-రేణిగుంట

తిరుపతి జిల్లా గాజుల మన్యం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యోగానంద కాలేజ్ సమీపంలో ఎస్సై హరీష నేతృత్వంలో వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. రోడ్డు భద్రతను పెంపొందించే లక్ష్యంతో ద్విచక్ర వాహనదారులకు ప్రత్యేక దిశానిర్దేశం చేశారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా డ్యూయల్ హెల్మెట్ ధరించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌ను అరికట్టేందుకు ప్రత్యేక షాడో ఆల్కహాల్ పరీక్షలు నిర్వహించి ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు.అలాగే ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన వారిపై జరిమానాలు, కాంపౌండ్ చార్జీలు విధించినట్లు తెలిపారు. యోగానంద కాలేజ్ పరిసరాల్లో రోడ్డు భద్రతపై వాహనదారుల్లో అవగాహన పెంపు కోసం ప్రత్యేక ప్రచారం కూడా నిర్వహించారు.పోలీసులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలను కోరారు.

## సమస్యల పరిష్కారానికి ప్రజల సహకారం అవసరం

-సబ్ కలెక్టర్ వినూత్న



నూజివీడు

నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ సర్వేలో భాగంగా పట్టణ పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలను మరింతగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా డస్ట్‌బిన్స్ వినియోగించాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే అధికారులకు తెలియజేయాలని సూచించారు. స్ట్రీట్ లైట్స్, చెత్త నిర్వహణ వంటి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని, డ్రైనేజీ పనులు నిధుల విడుదల తర్వాత వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. పట్టణంలోని సచివాలయాల ద్వారా పైప్డ్ గ్యాస్ కనెక్షన్ల నమోదు కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, క్యూఆర్ కోడ్ ద్వారా రూ.2000 చెల్లింపుతో కనెక్షన్ అందిస్తున్నట్లు వివరించారు. అలాగే భూ సంబంధిత 22-సమస్యల పరిష్కారానికి సోమవారం మెగా డ్రైవ్ నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు.వేసవిలో తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని, పైపులైన్ లీకేజీలు లేదా నీటి సమస్యలు ఉంటే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ సిబ్బందితో సహకరించి పట్టణాన్ని పరిశుభ్రంగా, అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని సబ్ కలెక్టర్ కోరారు.

# ప్రొబేషనరీ ఎస్ఐలకు క్రమశిక్షణ, నిబద్ధతపై దిశానిర్దేశం

### తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఓరియంటేషన్



ప్రజా భూమి ప్రతినిధి-తిరుపతి

తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రొబేషనరీ సబ్-ఇన్‌స్పెక్టర్ల కోసం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు అధ్యక్షత వహించి నూతనంగా విధుల్లో చేరిన అధికారులకు సమగ్ర మార్గదర్శకాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ వృత్తి కేవలం ఉద్యోగం కాదని, అది ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, నిబద్ధత ఉంటేనే పోలీస్ వ్యవస్థలో విజయాన్ని సాధించగలమని స్పష్టం చేశారు. ప్రొబేషన్ కాలాన్ని సమర్థంగా వినియోగించుకుని క్షేత్రస్థాయిలో అనుభవాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.స్టేషన్ డ్యూటీ ద్వారా పోలీస్ స్టేషన్ నిర్వహణ, కేసుల నమోదు, రికార్డుల నిర్వహణపై పూర్తి అవగాహన పొందాలని అధికారులకు సూచించారు. ప్రజలతో మర్యాదగా, బాధ్యతాయుతంగా వ్యవహరించడం ప్రతి పోలీస్ అధికారికి ముఖ్య కర్తవ్యమని తెలిపారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం, సైబర్ టూల్స్ వినియోగం ఎంతో కీలకమని వివరించారు.విధుల్లో క్రమశిక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్లక్ష్యం లేదా క్రమశిక్షణ రాహిత్యం కనబరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత అనుభవాలు, ప్రస్తుత పరిస్థితులను ఉదాహరణలుగా తీసుకుని సమర్థవంతమైన పోలీసింగ్‌కు అవసరమైన నైపుణ్యాలను వివరించారు. పెండింగ్ కేసుల పరిష్కారం, ఆధారాల సేకరణలో సీనియర్ అధికారుల మార్గదర్శకత్వం తీసుకోవాలని సూచించారు. అలాగే డిస్ట్రిక్ట్ క్రైమ్ రికార్డు బ్యూరో, స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ) వంటి విభాగాల పనితీరును అవగాహన చేసుకోవాలని తెలిపారు.ప్రజల సమస్యలను ఓపికగా వినడం, మర్యాదగా స్పందించడం ద్వారా పోలీస్ శాఖపై విశ్వాసాన్ని పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని పేర్కొన్నారు. ప్రొబేషన్ కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రోత్సహించారు. మెరుగైన పనితీరు కనబరిచిన వారికి భవిష్యత్తులో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశముందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు (పరిపాలన), రవి మనోహర్ చారి (శాంతి భద్రతలు), శ్రీనివాసులు (క్రైమ్స్), గీతా కుమారి (ఎస్బి), సీఐ విక్రమ్ (ఎస్బి) పాల్గొన్నారు.ఈ ఓరియంటేషన్ కార్యక్రమం ప్రొబేషనరీ అధికారుల్లో వృత్తిపరమైన నైపుణ్యాలు, క్రమశిక్షణతో కూడిన సేవాభావాన్ని పెంపొందించేందుకు దోహదపడింది.

# పూడికతీత పనులతో... ఎండిన నేలకు సంతరించుకోనున్న నూతన జీవం

- అంజేరమ్మ కాలువ పునరుద్ధరణతో... పచ్చని భవిష్యత్తుకు అడుగులు వేస్తున్న వెదళ్ళ చెరువు
- వెదళ్ళ చెరువు పరిధిలోని 484 ఎకరాల ఆయకట్టుకు భరోసా
- రైతన్నలకు మేలు కల్పించనున్న జలధార - జల హారతి పనులు

ప్రజా భూమి ప్రతినిధి-తిరుపతి కలెక్టరేట్

వర్షపు ప్రతి నీటి బొట్టు విలువైనదే... ఆ బొట్టుని వృధా కాకుండా భూమిలో నిల్వచేసి రైతుకు బంగారు భవిష్యత్తు అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలధార - జలహారతి కార్యక్రమం తిరుపతి జిల్లాలో జీవం పోస్తోంది. ఒకప్పుడు ఎండిన మట్టిగడ్డలుగా కనిపించిన వెదళ్ళ చెరువు ఇప్పుడు మళ్లీ నీటితో నిండే ఆశతో కళకళలాడుతోంది.

వడమాలపేట మండలంలోని ఓబీఆర్ కండ్రిగ గ్రామ పంచాయతీ పరిధిలో అంజేరమ్మ ఫీడర్ కాలువ పూడికతీత పనులు వేగంగా కొనసాగుతున్నాయి. సుమారు 1,500 మీటర్ల పొడవైన ఈ కాలువ వసంత నగర్ గుట్ట నుంచి వచ్చే వర్షపు నీటిని చిన్న చిన్న కాలువలతో కలిపి వెదళ్ళ చెరువులోకి తీసుకెళ్తుంది. 71 ఎంసీఎఫ్‌టి సామర్థ్యం గల ఈ చెరువు నిండితే... సీతారామపురం, నారాయణపురం, ఓబీఆర్ కండ్రిగ, వసంత నగర్, ఎస్టీ కాలనీ, తిరుమణ్యం, వడమాల, పూడి తదితర గ్రామాల పంట పొలాలు తడిసి ముద్దవుతాయి.

ఈ పనుల వల్ల సుమారు 150 బోరు బావులు రీఛార్జ్ అవుతాయని అంచనా. భూగర్భ



జలాలు పెరిగి రైతులు ఇక నీటి కోసం ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు. ఒకే పంటకే పరిమితమైన భూములు ఇక రెండో పంటకు కూడా సిద్ధమవుతున్నాయి. మొత్తం 484 ఎకరాల ఆయకట్టుకు దీని ద్వారా నేరుగా లబ్ధి చేకూరనుంది.ఈ మార్పుకు అసలు శక్తి... గ్రామీణ కార్మికులే. ఉపాధి హామీ పథకం ద్వారా పని చేస్తున్న వసంత నగర్‌కు చెందిన మాధవి మాట్లాడుతూ "మేము చేస్తున్న ఈ కాలువ పనులు వర్షపు నీటిని చెరువుకు చేర్చుతాయి. ఆ నీరు రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది. మాకు ఉపాధి లభించడం తో పాటు, మా గ్రామం పచ్చగా మారడం ఎంతో ఆనందంగా ఉంది" అని ఆమె గర్వంగా చెప్పింది.

వేరు శనగ, చెరకు, నువ్వులు, మిరప, మామిడి వంటి పంటలు ఈ నీటి ఆధారంగా విస్తరించనున్నాయి. రైతు ఆదాయం పెరగడం, గ్రామ ఆర్థిక వ్యవస్థ బలపడడం- ఇవి అన్నీ ఈ చిన్న కాలువ పనుల వెనుక ఉన్న పెద్ద ఫలితాలు.జలధార - జలహారతి కేవలం ఒక కార్యక్రమం కాదు... ఇది నీటిని నిల్వ చేసే సంస్కృతి. ఇది గ్రామాలకు పునర్జన్మ. తిరుపతి జిల్లాలో అంజేరమ్మ కాలువ పునరుద్ధరణ... ఆ మార్పుకు ఒక సజీవ సాక్ష్యం.

# విద్యుత్ సంస్కరణలతోనే ఏపీ సమగ్రాభివృద్ధి మంత్రి కొల్లు రవీంద్ర

- మచిలీపట్నంలో పీఎం సూర్య ఘర్ సోలార్ ప్లాంట్ ప్రారంభోత్సవం
- గత పాలకుల పాపాల వల్లే విద్యుత్ వ్యవస్థ ఛిన్నాభిన్నం.. చంద్రబాబు దక్షతతో మళ్ళీ పునర్వైభవం

ప్రజాభూమి బ్యూరో-కృష్ణాజిల్లా

రాష్ట్రంలో విప్లవాత్మక విద్యుత్ సంస్కరణలకు శ్రీకారం చుట్టి, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధికి కేంద్రబిందువుగా మారుస్తామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధీమా వ్యక్తం చేశారు. మచిలీపట్నం 23వ డివిజన్, ఉల్లింగిపాలెంలోని హరిజన కాలనీలో పీఎం సూర్య ఘర్ పథకం కింద ఏర్పాటు చేసిన 2 కిలోవాట్ల సోలార్ ప్లాంట్, డొమెస్టిక్ యూనిట్లను ఆయన శుక్రవారం ప్రారంభించారు. సంప్రదాయ విద్యుత్ స్థానంలో సోలార్ వినియోగం పెరగాలని,



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు.గత ఐదేళ్ల జగన్ పాలనలో విద్యుత్ వ్యవస్థ నాశనమైందని, పీపీఏల రద్దుతో ప్రజలపై రూ. 32 వేల కోట్ల భారం మోపారని మండిపడ్డారు. 2014లో లోటు విద్యుత్ ఉన్న రాష్ట్రాన్ని 2019 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారిదేనని



కొనియాడారు.కూటమి ప్రభుత్వంపై నమ్మకంతోనే గూగుల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు.పీఎం సూర్య ఘర్ -- సామాన్యుడికి వరం

ఈ పథకం ద్వారా లభించే ప్రయోజనాలను మంత్రి ఈ సందర్భంగా వివరించారు.కేవలం రూ. 1.20 లక్షలకే 2 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే వెసులుబాటు ఉంది. దీనికి కేంద్రం భారీ సబ్సిడీ ఇస్తోంది. ఇంటిపై ప్యానెల్స్ పెట్టుకున్నందుకు అద్దె చెల్లించడమే కాకుండా, మిగులు విద్యుత్తును గ్రిడ్‌కు అమ్మడం ద్వారా లబ్ధిదారులు అదనపు ఆదాయం పొందవచ్చు.

లక్ష్య దిశగా మచిలీపట్నం మచిలీపట్నం నియోజకవర్గంలో ఇప్పటికే 975 ఇళ్లకు సోలార్ ప్యానెల్స్ అమర్చామని, రాబోయే రోజుల్లో 10 వేల కనెక్షన్లే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి వెల్లడించారు. నియోజకవర్గం మొత్తాన్ని సూర్య ఘర్ కిందకు తెస్తామని హామీ ఇచ్చారు.సూపర్ సిక్స్ పథకాలతో దూసుకుపోతున్నాం..ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్ల వంటి పథకాలను సూపర్ హిట్ చేశామని, అభివృద్ధి-సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు.

# మచిలీపట్నంలో లైంగిక వేధింపుల ఆరోపణలు..

### మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ విచారణ.

ప్రజాభూమి ప్రతినిధి-మచిలీపట్నం

మచిలీపట్నం జిల్లా ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అకౌంటెంట్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ శుక్రవారం స్వయంగా రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. ట్రెజరీ కార్యాలయానికి విచ్చేసిన ఆమె, బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసును సమగ్రంగా పరిశీలించారు. జూనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న మహిళను గత సంవత్సరం నుంచి సీనియర్ అకౌంటెంట్ లోకేశ్వరరావు వేధిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఐసిడిఎస్, హ్యూమన్ రైట్స్ విభాగాల ప్రతినిధులు, మహిళా ఉన్నతాధికారుల సమక్షంలో విచారణ నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ కేసును పూర్తి స్థాయిలో విచారించేందుకు లోకల్ కమిషన్‌ను ఆదేశించినట్లు, వారి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని రాయపాటి శైలజ వెల్లడించారు. ఆరోపణలు నిజమని తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక సేకరించిన వివరాల ప్రకారం, కార్యాలయం వెలుపల గత సంవత్సర కాలం నుండి తనపై



లైంగిక వేధింపులు జరుగుతున్నట్లు బాధితురాలు ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయకుండా ఉన్నతాధికారులు, కేసును లోకల్ స్థాయి మహిళా కమిషన్ కు బదిలీ చేశారు. లోకల్ మహిళ కమిషన్ విచారణను నీరుగార్చే ప్రయత్నాలు జరగటంతో న్యాయం కోసం రాష్ట్ర మహిళా కమిషన్‌ను ఆశ్రయించాల్సి వచ్చిందని బాధితురాలు తెలిపింది.ఇదిలా ఉండగా, ఈ కేసులో కొందరు ఉన్నతాధికారుల ప్రమేయం ఉందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. జిల్లా రెవిన్యూ అధికారుల అండదండలతో కేసును పక్కదారి పట్టించారని, భారీ మొత్తంలో లావాదేవీలు జరిగాయని ఆరోపణలు కలెక్టర్ కార్యాలయం వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ పరిణామాలతో మచిలీపట్నం జిల్లా ట్రెజరీ కార్యాలయం ఘటన రాష్ట్రవ్యాప్తంగా దృష్టిని ఆకర్షిస్తోంది. విచారణ ఫలితాలు ఎలా ఉంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# విద్యుత్ సమస్యల సత్వర పరిష్కారమే విద్యుత్ అదాలత్‌ల లక్ష్యం

### సి జి ఆర్ ఎఫ్ చైర్ పర్సన్, ఎన్.విక్టర్ ఇమ్మానుయేల్

ప్రజా భూమి ప్రతినిధి-జగ్గయ్యపేట

విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు విద్యుత్ వినియోగదారుల అదాలత్ మరియు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పూర్వ జిల్లా సెషన్స్ జడ్జి, సి జి ఆర్ ఎఫ్ చైర్ పర్సన్ ఎన్ విక్టర్ ఇమ్మానుయేల్ అన్నారు. పట్టణంలోని శుభమస్తు కల్యాణ మండపంలో శుక్రవారం విద్యుత్ వినియోగ దారుల అదాలత్ మరియు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సి జి ఆర్ ఎఫ్ చైర్ పర్సన్ విక్టర్ ఇమ్మానుయేల్ మాట్లాడుతూ రూరల్ డివిజన్ పరిధిలో ఏడు సర్కిల్స్ ఉన్నాయని ప్రతి నెల ఒక్కొక్క సర్కిల్లో ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని అక్కడి కక్కడ సమస్యల పరిష్కారం కు అధికారులను ఆదేశించడం ,సమస్య పూర్తయ్యే సమయాన్ని విద్యుత్ వినియోగదారునికి తెలియజేయడం ఈ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశం అని, ఆ సమయంలో గా సమస్యను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలను జారీ చేస్తున్నట్లుగా తెలిపారు. ఇప్పటివరకు 380 సదస్సులు నిర్వహించినట్టు తెలిపారు. సర్కిల్లో ఇది 15వ సమావేశం అని వివరించారు. జగ్గయ్యపేటలో జరిగిన సమావేశంలో విద్యుత్ బిల్లులు ఎక్కువ వస్తున్నాయని, సమయం చెప్పకుండా విద్యుత్ నిలుపుదల చేస్తున్నారని, తదితర సమస్యలు వచ్చాయని వాటిని పరిష్కారానికి ఆదేశాలను జారీ చేసినట్లు చైర్పర్సన్ ఇమ్మానుయేల్ తెలిపారు.

**సదస్సులో పలు సమస్యలను వివరించిన విద్యుత్ వినియోగదారులు**

విద్యుత్ అదాలత్ మరియు వినియోగదారుల అవగాహన సదస్సులో పలు విద్యుత్ సమస్యలను, ఇబ్బందులను ఉన్నతాధికారుల దృష్టికి పలువురు తీసుకొని వచ్చారు. ఆంధ్రప్రదేశ్ దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మనబోతుల శ్రీరామ సదస్సులో పాల్గొని 2016 లో ప్రభుత్వం ఎం బీ సీ వారికి 100 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించేందుకు జీవో జారీ చేశారని ఆ జీవో అమలు కావటం లేదని చైర్పర్సన్ దృష్టికి తీసుకొని వచ్చారు. దీనిపై చైర్ పర్సన్ విక్టర్ ఇమ్మానియేల్ స్పందిస్తూ అర్జీ ను దాఖలు చేసుకుంటే వారికి ఈ అవకాశం లభించేలా చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ సందర్భంగా దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ మన బోతుల శ్రీరామ మాట్లాడుతూ దాసరి కులస్తులే కాక ఎం బీ సీ సంబంధించిన వారు క్యాస్ట్ సర్టిఫికెట్, కరెంటు బిల్లు ,ఆధార్ మరియు జీవో కాపీల తో సంబంధిత విద్యుత్ అధికారులకు అర్జీలను అందించి 100 యూనిట్ల ఉచిత విద్యుత్తును పొందాలని కోరారు. ఫార్మర్స్ సొసైటీ మాజీ అధ్యక్షులు కోలపల్లి వెంకటేశ్వరరావు (బుల్లి బాబు) విద్యుత్ అదాలతో పాల్గొని తమ అపార్ట్



మెంట్ కు విద్యుత్ కనెక్షన్ కోసం గత నెల 18వ తేదీన 13 లక్షలకు పైగా నగదును చెల్లించినా ఇంతవరకు కనెక్షన్ ఇవ్వలేదని ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను ఫిర్యాదు ద్వారా తీసుకువెళ్లారు. ఉన్నతాధికారులు దీనికి సంబంధించి వివరాలను స్థానిక అధికారుల నుంచి తెలుసుకొని సోమవారం లోగా కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. మున్సిపల్ వైస్ చైర్మన్. హాఫీ జున్నీసా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్ లు సదస్సులో పాల్గొని పట్టణంలోని 17 వ వార్డులో. లోవోల్టేజ్ సమస్యతో ఆ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అలానే వార్డులో మూడు స్తంభాలు దెబ్బతిని ఉన్నాయని వాటిని మార్చాలని అర్జీని దాఖలు చేశారు.